తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
23-9-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 236 పేజీలు: 12 వెల: 6.50

మాసపత్రిక గత వారంలో విడుదలైన పుస్తకాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



## 'గిన్నిస్'లోకి చిరంజీవి
ప్రదానం చేసిన గిన్నిస్ ప్రతినిధులు, బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్
2లో



# శ్రీలంక కొత్త అధ్యక్షునిగా అనూర కుమార దిసనాయకే

## మార్క్సిస్టునేతకే మొగ్గుచూపించిన లంకేయులు

**కొలంబో, సెప్టెంబరు 22:** శ్రీలంక అధ్యక్ష ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠకు తెరపడింది. దేశ తొమ్మిదో అధ్యక్షుడుగా ఎన్పీపీనేత మార్క్సిస్టునేత అనురకుమార దిస్సనాయకే విజయం సాధించారు. తొలివిడత ఓటింగ్‌లో విజయానికిఅవసరమైన 50శాతానికి పైగా ఓట్లు ఏ అభ్యర్థికీ రాలేదు. దీనితో గెలుపును నిర్ధారించే రెండోరౌండ్ కౌంటింగ్ చేపట్టారు. ఈ లెక్కింపులో మార్క్సిస్ట్‌నేత అనురకుమార దిస్సనాయకే తొలినుంచీ ఆధిక్యంలోకి రావడంతో చివరకు ఆయనే విజేతగా నిలిచారు. దిస్సనాయకేకు 56శాతం ఓట్లురాగా ఆయన ప్రత్యర్థులు సాజిత్‌ప్రేమదాస, ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేలకు 19శాతం చొప్పున ఓట్లు వచ్చాయి. రెండో విడత మొదటి రౌండ్‌లో నేషనల్ పీపుల్స్ పవర్ అభ్యర్థి అనుర కుమార దిస్సనాయకే ఏకంగా 39.52శాతం ఓట్లుసాధించారు. విపక్షనేత సాజిత్‌ప్రేమదాస 34.28శాతం ఓట్లతో రెండోస్థానంలో ఉన్నారు. దిస్సనాయకే, ప్రేమదాసలు అత్యధికశాతం ఓట్లను సాధించినట్లు ఎన్నికల కమిషన్ ఛైర్మన్ ఆర్ ఎంఎల్ రత్నాయకే తెలిపారు. అయినా కూడా విజయానికి అవసరమైన 50శాతానికిపైగా ఓట్లను ఎవరూసాధించలేదని అన్నారు. అందుకే రెండోప్రాధాన్య ఓట్లను లెక్కించి ఇద్దరు అభ్యర్థుల ఓట్లకు జోడించి అత్యధిక మెజార్టీ వచ్చినవారిని విజేతగా ప్రకటిస్తామన్నారు. అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా ఓటర్లు ప్రాధాన్యక్రమంలో ముగ్గురు అభ్యర్థులకు ఓటువేసారు. తొలి ప్రాధాన్య ఓట్లలో 50శాతానికి పైగా ఓట్లు సాధించినవారు విజేతగా నిలుస్తారు. గెలుపుకోసం అవసరమైన 50శాతం ఓట్లు ఎవరికీ రాకుంటే రెండుమూడోప్రాధాన్యత ఓట్లను లెక్కించడం ద్వారా విజేతను నిర్ణయిస్తారు. శ్రీలంక ఎన్నికల్లో రెండో ప్రాధాన్యతా ఓట్లు లెక్కించేపరిణామాలు ఎప్పుడూ రాలేదు.

## తిరుమల కల్తీ నెయ్యి

# ఎవరినీ వదలం

### స్వార్థ రాజకీయాలకు దేవుడిని వాడుకుంటారా?

### దోషులపై కఠిన చర్యలు తప్పవు: సిఎం చంద్రబాబు

### లడ్డూ కల్తీపై సిఎంకు ప్రాథమిక నివేదిక అందించిన టిటిడి ఇఒ శ్యామలరావు

### సంప్రోక్షణకు మరిన్ని సంప్రదింపులు అవసరం!



ఆదివారం టిటిడి ఇఒ శ్యామలరావు,అధికారులతో సిఎం చంద్రబాబు సమావేశం

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీ వ్యవహారాన్ని వేంకటేశ్వరస్వామి వారే తనతో ప్రజలకు చెప్పించారని ముఖ్య మంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.దేవుడిని కుడా స్వార్థ ,ధన,రాజకీయాలకు వాడుకోవాలనే దిశలో జగన్ ఆలోచించడం సిగ్గుచేటు అన్నారు.తిరుమల ప్రసాదంపై టిటిడి కార్యనిర్వాహణాధికారి,ఇతర అధికారులు ఇతరులతో తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం చంద్రబాబు సమీక్షించారు. లడ్డూ తయారీలో కల్తీపదార్థాల వాడకంపై ఈవో శ్యామల రావు చంద్రబాబుకు ప్రాథమికనివేదిక అందించారు. నెయ్యిలో కల్తీని గుర్తించినట్లు తెలిపారు. ఆలయ సంప్రోక్షణపై వచ్చిన పలుసూచనలను ఇఒ ముఖ్య మంత్రికి వివరించారు. నెయ్యి కల్తీపై మరింత లోతైన విచారణ జరగాల్సి ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఈ తప్పు చేసినవారు చరిత్రహీనులుగా మిగిలిపోయేలా శిక్షిస్తామని హెచ్చరించారు.
ప్రపంచవ్యాప్తంగా హిందువుల గుండె మండిపోతోందని ఇంత పెద్ద అపచారం జరిగిన నేపథ్యంలో సంప్రోక్షణగురించి జీయర్లు, కంచి పీఠాధిపతులు, ఇతర ధర్మాచార్యులు, పండితులతో మాట్లాడతామనివెల్లడించారు. వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో రాముడి విగ్రహం తల తీసేసినా, ఆలయాలపై దాడిచేసిన పట్టించుకునే దిక్కు లేదని మండిపడ్డారు. జగన్ తప్పులు, పాపాలు చేసి మళ్లీ సిగ్గు లేకుండా బుకాయిస్తున్నారని దుయ్యబట్టారు. ఏం చేసినా జరిగిపోతుందని జగన్ అనుకుంటే కుదరదని హెచ్చరించారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.
రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో ప్రసాదాల నాణ్యతను పరీక్షిస్తామని, సంప్రోక్షణలు నిర్వహిస్తామని తెలిపారు. తిరుమల శ్రీవారి ప్రసాదంలో వాడే నెయ్యి నాణ్యతపై ఎన్‌డిడిబి నివేదిక ఇస్తే దాని గురించి సమాధానం చెప్పకుండా బుకాయిస్తున్నారు. నాణ్యమైన ఆవు నెయ్యి వీళ్లకు రూ320 కి ఎవరిస్తారు? శ్రీవారికి నైవేద్యంగా పెట్టే లడ్డూ తయారీలోనూ రివర్స్ టెండర్లా? పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రం విషయంలో తీసుకునే నిర్ణయాల్లో ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి కదా! తప్పుచేసింది కాకా డైవర్షన్ పాలిటిక్స్ అనిమాట్లాడతారా? అసలు తిరుమలలో ల్యాబ్ లేకుండా పరీక్ష ఎలా చేయించారు? జగన్ వచ్చాకే తిరుమలలో భక్తి, భయం రెండూ పోయాయి. అని మండిపడ్డారు. ప్రభుత్వం మారగానే ప్రక్షాళన చేయాలని టిటిడి కొత్త ఇఒకు చెప్పాను. ఆయన అనేక చర్యలు తీసుకుంటున్నారు. లడ్డూ నాణ్యత పెంచారు. పలువురు కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో >>2



అమెరికాలోని విల్మింగ్టన్‌లో 'క్వాడ్' శిఖరాగ్ర సదస్సు సందర్భంగా అధ్యక్షుడు బైడెన్‌తో ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్, జపాన్ ప్రధాని ఫ్యుమియో కిషిదా

# చైనా దూకుడుకు కళ్లెం వేయాలి

### 'క్వాడ్' సదస్సులో అమెరికా అధ్యక్షుడు బైడెన్, ప్రధాని మోడీ

### బంగ్లాదేశ్, ఉక్రెయిన్ పరిస్థితులపై ఆందోళన

### గర్భాశయ కేన్సర్ నిర్మూలనకు ఉమ్మడిపోరు

**న్యూయార్క్, సెప్టెంబరు 22:** నాలుగుదేశాల కూటమి 'క్వాడ్' సమావేశంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కీలక వ్యాఖ్యలుచేసారు. చైనా దూకుడుగా ప్రవర్తిస్తూనే ఉందని, ఇలా దూకుడు చూపిస్తూ ఇండోపసిఫిక్ ప్రాంతంలో ఆర్థిక, సాంకేతిక రంగాలకు సంబంధించిన అంశాల్లో చైనా మనందరినీ పరీక్షిస్తోందని, అయితే ఈసందర్భంలో దేశాలమధ్య పోటీకి దౌత్యం అవసరమని మేం నమ్ముతున్నామని జోబైడెన్‌అన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సైతం ఆదేశ ప్రయో >>2

# శివయ్యకు వాసనలేని నెయ్యి!

- ముక్కంటి ఎదుటనే కంట్రాక్టర్ల మాయాజాలం
- పొగచూరుతున్న స్వామి, అమ్మవార్ల గర్భగుడులు
- అధికారుల చేతివాటం.. పాలకుల ఉదాశీనత
- శ్రీకాళహస్తిలోనూ తిరుమల తరహా కల్తీ!



**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సరఫరా చేస్తున్న ప్రసాదం తయారి,స్వామి అమ్మవార్లతోపాటు పరివారదేవతలకు వెలిగిస్తున్న 'నెయ్యిలో నాణ్యత శాతం ఎంత? కాంట్రాక్టర్లు మాయాజాలంతో శివయ్యకు శఠగోపం వేస్తుండగా కాంట్రాక్టర్లకు పూర్తి స్థాయిలో అధికారులు సహకరిస్తున్నారు. పాలకుల ఉదాసీనతలో ఆంతర్యమేమిటనేది చర్చనీయాంశంగా మారింది. ఆలయంలో అటెండర్ నుంచి అధికారి వరకు కనీసం పది శాతం మామూళ్ల అందించాలన్నది జగమెరిగిన సత్యం. గతంలో టిటిడి లడ్డుల తయారికి వాడుతున్న నెయ్యి అంశం వివాదాస్పదంగా మారింది. కల్తీ నెయ్యి అంటూ విచారణకు ఉద్యమాలు సాగుతున్నాయి.
అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించుటకు ల్యాబ్ లేదు.ఏటా రూ.200కోట్ల ఆదాయాలు వస్తున్న ఆలయానికి విధివిధానాలు లేవు. సరకుల కొనుగోళ్లకు సంబంధించి పర్యవేక్షణ లేదు. టెండర్లు వేసుకున్నామా? సర్దుకున్నామా? అనే దిశగానే సాగుతుంది. సరుకులు వచ్చినపుడు టెండర్లో ఏం పొందుపరచారు? ఏం సరకులు వస్తున్నాయి? నాణ్యత ఏమిటి? అనేది పరిశీలించడానికి విజిలెన్స్ విభాగం లేదు.
**శ్రీకాళహస్తి సరకుల్లో నాణ్యత ప్రశ్నార్థకం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే సేవలు, పూజలు, అభిషేకాలు, ప్రసాదాలు, నిత్యాన్నదాన పథకానికి వాడే సరకులను టెండర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. అయితే టెండర్లలో కాంట్రాక్టర్లు పది సంవత్సరాల క్రితమే తమ పలుకుబడిని ఉపయోగించి నిబంధనల ముసుగులో కొందరికే అర్హత సాధించుకోగా వారు సరఫరా చేసే సరకుల్లో తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శిస్తున్నారు. శ్రీకాళహస్తికి సరకులు సరఫరా చేసే కాంట్రాక్టర్ టెండర్ షెడ్యూల్‌లో మూడురకాల నేతిని పొందు >>2



ప్రమాదంలో దెబ్బతిన్న లారీ

## కారు, లారీ ఢీ: నలుగురు మృతి

### పుట్టినరోజునే మృత్యు ఒడిలోకి

### బుక్కరాయసముద్రంవద్ద దుర్ఘటన

**బుక్కరాయసముద్రం, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** నలుగురు స్నేహితులు కులాలు వేరైయినా,మతాలు వేరైయినా స్నేహం అనే మూడు అక్షరాలతో అంతా కలసిమెలసి జీవిస్తున్నారు. మృత్యువు పుట్టినరోజు రూపంలో వచ్చి నలుగురు స్నేహితులను ఒకేసారి కబళించింది. ఆ కుటుంబాల్లో విషాద ఛాయలు అములుకున్నాయి....వివరాల్లోకి వెళితే అనంతపురం నగరంలోని స్టాలిన్‌నగర్, ఏఎస్‌నగర్‌కు చెందిన ఓబులసెట్టి పవన్(24), దాసరి శ్రీనివాసులు(24), చాకలి పవన్ కుమార్ (22), షేక్ ముస్తాక్(20) మిత్రులు. వీరిలో ముస్తాక్ పుట్టినరోజు కావడంతో మిత్రులంతా అనంతపురంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంతా కలిశారు.అక్కడ >>2

# తప్పు చేసిన వారిని జగన్ సమర్థిస్తారా?

### తిరుమల లడ్డూ కల్తీకి నిరసనగా ప్రాయశ్చిత్త దీక్ష ఆరంభించిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న డి.సిఎం పవన్

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ పాలనలో ఆలయాలు ధ్వంసమయ్యాయని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. హిందు భక్తుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం జరిగిందన్నారు. ఉద్దేశపూర్వకంగానే కొందరు నేతలు మతసామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేసారన్నారు. అటువంటి వారిని క్షమించవద్దన్నారు. తిరుమల లడ్డూ కల్తీ ఘటనను నిరసిస్తూ ఆయన ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. గుంటూరు జిల్లా నంబూరులోని దశావతార వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్ష ప్రారంభించారు. 11 రోజుల పాటు ఆయన దీక్ష కొనసాగించనున్నారు. అనంతరం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. దీక్ష చేపట్టి అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు.
గత ప్రభుత్వంలో రథాలు తగులబెట్టారని ఆలయాలను అపవిత్రం చేశారని విమర్శించారు. రాముడి విగ్రహంలో తలతొలగిస్తే ఆనాడు పోరాడామన్నారు. ఏమతమైనా మనోభావాలు దెబ్బతినకూడదన్నారు. ప్రసాదాల కల్తీ నాణ్యత లేమి గురించి గతంలోనే చెప్పామని పవన్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా జగన్ తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 నుంచి సంస్కరణల పేరుతో వైఎస్సార్సీ చాలామార్పులు చేసింది. ఆ ప్రభుత్వ హయాంలో స్వామివారి పూజా విధానాలను మార్చేశారు. శ్రీవాణి ట్రస్టు పేరుతో >>2





ఆదివారం హైదరాబాద్‌లో ప్రముఖ నటుడు చిరంజీవికి గిన్నిస్ అవార్డు ప్రదానం చేస్తున్న గిన్నిస్ ప్రతినిధి, బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్

# 'గిన్నెస్'లోకి చిరంజీవి

### అవార్డును ప్రదానం చేసిన బాలీవుడ్ నటుడు అమీర్‌ఖాన్

### డాన్స్‌పై ఉన్న అమితాసక్తే గిన్నిస్ రికార్డు తీసుకొచ్చింది: చిరంజీవి

### అభినందించిన 2 రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్

**ప్రభాతవార్త ప్రధానప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 22:** 156 చిత్రాలు... 537 పాటలు... 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులకు విశేషంగా అలరించిన ప్రముఖ నటుడు చిరంజీవి గిన్నెస్ బుక్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. ఈ మేరకు గిన్నెస్ బుక్ ప్రతినిధులు,బాలీవుడ్ నటుడు అమీర్‌ఖాన్ అవార్డును ఆదివారం సాయంత్రం ఓ ఫంక్షన్‌లో ఆయనకు ప్రధానం చేశారు. తన డాన్స్ ప్రస్థానాన్ని చిరంజీవి గుర్తు చేసుకు న్నారు. గిన్నిస్ బుక్ రికార్డు నేను ఊహించనది, దానికి కారకులైన నా దర్శక, నిర్మాతలు, అభిమానులకు ధన్యవాదాలు. డ్యాన్స్‌పైఉన్న ఆసక్తే నాకు ఈఅవార్డు అందించిందనిపిస్తోంది. అప్పట్లో నాకు నటనపై కంటే డ్యాన్స్‌పైనే ఇష్టం ఎక్కువ ఉండేది. రేడియోలో పాటలు వింటూ డ్యాన్స్ చేస్తూ అందరినీ అలరించే వాడిని, తొలి సినిమా రోజుల్లో... సావిత్రి, నరసింహరాజు, రోజా రమణి లాంటి వారు నన్ను ప్రోత్సహించే వారు. ఓసారి డ్యాన్స్ చేస్తుండగా కాలు జారి కిందపడిపోయాను. వారంతాఅయ్యో అంటుంటే నేను సమయ స్ఫూర్తితో దాన్ని నాగిని డ్యాన్స్‌గా మార్చేశా.. ఎప్పుడూ రాని ప్రశంసలుదక్కాయి' అని పేర్కొన్నారు. అది చూసిన ఓ కో డైరెక్టర్,దర్శకుడు క్రాంతి కుమార్‌కు 'ప్రాణం ఖరీదు' సినిమా సమయంలో నా డ్యాన్స్ గురించి చెప్పారు. దీంతో ఆ చిత్రంలో నాకోసం ప్రత్యేకంగా డ్యూయెట్ క్రియేట్ చేశారు. నా డాన్స్‌కోసం ప్రేక్షకులు థియేటర్లకు వస్తున్నా రంటూ అప్పటి దర్శక,నిర్మాతలకు డిస్ట్రిబ్యూటర్ లింగమూర్తి నన్ను రికమెండ్ చేసేవారు. నన్ను ఎంపిక చేసుకున్న దర్శక నిర్మాతలు,సంగీత దర్శకులు, కొరియోగ్రాఫర్లు నాసాంగ్స్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే వారనితెలిపారు. పాటలసంఖ్య విషయంలో నిర్మాత అశ్వనీ దత్‌తో నాకెప్పుడూ గొడవే... ఆరు పాటాలుం డాల్సిందే అనేవారు. అంతే... పాటలను బలవంతంగా పెట్టేవారు. కానీ, అవే నావిజయంలో కీలకపాత్ర పోషించాయన్నారు. అమీర్‌ఖాన్ మాట్లాడుతూ చిరంజీవికి నేను పెద్ద అభిమానిని. ఈ వేడుకకు రావాలని నన్ను పిలిచినప్పుడు... విజ్ఞప్తి చేయడమెందుకు ఆర్డర్ వేయండీ అని అన్నాను. ప్రతి పాటను ఆస్వాదించి.డ్యాన్స్ చేస్తుంటారాయన అని కొనియాడారు. కార్యక్రమంలో చిరంజీవితో సినిమాలు రూపొందించినదర్శకులు రాఘవేంద్ర రావు, బి.గోపాల్, కోదండరామిరెడ్డి, గుణశేఖర్, బాబీ,నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వనీదత్, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, సురేష్‌బాబు, జెమిని కిరణ్, మైత్రి రవిశంకర్, తమ్మారెడ్డి భరద్వాజ, కెఎస్ రామారావు తదిత రులు పాల్గొన్నారు.

**తెలుగువారికి గర్వకారణం : చంద్రబాబు**

గిన్నెస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అందుకున్న చిరంజీవికి ఎపి సిఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సినిమా పరిశ్రమకు చిరంజీవి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. ఈ పురస్కారం ఆయనకు దక్కడం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు.

**తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు**

అవార్డు అందుకున్న ప్రముఖ సినీనటుడు చిరంజీవికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. చిరంజీవికి గిన్నెస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో చోటు దక్కడం తెలుగు వారు గర్వించదగ్గ విషయమన్నారు.

# ఎవరినీ వదలం

>> పెట్టారు. ప్రసాదాల ముడిసరకు కొనుగోలు కోసం కొత్త టెండర్లు పిలిచారు అని చంద్రబాబు వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితిలో భక్తుల మనోభావాల్ని కాపాడాలి. దేవాలయం మీద గౌరవం పెంచాలి. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు జరగకుండా చూడాలి. అదే మా ముందున్న లక్ష్యం, ఇందుకోసం ఏం చేయాలి, ఎలా చేయాలి అనేది ఆలోచిస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. గతంలో తిరుమల లడ్డూ ఇంట్లో ఉంటే ఇల్లంతా ఘుమఘుమలాడేది. శ్రీవారి లడ్డూ తయారు చేయాలని ఎందరో ప్రయత్నించారు. కానీ ఎవరి వల్లా కాలేదు. తిరుమల లడ్డూ, వడ, పొంగల్ ఇలా దేన్నీ రిప్లికేట్ చేయలేకపోయారు. ఆ రుచి, అందుకోసం వాడే పదార్థాలు వేరు. ఇటీవల నేను అయోధ్య వెళ్లాను.

అక్కడ వేంకటేశ్వరస్వామి దేవాలయం కట్టారు. వాళ్లు తిరుమల తరహా లడ్డూ ప్రసాదం తయారుచేయడానికి ఇక్కడి నుంచి మను షుల్ని తీసుకెళ్లినా చేయలేకపోయారు. అంతటి విశిష్టత ఉన్న తిరుమల లడ్డూ నాణ్యతను గత ప్రభుత్వంలో దెబ్బతీశారు. మరిన్ని సంప్రదింపులు జరిగాకే సంప్రోక్షణ చేయాలని చంద్రబాబు సూచించారు. అలాగే ఏ మతానికి చెందిన ప్రార్థనా మందిరాల్లోనైనా కచ్చితంగా అదే వర్గానికి చెందిన సిబ్బంది ఉండేలా చూడాలని చంద్రబాబు ఆదేశించారు. తిరుమల సెట్‌ను ఇంట్లో వేయించుకొన్న జగన్‌ను ఏమనాలి? ఆయనసతీమణి గుడికి రారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లలో సతీసమేతంగా ఎప్పుడైనా శ్రీవారి శేషవస్త్రాలు సమర్పించారా? తిరుమలలో అసలు వీళ్లు ఏ సంప్రదాయాలు పాటించారు? సుబ్బారెడ్డి వందసార్లు మాల వేసుకోని ఆయన భార్య బైబిల్ పట్టుకు తిరుగుతున్నారుగా? ఆయనకు జగన్ సర్టిఫికేషనా? అని చంద్రబాబు మండిపడ్డారు. నేనే వేంకటేశ్వరస్వామి భక్తుడ్ని. ఆయన్ను తలచుకొనే ఏ పనైనా చేస్తాను. చిన్నప్పుడు శనివారం ఒక పొద్దు ఉండేవాళ్లం. నా చిన్నప్పుడు మా ఇంటి నుంచి తిరుమల కనిపించేది. అలాంటి ఆలయం విషయంలో నేను తప్పు మాట్లాడను. మనం నిమిత్తమాత్రులం. ఆ ఏడుకొండలవాడే నాతో వాస్తవాలు చెప్పించారని అనుకుంటున్నా అని తెలిపారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏడుకొండలు కాదు రెండు కొండలు అన్నప్పుడు దాన్ని వ్యతిరేకించి పోరాడానని గుర్తుచేశారు. తిరుమల పవిత్రను కాపాడతామన్నారు. ఈ ప్రాంతంలో దుర్మార్గాలు, అరాచకాలను అడ్డుకుంటామన్నారు.

# కళ్లెం వేయాలి

>> జనాలను దూకుడుగా కొనసాగించేందుకు ఇతర దేశాలతో దౌత్యపరమైన విధానాలు అమలు చేయాలని యోచిస్తున్నారని విన్నానని, ముఖ్యంగా చైనాలో దేశీయ ఆర్థిక సవాళ్లపై జీజిన్‌పింగ్ దృష్టిసారించారని, చైనాలో అల్లకల్లోలం తగ్గించేందుకు దృష్టిసారించినట్లు తెలుస్తోందని అన్నారు. దక్షిణచైనా సముద్రం, తూర్పు చైనా సముద్రంలోచైనా ఆధిపత్యం ప్రదర్శించేం దుకు దూకుడుగా వ్యవహరిస్తున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు బైడెన్‌వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మొత్తం దక్షిణచైనా సముద్రంపై తమదే సార్వభౌమాధికారం అని చైనా వాదిస్తున్న సంగతి తెలిసిందే. చైనా వైఖరిపై వియత్నాం, మలేసియా, బ్రూనై, ఫిలిప్పీన్స్ ఇతర ఆగ్నేయాసియా దేశాలు తీవ్రంగావ్యతిరేకిస్తున్నాయి. క్వాడ్ సదస్సులో కాన్సర్ మూన్‌షాట్‌పైఎక్కువ నిర్వహించారు. కేన్సర్‌పై పోరాటానికి ప్రపంచ నేతలంతా మద్దతు తెలిపారు. ప్రధానిమోడీ మాట్లాడుతూ గర్భాశయ కేన్సర్‌పై పోరాడేందుకు భారత్ అమలు చేసిన కార్యక్రమాలు వివరించారు. ఈ కేన్సర్‌కు సొంతంగా వ్యాక్సిన్‌ను తయారుచేసిం దని, ఎఐ సాయంతో దీనికోసం కొత్తచికిత్స ప్రోటోకాల్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రధాని అన్నారు. కేన్సర్ సంరక్షణలో నివారణకు సహకారం అవసరమని, కేన్సర్ భారాన్ని తగ్గించేందుకు స్క్రీనింగ్, రోగనిర్ధారణ, చికిత్సకు సమగ్ర విధానం అవసరం అవుతుందని, ఈప్రోగ్రా మ్‌ను భారత దేశంలో భారీ స్థాయిలో అమలు చేయబడుతోంది. భారత్‌ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్యబీమాపథకం అమలుచేస్తోందన్నారు. అందుబాటుధరల్లో అందరికీ మందులు అందించేందుకు వీలుగా ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటుచేసామన్నారు. శ్వేతసౌధం చొరవతో కేన్సర్ ప్రయాణంలో పురోగతి సాధించేందుకు ఉపయోగపడుతున్నద న్నారు. వన్ ఎర్త్ వన్ హెల్త్ స్ఫూర్తితో క్వాడ్‌మూన్ షాట్ ఇనిషియేటివ్‌కింద నమూనా కిట్‌లు వ్యాక్సిన్‌ల కోసం 7.5 మిలియన్ డాలర్లను మోడీ ప్రకటించారు. దీనితోపాటు ఇండో పసిఫిక్ దేశాలకు గావి, క్వాడ్ కార్యక్రమాలకింద భారత్‌నుంచి 40 మిలియన్ డోసులుఅందిస్తున్నట్లు తెలిపారు. క్వాడ్‌పని చేస్తోంది కేవలం దేశాలకోసం కాదని, ప్రజల సంక్షేమం కోసమన్నారు. రేడియోథెరపీ చికిత్స, సామర్థ్యం పెంపొందించడంలోకూడా భారత్ సహకరిస్తుందని ప్రధాని అన్నారు. అమెరికా ఇప్పటికే చర్యలుప్రారంభిం చిందని, 95 కంటే ఎక్కువ కొత్త విధానాలు ప్రకటించినట్లు బైడెన్ చెప్పారు.

# జగన్ సమర్థిస్తారా?

>>రూ.10 వేలు వసూలు చేశారు. దీనికి బిల్లు మాత్రం రూ.500కే ఇచ్చారు. రాజకీయ లబ్ది కోసమే వైఎస్సార్సీ నాయకులు విమర్శిస్తున్నారు. తిరుమల శ్రీవారిలడ్డూను మహాప్రసాదంగా భావిస్తాం. మహా ప్రసాదాన్ని కూడా కల్తీ చేస్తారా? ఆవేదన కలుగుతోంది. ఈ స్థాయిలో కల్తీ జరుగుతోందని ఊహించలేదు. ఇదంతాజరుగుతుంటే సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి ఏం చేశారు? తప్పులు చేసినవారిని జగన్ ఎలా సమర్థిస్తారు? కోట్ల మంది హిందువులు స్వీకరించే ప్రసాదాన్ని అపవిత్రం చేస్తారా? దోషులకు శిక్షపడాల్సిందే. ఏ మతంపై దాడి జరిగినా ఇలాగేస్పందిస్తాం. పరస్పర విశ్వాసాలను గౌరవించుకోవడం చాలా అవసరం. క్యాబినెట్ భేటీ, అసెంబ్లీలో దీనిపై చర్చ జరగాలి అని పవన్ కళ్యాణ్ అన్నారు.



ఆదివారం డి. సిఎం పవన్ కల్యాణ్‌తో భేటీ లఅయిన టిటిడి ఇఓ శ్యామలరావు

# డి.సిఎం పవన్ కల్యాణ్‌తో టిటిడి ఇఒ శ్యామలరావు భేటీ

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో ఈ రోజు మధ్యాహ్నం క్యాంపుకార్యాలయంలో సమావేశమైన టిటిడి ఇఒ జె.శ్యామలరావు, గత పాలక మండలి హయాంలో తిరుమల పవిత్ర ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించిన అంశంపై వివరాలు తెలియజేశారు.మత విశ్వాసాలను దెబ్బతీసే రీతిలో తిరుమల, తిరుపతి దేవస్థానంలో జరిగే అక్రమాలకు,అనుచిత వ్యవహారాలను సహించవద్దన్నారు.లడ్డూ కల్తీ వ్యవహారానికి బాధ్యులెవ్వరైనా వదిలిపెట్టవద్దన్నారు. ఈ భేటీకి ముందు ఉప ముఖ్యమంత్రిని టిటిడి ఇఒ శ్యామలరావు శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు.

# శ్రీవారి ఆలయంలో నేడు శాంతి యాగం

### పవిత్రోత్సవాలతో ఇప్పటికే తొలగిన దోషాలు: ఇఒ శ్యామలరావు

**తిరుమల,సెప్టెంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల నెయ్యి జంతువుల కొవ్వు నూనెతో కల్తీ అయ్యిందని భక్తుల్లో ఆందోళన, అపోహలు నెలకొన్నాయని, అవి తొలగిపోయేలా ఆగమశాస్త్రంమేరకు సోమవారం ఉదయం ఒకరోజుమహాశాంతి యాగం ఆలయంలో నిర్వహిస్తున్నామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఈ యాగం ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఆలయంలోపల బంగారుబావి పక్కనున్న యాగశాలలో యాగాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. యాగం చేయాలని ఆగమసలహామండలి నిర్ణయించిందన్నారు. ఆదివారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాసంలో కలసిన టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి రాత్రి తిరుపతికి చేరుకుని పద్మావతివిశ్రాంతి గృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు,సూచనలు, తిరుమల ఆలయ పవత్రత, భక్తులకు మెరుగైన సదుపాయాలు అంశాలపై, లడ్డూనెయ్యికల్తీ తదుపరి చర్యలపై ఇఒ వెల్లడించారు. నేడు ఉదయం యాగంలో 8మంది అర్చకులు ,ముగ్గురు ఆగమసలహాదారులు పాల్గొంటున్నారన్నారు.

ఇప్పటికే ఆలయంలో ఆగస్టు 15నుండి 17వతేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహించామని, ఈ ఉత్సవాలతో ఆలయంలో దోషాలు తొలగిపోయాయన్నారు. శ్రీవారి ఆలయంలోని క్రిష్ణస్వామికి కూడా పవిత్రసమర్పణ చేశామన్నారు. పవిత్రోత్సవాలవల్ల దోషంకూడా తొలగిపోయిందన్నారు. అయితే భక్తుల్లో అపోహలు ఉండటంతో ఆగమసలహాదారులతో చర్చించామని, ఒకరోజు యాగం నిర్వహించాలని నిర్ణయించుకున్నామన్నారు. శ్రీవారి ఆలయంలోపల బంగారుబావి పక్కనున్న యాగశాలలో హోమం నిర్వహిస్తున్నట్లు ఇఒ తెలిపారు. ఆలయంలోని అన్ని ప్రాంతాల్లో పంచగవ్యప్రోక్షణ చేస్తామన్నారు. ప్రస్తుతం లడ్డూకోసం వినియోగిస్తున్న నెయ్యిని ఎప్పటికప్పుడు ఎన్‌బిఎల్ ల్యాబ్స్‌కు పంపి పరీక్షిస్తున్నామన్నారు. ప్రస్తుతం వినియోగిస్తున్న నెయ్యి నాణ్యమైనదని ఎన్‌డిడిబి ల్యాబ్ రిపోర్టు ఇచ్చిందన్నారు. మూడునెలలకు ముందు 18 మందితో సెన్సరీ ప్యానల్ ఏర్పాటుచేశామని వారుకూడా మూడునెలల నుండి వాడుతున్న నెయ్యి నాణ్యమైనదని నిర్ధారించారన్నారు. ఇదిలా ఉండగా నెయ్యి కల్తీపై ఐటి అధికారితో సిట్ ఏర్పాటుచేస్తామని సిఎం తెలిపారన్నారు. భక్తులకు ప్రస్తుతం రుచికరంగా, నాణ్యత లడ్డూలను అందిస్తున్నామని ఇఒ తెలిపారు.

# నేడు కోర్టుకు విద్యాసాగర్

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 22,ప్రభాతవార్త:** ముంబయి సినీనటి కాదంబరి జత్వాని కేసులో కీలక నిందితుడైన కుక్కల విద్యాసాగర్‌ను ఆదివారం పోలీసులు డ్రెహాడూన్‌నుండి విజయవాడకు తీసుకువచ్చినట్లు సమాచారం. ఫోర్జరీ పత్రంతో తనపై తప్పుడు కేసు పెట్టి తనను,తన తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేసారని జత్వాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కుక్కల విద్యాసాగర్ తదితరులపై ఛీటింగ్, ఫోర్జరీ, కుట్ర, అసభ్య ప్రవర్తన తదితర సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసిన విషయం విదితమే.కుక్కల విద్యాసాగర్ అరెస్ట్ కాబడిన నేపథ్యంలో లోతుగా విచారించాలని పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు రావడంతో ఆ దిశగా పోలీసులు విచారణలో నిమగ్నమయినట్లు తెలియవచ్చింది. అనంతరం ఈయనను సోమవారం విజయవాడ కోర్టులో హాజరుపర్చనున్నారు.

# శివయ్యకు వాసనలేని నెయ్యి!

>> పరిచారు. అందులో ఓ ప్రైవేటు కంపెనీకి సంబంధించిన నేతిని కిలో రూ.573లకు సరఫరా చేస్తామంటూ పొందుపరచారు. ఈ మేరకు దేవస్థానం ఆమోదించింది. సుమారు 15 సంవత్సరాలుగా ఒకే కాంట్రాక్టర్ సరఫరా చేస్తున్నారు. గత ప్రభుత్వంలో వైఎస్సార్సీ నేతతో కాంట్రాక్టర్ చేతులు కలిపి తన ఇష్టారాజ్యంగా సరఫరా చేసారు. ప్రస్తుతం అధికారపార్టీ నాయకులతో ఆ కాంట్రాక్టర్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు చర్చ జరుగుతుంది.

**లోపభూయిష్ట టెండర్లు: అనుభవం లేని అధికారులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సరకులను సరఫరా చేసే కాంట్రాక్టర్ సమర్పించే టెండర్లు లోపభూయిష్టంగా ఉంటున్నాయి. అయితే ఇక్కడ అనుభవం లేని అధికారులు 'కాంట్రాక్టర్ నజరానాలకు' జీహుజూర్ అంటూ ఆమోదం తెలపటం దేవాదాయశాఖ నుంచి అనుమతి పొందుతున్నారు. దేవాదాయశాఖ కార్యాలయంలో ముందుగానే కాంట్రాక్టర్ వారికి సమర్పించాల్సిన ముడుపులు చెల్లిస్తుంటారు కాబట్టి వీరి ఫైళ్లు వెనక్కురావు. అయితే శ్రీకాళహస్తి దేవస్థానంకు నేతిని సరఫరా చేయటానికి కాంట్రాక్టర్ పొందుపరచిన నేతి కంపెనీలు ఎక్కడ ఉన్నాయి? అనే పరిశీలన చేయటం లేదు. టెండర్లో మూడు కంపెనీల పేర్లను పొందుపరచగా కాంట్రాక్టర్ ఒకేరకం కంపెనీ సరకులను అందిస్తున్నారు.శ్రీకాళహస్తి దేవస్థానంకు నెయ్యిని సరఫరా చేస్తున్న కంపెనీ ప్రధాన శాఖ ఉత్తర భారత దేశంలో ఉన్నట్లు సమాచారం ఈ పేరుతో ఆంధ్ర ప్రదేశ్‌లోనూ, తెలంగాణలో కొందరు నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం కాంట్రాక్టర్ సరఫరా చేస్తున్న కంపెనీశ్రీకాళహస్తీశ్వరాలయానికి సుమారు 12 కిలోమీటర్ల దూరంలో నెల్లూరుజిల్లా పెళ్లకూరు మండలంలోని పునబాక గ్రామంలో ఉంది.ఈ కంపెనీలేబుల్‌తో సరఫరా చేస్తున్న కంపెనీకి ఫ్యాబ్ లేదు. బ్యాచ్ నెంబర్, కోడ్ నెంబర్ లేదు. ఇన్సురెన్సు కోడ్ లేదు.ఇలాంటి కంపెనీ నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయం అధికారులు గుడ్డిగా కొనుగోలు చేస్తున్నారు.

**నాణ్యత లేని నెయ్యి అని గగ్గోలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి కంట్రాక్టర్ అందిస్తున్న నెయ్యి నాసిరకం అని స్వామి అమ్మవార్ల గర్భగుడిలో దీపాలు వెలిగిస్తున్న పూజారులు కూడా పొగ వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఆముదం,మంచినూనెను వినియోగిస్తుంటే గర్భగుడులు మసిబారిపోతున్నాయని నేతి దీపాలనే ఉపయోగించటానికి నిర్ణయించారు. ఒక నెలకు కనీసం 500 డబ్బాలు (ఏడు టన్నుల) నెయ్యిని వాడుతున్నారు. ఉత్సవాల సమయంలో మరో వంద డబ్బాలు అదనంగా వాడతారు. ప్రస్తుతం టిటిడి కర్నాటకకు సంబంధించిన నందిని నెయ్యిని కిలో రూ.475లకు కొనుగోలు చేయనున్నట్లు సమాచారం.అయితే కర్నాటక భక్తులు శ్రీకాళహస్తికి అత్యధికంగా వస్తున్నారు.వారితో ఎందుకు కాంటాక్టు కావటం లేదనేది చర్చనీయాంశంగా మారింది.వందలకు వందల డబ్బాల నేతిని శివయ్య సన్నిధిలో వాడుతున్నారు.కానీ ఆ నేతిలో వాసన ఉండదు. కారణం నెయ్యిలో డాల్డా కల్తి ఉండాలి! లేదా మైదా కల్తి ఉండాలని పరిశీలకు చెబుతున్నారు. నెయ్యిలో తేమ శాతం అధికంగా ఉండటంతో కరగటం లేదనే ఆరోపణలున్నాయి. దానికి కారణం పౌడర్ మిక్స్ చేస్తారని చర్చించుకుంటున్నారు. నేడు శ్రీకాళహస్తి కొనుగోలు చేస్తున్న కంపెనీ టిటిడికి కూడా టెండర్లు 8 సార్లు దాఖలు చేయగా వారు తిరస్క రించినట్లు సమాచారం.మరి శ్రీకాళహస్తి దేవస్థానం ఎలా తీసుకుంటుందనేది చర్చనీ యాంశం. ఇందులో కాంట్రాక్టర్ల మాయాజాలం ఏమిటి? అధికారుల వాటా ఎంత? అనేది శివయ్యకే ఎరుక.కాంట్రాక్టర్ పొందుపరచిన రేటును చెల్లిస్తూ ఎందుకు నాసిరకం ఎలాంటి సమాచారం లేని నేతిని కొనుగోలు చేస్తున్నారు? అనేది సవాలక్ష ప్రశ్నలు.మరి ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరు? శివయ్యా! నీ భక్తులను నీవే కాపాడుకో!!

# నలుగురు మృతి

>> ఓ రెస్టారెంట్లో బర్త్‌డే పార్టీ చేసుకొని భోజనం చేశారు. అర్ధరాత్రి సమయంలో మరో స్నేహితుడు ఇన్నోవా కారు తీసుకొని పవన్ నానమ్మ గ్రామం అయిన నార్పలకు అనంతపురం నుండి బయలుదేరారు,బుక్కరాయసముద్రం మండల పరిధిలోని రేకులకుంట గ్రామం దాటగానే నార్పల వైపు నుండి అనంతపురం వస్తున్న లారీ వేగంగా డీ కొనడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు యువకులకు బలమైయిన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు.లారీ డ్రైవరుకు రెండు కాళ్ళు విరిగాయి,మృతి చెందిన యువకుల అవయవాలు సంఘటన స్థలంలో చెల్లాచెదురుగా పడిపోయినాయి, విషయం తెలుసుకున్న బుక్కరాయసముద్రం సిఐ కరుణాకర్ సంఘటన స్థలానికి చేరుకొని యువకుల మృతదేహాలను పోస్టుమార్డరు నిమిత్తం అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించారు.అనంతరం జిల్లా ఎస్పీ జగదీష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 23-09-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి మ.1.51
రోహిణి రా.10.06
వర్జ్యం : మ.2.25-3.57,
(2) తె.3.39-5.14
దు.మ.12.33-1.21, (2)మ.2.58-3.46
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** శాస్త్ర సాంకేతిక విషయంలో ఆసక్తి చూపుతారు. ఆర్థికంగా బలం చేకూరుతుంది.

**వృషభం :** ఉద్యోగులు ఊహించని ప్రమోషన్లు పొందుతారు. సమీప బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మిథునం:** సంఘంలో గౌరవంపొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధికమించి ముందుకు సాగుతారు.

**కర్కాటకం :** ఆరోగ్యం మెరుగు పడుతుంది. మానసిక ప్రశాంతత పొందుతారు.

**సింహం:** కాంట్రాక్టులు చేపట్టే వీలుంది. ప్రముఖులనుండి ముఖ్య సమాచారం అందుతుంది.

**కన్య :** పారిశ్రామిక, సాంకేతిక, కళారంగాల వారికి యోగదాయకమైన కాలం.

**తుల :** ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుతుంది. వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** పనుల్లో ఆటంకాలు ఎదురైనా అధి గమిస్తారు. విద్యార్థులు, నిరుద్యోగులు యత్నాలలో ఆటంకాలు ఎదురై సన్నిహితుల సాయం అందుకొంటారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం:** ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు. రెండు, మూడు విధాలుగా ఆర్థిక లాభాలు పొందుతారు.

**మీనం :** ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు. రాజకీయ రంగాలవారికి పదవియోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 22/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 746946
2nd Prize Rs.7000/- 17406
3rd Prize Rs.3500/-
00770 01344 16669 24850 25399
26894 35826 71252 79739 90028
4th Prize Rs.200/-
0178 0870 2107 2507 3284
5569 6239 8617 9295 9366
5th Prize Rs.100/-
0808 1053 3021 3183 3290
6592 7680 7908 9440 9590
6th Prize Rs.50/-
0168 2668 3997 5214 6580 8429
0265 2779 4304 5385 6666 8443
0399 2849 4468 5468 6690 8547
0519 2899 4473 5488 6826 8578
0563 2944 4496 5638 6857 8605
0730 3339 4503 5674 6914 8762
1036 3436 4592 5772 6968 8836
1222 3510 4594 5950 7625 8956
1244 3518 4724 5962 7628 8974
1245 3534 4788 5972 7632 8978
1250 3537 4898 5981 7642 9049
1469 3540 4928 6049 7669 9145
1570 3543 5048 6078 7989 9470
1594 3600 5049 6147 7998 9794
1777 3613 5051 6196 8062 9963
2065 3981 5085 6320 8165
2068 3985 5206 6449 8344

SINGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 135479
2nd Prize Rs.7000/- 51587
3rd Prize Rs.3500/-
02200 09776 13655 33861 42934
50949 59186 62590 64186 85592
4th Prize Rs.200/-
1162 1683 1968 2993 4513
5515 5620 6794 8970 9154
5th Prize Rs.100/-
0092 0510 0565 1382 3151
5228 7235 7556 8494 8920
6th Prize Rs.50/-
0135 1741 3915 5704 7273 9072
0201 2250 4056 5709 7491 9090
0371 2337 4073 5793 7755 9201
0464 2616 4119 5930 8025 9236
0471 2640 4438 5970 8076 9362
0508 2681 4481 6114 8151 9460
0696 2850 4488 6257 8231 9519
0747 2909 4593 6290 8293 9600
0842 3057 4828 6342 8575 9604
0942 3161 4859 6700 8663 9615
0959 3311 5055 6713 8689 9690
1219 3327 5085 6753 8772 9704
1392 3600 5122 6891 8837 9749
1455 3608 5164 6928 8840 9819
1609 3685 5421 6944 8994 9846
1665 3740 5520 6962 9055
1695 3834 5657 7272 9061

KUIL SERIES Dr No:12
1st Prize Rs.100000/- 711264
2nd Prize Rs.7000/- 51309
3rd Prize Rs.3500/-
13325 20699 37187 43745 58413
61505 78780 87779 98528 99292
4th Prize Rs.200/-
0151 1351 2603 2613 3830
6594 7133 8925 8977 9137
5th Prize Rs.100/-
1527 2032 3554 4629 4704
5361 8015 8673 8850 9937
6th Prize Rs.50/-
0185 1726 3044 4650 6231 8573
0203 1839 3361 4760 6330 8763
0227 1846 3382 4841 6647 8915
0336 1855 3411 4939 6710 9065
0362 1955 3492 5118 6732 9116
0637 2236 3539 5171 6936 9173
0833 2248 3577 5300 6964 9237
0845 2264 3604 5687 7164 9679
0897 2381 4058 5736 7291 9686
0947 2507 4208 5754 7385 9790
1195 2546 4313 5818 7550 9793
1320 2627 4371 5846 7635 9841
1396 2645 4372 5872 7657 9860
1519 2756 4400 5884 7687 9873
1568 2761 4586 5988 7797 9876
1573 2862 4616 6158 7976
1580 2980 4631 6175 8178

ROSA SERIES Dr No:12
1st Prize Rs.100000/- 566478
2nd Prize Rs.7000/- 74248
3rd Prize Rs.3500/-
11921 13259 22287 23753 40276
49443 55995 74903 84298 93907
4th Prize Rs.200/-
0210 1579 3433 3533 3744
5720 6692 8265 9553 9606
5th Prize Rs.100/-
0179 2670 4530 4599 5075
6564 6894 7267 7661 8850
6th Prize Rs.50/-
0079 1896 4180 5542 7263 8410
0113 1908 4208 5780 7332 8429
0191 2088 4225 5984 7377 8872
0374 2244 4247 6081 7521 8899
0495 2333 4358 6111 7616 9127
0558 2508 4374 6159 7670 9182
0724 2871 4585 6230 7805 9288
0908 2962 4617 6482 7899 9486
0970 3042 4625 6533 7970 9488
1019 3108 4631 6680 8023 9638
1208 3241 4692 6831 8033 9779
1231 3246 4758 6864 8074 9784
1374 3574 4952 6923 8177 9906
1412 3647 5025 6973 8219 9965
1418 3766 5248 7071 8263 9985
1616 3829 5345 7189 8355
1707 3984 5503 7213 8397

DEAR SERIES Dr No:12
1st Prize Rs.100000/- 683744
2nd Prize Rs.7000/- 41181
3rd Prize Rs.3500/-
09197 15381 18249 19235 34972
43163 52176 70515 80112 95394
4th Prize Rs.200/-
1166 2948 3496 3569 5758
5975 6457 7234 7969 8561
5th Prize Rs.100/-
0389 1658 1726 1912 2052
3638 4286 6796 8365 8902
6th Prize Rs.50/-
0011 1510 3239 4592 6287 8383
0068 1517 3285 4605 6307 8501
0174 1754 3291 4681 6312 8606
0211 1824 3710 4716 6394 8648
0509 2300 3712 4872 6429 8748
0578 2334 3715 4931 6476 8968
0762 2407 4015 5123 6621 9331
0851 2433 4026 5182 6897 9425
0859 2497 4117 5315 7188 9477
0878 2512 4128 5361 7215 9600
0907 2702 4157 5586 7326 9627
1003 2881 4173 5588 7995 9688
1068 2910 4247 5613 8077 9821
1199 2923 4281 5702 8078 9826
1332 3013 4424 5785 8175 9923
1380 3046 4441 6067 8200
1405 3232 4545 6146 8317

THANGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 269857
2nd Prize Rs.7000/- 36252
3rd Prize Rs.3500/-
10717 18413 21146 32069 39492
66274 77781 81285 86272 86868
4th Prize Rs.200/-
1665 1983 2661 4240 4254
6145 8097 9276 9349 9351
5th Prize Rs.100/-
1243 2152 2154 3608 3747
4271 4805 5152 5755 8007
6th Prize Rs.50/-
0081 1446 3125 4916 6569 8409
0086 1521 3216 4918 6585 8462
0252 1554 3361 4919 6704 8489
0286 1563 3514 5001 7079 8779
0419 1655 3626 5018 7090 8796
0498 1974 3842 5435 7147 8882
0622 2005 3945 5509 7148 8974
0635 2121 4106 5723 7181 9034
0764 2149 4308 5762 7436 9049
0815 2256 4440 5878 7544 9246
0927 2257 4501 5934 7696 9429
0966 2294 4503 5986 7761 9742
1029 2323 4521 6080 7909 9820
1088 2521 4623 6160 8032 9950
1272 2547 4769 6197 8049 9955
1280 2563 4832 6220 8093
1376 2751 4895 6565 8321

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 457533
2nd Prize Rs.7000/- 83399
3rd Prize Rs.3500/-
13288 13388 34500 49283 69207
70467 70889 81216 84054 92724
4th Prize Rs.200/-
0142 0431 3885 5022 5112
5175 7027 7755 8315 9657
5th Prize Rs.100/-
0289 0576 2775 3854 4207
5820 6707 7227 8184 8462
6th Prize Rs.50/-
0003 1907 3501 4817 6900 8596
0045 1995 3534 4922 6936 8651
0072 2275 3598 4953 6940 8924
0481 2318 3636 5048 7050 9261
0634 2370 3638 5057 7068 9267
0696 2509 3732 5097 7098 9434
0725 2579 3822 5118 7161 9549
0837 2727 3957 5254 7323 9685
1061 2897 4059 5260 7386 9702
1150 2919 4085 5406 7486 9772
1282 2928 4301 5453 7627 9826
1292 2933 4561 5541 7714 9846
1573 3237 4575 5678 7720 9904
1705 3341 4577 5873 7764 9940
1738 3365 4632 6030 8076 9950
1757 3397 4639 6359 8217
1877 3473 4760 6697 8304

NALLANERAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 869940
2nd Prize Rs.7000/- 82716
3rd Prize Rs.3500/-
03876 16849 47639 54243 58901
81573 82304 85586 85835 91568
4th Prize Rs.200/-
0689 1390 1543 1800 1825
4507 5841 7675 8071 9830
5th Prize Rs.100/-
0925 1589 2341 2494 4074
4209 5775 6898 9145 9316
6th Prize Rs.50/-
0006 1477 3738 5450 7556 8726
0069 1566 3835 5755 7633 8950
0119 1637 3884 5764 7772 9008
0120 1811 4019 5911 7917 9180
0232 1817 4020 6145 7985 9234
0233 2035 4024 6180 7993 9239
0450 2163 4383 6186 8121 9275
0497 2230 4407 6255 8144 9284
0516 2366 4800 6587 8461 9363
0603 2377 4801 6595 8478 9400
0742 2509 4836 6647 8502 9434
0808 2661 4954 6780 8542 9695
0838 3336 5075 6827 8554 9720
0865 3497 5141 7169 8556 9824
0953 3529 5199 7233 8600 9963
1212 3598 5297 7324 8605
1282 3608 5375 7431 8689

KUMARAN SERIES Dr No:12
1st Prize Rs.100000/- 132645
2nd Prize Rs.7000/- 10495
3rd Prize Rs.3500/-
07721 19884 24480 53084 54342
56156 72958 86775 91021 92371
4th Prize Rs.200/-
0204 2292 2697 2844 2862
3171 3847 5065 5397 8351
5th Prize Rs.100/-
0286 1178 1259 1295 7111
7608 8977 9393 9613 9669
6th Prize Rs.50/-
0089 1543 3471 4844 6469 8736
0120 1589 3474 4913 6698 8807
0137 1678 3521 5334 7086 8905
0187 1710 3538 5367 7157 8964
0249 1759 3955 5411 7437 9004
0296 1918 4078 5420 7614 9030
0353 2102 4146 5794 7737 9242
0559 2109 4155 5880 7763 9319
0572 2130 4249 5981 7787 9436
0587 2217 4344 5991 7927 9524
0820 2442 4433 5994 7987 9802
0922 2611 4465 6062 8045 9827
1060 2848 4505 6218 8046 9922
1219 3036 4556 6247 8159 9935
1271 3160 4638 6280 8259 9961
1389 3237 4700 6295 8464
1534 3297 4730 6376 8695

VISHNU SERIES Dr No:12
1st Prize Rs.100000/- 475308
2nd Prize Rs.7000/- 18389
3rd Prize Rs.3500/-
10231 11979 28476 31216 55851
59640 74715 74824 80111 98334
4th Prize Rs.200/-
1314 1851 2740 2783 4848
6179 6808 6881 7168 8501
5th Prize Rs.100/-
2345 2611 2923 4064 4644
5101 6537 7740 9112 9379
6th Prize Rs.50/-
0137 1019 2877 4194 6067 7803
0201 1155 2937 4387 6092 7864
0202 1261 3027 4482 6108 7940
0290 1517 3155 4541 6151 8071
0350 1597 3177 4587 6482 8177
0468 1637 3192 4718 6544 8250
0471 1679 3313 4902 6551 8413
0592 1730 3328 5143 6618 8828
0815 1811 3331 5188 6788 8914
0821 1886 3512 5192 7052 8978
0845 1903 3620 5218 7371 9092
0854 2200 3833 5266 7452 9389
0892 2338 3918 5442 7491 9491
0929 2346 3978 5525 7530 9712
0939 2498 4034 5882 7686 9831
0952 2674 4111 5946 7713
1013 2840 4136 6049 7757

SWARNALAXMI SERIES Dr No:12
1st Prize Rs.100000/- 697933
2nd Prize Rs.7000/- 42515
3rd Prize Rs.3500/-
18288 18768 29404 31952 53229
53465 64364 64867 75630 86625
4th Prize Rs.200/-
0116 1789 2679 3349 3608
3838 4744 7015 7599 8400
5th Prize Rs.100/-
0959 1616 3366 5974 6243
7221 7693 8805 9445 9720
6th Prize Rs.50/-
0015 1651 3363 5689 7463 8596
0019 1653 3436 5902 7480 8707
0114 1794 3478 5984 7484 8920
0149 1881 3740 6224 7524 9119
0194 1889 3876 6343 7567 9152
0321 2010 4019 6428 7572 9170
0668 2015 4290 6503 7650 9205
0733 2283 4432 6904 7685 9246
0943 2368 4460 6911 7759 9558
1010 2391 4604 6995 7816 9628
1136 2506 4622 7143 7879 9684
1168 2535 4683 7146 7882 9704
1191 2617 4839 7308 7897 9783
1211 2642 5040 7316 8039 9787
1300 2747 5113 7333 8395 9959
1506 2761 5125 7364 8455
1626 3049 5656 7409 8524

LION SERIES Dr No:12
1st Prize Rs.100000/- 863768
2nd Prize Rs.7000/- 85137
3rd Prize Rs.3500/-
17596 39293 41427 52497 63329
74261 74751 85528 96497 96692
4th Prize Rs.200/-
1270 1609 3821 4671 5013
5608 7109 7545 7878 9351
5th Prize Rs.100/-
0384 0908 1886 2121 6404
7050 7278 8730 9171 9517
6th Prize Rs.50/-
0066 2358 3751 5122 7023 8611
0068 2383 3765 5147 7118 8681
0304 2400 3910 5183 7120 8682
0400 2529 4019 5185 7132 8877
0495 2581 4070 5246 7166 8986
0621 2709 4245 5291 7500 9248
0810 2726 4252 5455 7540 9260
0841 2815 4256 5477 7544 9285
0943 2907 4277 5622 7570 9371
1496 3036 4347 5883 7575 9410
1740 3048 4605 6178 7632 9511
1771 3250 4858 6259 7746 9608
1779 3257 4892 6730 7917 9651
1894 3371 4978 6831 8075 9664
1905 3498 5032 6853 8133 9878
1996 3577 5074 6867 8221
2222 3627 5115 6979 8280

# అప్పుడలా..ఇప్పుడిలా!



## ముదురు పాకానపడిన 'లడ్డూ గోల'

### లడ్డూల నాణ్యత మారిందని కొన్నేళ్లుగా ఎన్నోసార్లు భక్తుల నుంచి ఫిర్యాదులు

### 'డయల్ యువర్ ఇఒ'లో చెప్పినా కనిపించని స్పందన

**తిరుమల,సెప్టెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఒకరో..ఇద్దరో...ఏ నలుగురైదుగురు భక్తులే కాదు..అసంఖ్యాక మంది భక్తులు కొన్ని వందలసార్లు గత ఐదేళ్ళలో తిరుమల దేవుని లడ్డూ నాణ్యత లేదని, రుచితగ్గిందని చేసిన ఫిర్యాదులు అప్పట్లోనూ దుమారం రేపాయి. లడ్డూలు గట్టిగా ఉన్నాయని,పంచిపెట్టేందుకు చూసినా తునగడం లేదని కూడా ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రతినెలా మొదటి శుక్రవారం జరిగే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమంలోనూ దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు లడ్డూనాణ్యతపై పెదవిరిచారు. లడ్డూల నాణ్యత పెంచాలని, నెయ్యి వాసన లేకపోయిందని, పంచదార ,కలకండ పలుకులు తప్ప కుంకుమపువ్వు, జీడిపప్పు, ఎండుద్రాక్ష,పచ్చకర్పూరం మిశ్రమం అస్సలు కనిపించడంలేదని ఫిర్యాదు చేసిన సందర్భాలు కోకొల్లలు. దీనిపై అప్పట్లోనే టిటిడి అధికారులు ఆ సమయానికి ఏదో ఒక సమాధానం చెప్పి చేతులు దులుపేసుకున్నారు. అయితే లడ్డూపై వస్తున్న ఫిర్యాదులు, ఆరోపణల నేపథ్యంలో మరీ ఏకంగా టిటిడి ఉన్నతాధికారులు పట్టుబట్టి ఆలయ డిప్యూటీ ఇఒ సమక్షంలో పోటు అధికారితో కలసి వైష్ణవబ్రాహ్మణులతో వైభవోత్సవ మండపంలో మీడియాకు వివరణతో కూడిన తప్పులు వెల్లడించారు. లడ్డూనాణ్యతపై గత ఏడాది "2023 డిసెంబర్ 9వతేదీ" తిరుమలలో పోటులో పనిచేస్తున్న వైష్ణవ బ్రాహ్మణులతో దిట్టంప్రకారమే లడ్డూలు తయారుచేస్తున్నామని, కొన్ని తరాలనుంచి పారంపర్యంగా స్వామివారి పోటులో సేవలందిస్తూ లడ్డూల తయారీ జరుగుతోందని పలికించారు. తిరుమలకు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం లక్షమందిపైగా భక్తులు వస్తున్నారని, వీరికి అవసరమైన మేరకు రోజువారీగా 3.50లక్షల లడ్డూలు తయారుచేస్తున్నామన్నారు. లడ్డూల తయారీలో రాజీలేని ధోరణితో పనిచేస్తున్నామని వైష్ణవ బ్రాహ్మణులు వివరించారు. అధికారులుకూడా లడ్డూ నాణ్యతపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని ఆరోజు పలికారు. పోటులో వైష్ణవ బ్రాహ్మణులు కొన్ని తరాలుగా లడ్డూ తయారీలో నైపుణ్యం సాధించామని చెప్పడం కొసమెరుపు.లడ్డూ ప్రసాదం నాణ్యత తగ్గేప్రసక్తే లేదని వారిద్వారా స్పష్టం చేశారు. అయితే లడ్డూలకు వినియోగించే ముడి సరుకులైన పదార్థాలు నెయ్యిగానీ, జీడిపప్పు, ఎండుద్రాక్ష,కుంకుమపువ్వు నాసిరకం,నాణ్యత లేదని తెలిస్తే అప్పట్లో కల్తీనెయ్యి విషయం పోటుకార్మికులు లేవనెత్తకపోవడం వెనుక ఆంతర్యమేమిటనేది ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. నిజంగా దేవుని లడ్డూలను దిట్టం ప్రకారమే తయారుచేస్తున్నారని భావించినా ..నెయ్యి నాణ్యత లేకపోవడం వల్లే ఇలా రుచికరంగా లేదని, లడ్డూలు నాణ్యత లేదని పోటు కార్మికులు ప్రస్తుత టిటిడి ఇఒ శ్యామలరావుకు విన్నవించడం ఎంతవరకు సమంజసమనేది ఏడుకొండలవాడికే ఎరుక. దేశ నలుమూలల నుండేగాక ప్రపంచవ్యాప్తంగా వున్న హిందూ భక్తులు ఏడాదిలో ఒకటో,రెండు సార్లు ఇష్టదైవమ్ తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వస్తుంటారు. క్షణకాల స్వామిదర్శనం తరువాత పవిత్రంగా లడ్డూప్రసాదాలను భావించి తమతో బాటు కోరినన్ని తీసుకెళతారు. వాటిని భక్తితో తమ బంధువులకు, స్నేహితులకు పంచిపెడతారు. భక్తులు అంతటి పవిత్రంగా భావించే లడ్డూల నాణ్యతపై గత ఐదేళ్లలో పెద్దసంఖ్యలో భక్తుల నుండి ఫిర్యాదులు వస్తూనే ఉన్నా అప్పటి టిటిడి ధర్మకర్తలమండలిగానీ, అప్పటి టిటిడి ఉన్నతాధికారులుగానీ ఎందుకు పోటులో పరిస్థితిని అధ్యయనం చేయలేకపోవడం, లడ్డూలను పరీక్షించలేకపోయారనేది ఇప్పుడు భక్తుల్లోనే అనుమానాలు . సహజంగానే టిటిడికి సంబంధించి లేదా తిరుమల ఆలయంలో చిన్న పొరబాటు జరిగినా, లోపాలు తలెత్తినా వెంటనే ధర్మకర్తలమండలిగానీ, టిటిడి విజిలెన్స్ విభాగం రంగప్రవేశం చేసి ఆరా తీస్తుంది. సమగ్రనివేదిక రూపొందిస్తుంది. అలాంటిది గత ఐదేళ్ళలో లడ్డూల నాణ్యత తీసికట్టుగా మారిందని, రుచిగా లేవని ఫిర్యాదులు వచ్చినా స్పందించిన అధికారులే లేకపోవడం విశేషం. పైగా ఆపద మొక్కులవాడు, ఏడుకొండల వెంకటేశ్వరస్వామి పవిత్రత స్వామివారి లడ్డూ ప్రసాదాలను అంతేపవిత్రంగా భావిస్తామని ఊకదంపుడు ప్రకటనలతోనే సరిపెట్టేశారు. మరీ అప్పటినుండే లడ్డూల నాణ్యత లేదనే భక్తుల ఫిర్యాదులపై స్పందించి ఉంటే కల్తీ బాగోతం వెలుగుచూసేదేమో?.ఇవన్నీ ఇప్పుడు పలు అనుమానాలకు కేంద్రబిందువుగా మారుతున్నాయి.

## తిరుమల సమాచారం

### నందిని 'నెయ్యి'ట్యాంకర్లకు జిపిఎస్, ఎలక్ట్రిక్‌లాక్ రక్షణ

#### టిటిడి కీలకనిర్ణయం



**తిరుమల,సెప్టెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి లడ్డూలకు వినియోగించే నెయ్యి కల్తీదుమారం దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన నేపథ్యంలో లడ్డూలకోసం కర్నాటక నుండి వచ్చే నందిని నెయ్యి ట్యాంకర్లకు సాంకేతిక రక్షణ కల్పించనున్నారు. తిరుమలకు పంపే నెయ్యి ట్యాంకర్ల భద్రతపై అటు కెఎంఎఫ్ ఇటు టిటిడి దృష్టి పెట్టింది. తిరుమలకు వచ్చే నెయ్యి ట్యాంకర్లకు జిపిఎస్, ఎలక్ట్రిక్ లాకింగ్ విధానం ఏర్పాటుచేసి, నెయ్యి కల్తీకి ఎలాంటి అవకాశం లేకుండా చూడనున్నారు. ఎలక్ట్రిక్ లాకుల్ని కేవలం ఆలయ అధికారులు మాత్రమే తెరిచే వీలుకలుగుతుంది. తిరుమల లడ్డూల వివాదం నేపథ్యంలో నందిని నెయ్యి నాణ్యత,భద్రతప్రమణాలకు ప్రాధాన్యత నిచ్చింది. నెయ్యి కల్తీకి ఎలాంటి తావులేకుండా చూసేందుకు అటు కెఎంఎఫ్ ఇటు టిటిడి చర్యలు చేపట్టింది. రానున్న ఏడునెలల కాలానికి లడ్డూప్రసాదాలకు అవసరమైన నెయ్యి సరఫరా టెండర్లను 2024-25కుగాను 350 టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కర్నాటక మిల్క్ ఫెడరేషన్ (కెఎంఎఫ్)తో టిటిడి ఒప్పందం కుదుర్చుకున్న విషయం విదితమే.



### వెంకన్న సేవలో 108 విద్యాసాగర తీర్థస్వామి

**తిరుమల,సెప్టెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం ఉడిపి క్రిష్ణపురమఠంపీఠాధిపతి 108 విద్యాసాగర తీర్థస్వామిశిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ,పారుపత్తేదార్ బాల, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తోలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూల విరాట్టును దర్శించుకుని కానుకలు సమ ర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపం డితులు వేదాశీర్వచనం, డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



తిరుమల బ్రహ్మోత్సవాలకి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందించిన టీటీడీ ఇఒ,పండితులు

### తిరుమల బ్రహ్మోత్సవాలకు సిఎం చంద్రబాబుకు ఆహ్వానం

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలలో 4వ తేదీ నుంచి జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను టీటీడీ ఆహ్వానించింది. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వచ్చిన దేవస్థానం ఈవో జె.శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి ముఖ్యమంత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందించి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా అర్చకులు, వేదపండితులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆశీర్వచనం ఇచ్చి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ అధికారులకు, పండితులకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

### అన్న క్యాంటీన్లకు పసుపు రంగు వేయకుండా అడ్డుకోండి

#### హైకోర్టులో పిల్ దాఖలు చేసిన నలమూరు చంద్ర శేఖర్‌రెడ్డి

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్న క్యాంటీన్‌లకు, ప్రభుత్వ భవనాలకు తెలుగుదేశం పార్టీ జెండా రంగు వేయకుండా నిలువరించాలని కోరుతూ హైకోర్టులో పిల్ దాఖలైంది. ఏపీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు నలమూరు చంద్రశేఖర్‌రెడ్డిఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. సీఎం చంద్రబాబు మంత్రి పొంగూరు నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి వ్యాజ్యంలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. తెదేపా జనసేన భాజపా కూటమి అధికారంలోకి వచ్చాక అన్న క్యాంటీన్లను పునః ప్రారంభిస్తోంది. తెదేపా జెండా రంగులైన పసుపు, ఎరుపును క్యాంటీన్లకు వేస్తున్నారు. గ్రామ వార్డు సచివాలయాలకూ ఆ రంగులు అద్దుతున్నారు. ఇది చట్ట నిబంధనలకు విరుద్ధం. ఏడాదిలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. నోటిఫికేషన్ విడుదలైతే ఆ రంగులను తొలగించాల్సి వస్తుంది. ఫలితంగా ప్రజాధనం దుబారా అవుతుంది. దీన్ని పరిగణనలోకి తీసుకొని జెండా రంగులు వేయకుండా నిలువరించండి అని చంద్రశేఖర్‌రెడ్డి పిల్‌లో కోరారు.

### జగన్ ఇంటివద్ద బీజేవైఎం ఆందోళన, ఉద్రిక్తత



జగన్ ఇంటి వద్ద ఆందోళన చేస్తున్న బీజేవైఎం కార్యకర్తలు

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లా తాడేపల్లిలో వైకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జగన్ ఇంటి వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది.ప్రదర్శనగా జగన్ ఇంటి వైపుకు వచ్చిన బీజేవైఎం ఆధ్వర్యంలో యువకులు అక్కడ ఆందోళన చేపట్టారు. గేట్లు తోసుకుని లోపలకు వెళ్ళేందుకు ప్రయత్నించారు.జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. తిరుమల ప్రసాదంలో కల్తీ నెయ్యిని వినియోగించిన వ్యవహారంపై జగన్‌ను కుడా దోషిగా నిర్ధారించాలని నినాదాలు చేసారు.వారిని జగన్ భద్రతా సిబ్బంది,అక్కడ ఉన్న వారు నియంత్రించేందుకు ప్రయత్నించగా వాగ్వాదం తోపులాట చోటు చేసుకుంది.సవాళ్ళు,ప్రతి సవాళ్ళు చోటు చేసుకున్నాయి.జగన్ ఇంటి గేటు బయట కొందరు బిజెవైఎం కార్యకర్తలు బయటకు చేరారు.

ఈ ఆందోళన నేపథ్యంలో వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అక్కడ గుమిగూడుతున్న క్రమంలో పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులను అరెస్ట్‌చేసి తాడేపల్లి పీఎస్‌కు తరలించారు.

## జగన్ పాపాలు బయటపడుతున్నందునే ఆపార్టీని వీడుతున్న నేతలు: మంత్రి గొట్టిపాటి

**విజయవాడ,సెప్టెంబరు 22,ప్రభాతవార్త:** ప్రతినిధి ప్రజలు ఐదేళ్ళ అధికారం ఇచ్చినపాపానికి జగన్ వ్యవస్థలన్నింటితో పాటు దేవాలయాల ప్రతిష్ఠను నాశనం చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. తిరుమల ఆలయానికి ఘోర అపచారం చేసి, దేశ ప్రజల మనోభావాలు,విశ్వాసాన్ని జగన్ దెబ్బతీశారని దుయ్యబట్టారు. తప్పు చేసిన ఏ ఒక్కరూ చట్టం నుండి తప్పించుకోలేరనానరు. కల్తీ నెయ్యి వివాదంలో సంబంధం ఉన్న వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని హెచ్చరించారు. జగన్,ఆయన పార్టీపై విశ్వాసం లేకనే నాయకులు వైకాపాను వీడుతున్నారని విమర్శించారు. ఐదేళ్ళు ప్రజలను ఏ మాత్రం మెప్పించేలా పాలన జరగలేదని, ఇది వైకాంగ్రెస్ పార్టీ నేతలకు అర్థం అయ్యిందన్నారు.

### రూ.10వేల టిక్కెట్ల దోపిడీపై విచారణ జరపాలి: దేవినేని ఉమ

సిబిఐ,ఈడి కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని టీటీడీ ఛైర్మన్‌గా నియమిస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందని టిడిపి సీనియర్ నేత,మాజీ మంత్రి దేవినేని ఉమా ధ్వజమెత్తారు. తిరుమల తిరుపతి లడ్డూ వితషయంలో జరిగిన అవకతవకలు వైకాపా అధినేత జగన్‌ను దహించబోతున్నాయని హెచ్చరించారు. జగన్, సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి,బొత్సల తీరుపై మండిపడ్డారు. జగన్ నామాన్ని స్మరిస్తూ తిరుమల స్వామి వారి సన్నిధిలో వైవీ సుబ్బారెడ్డి కుటుంబం స్తోత్రాలు పాడారని దుయ్యబట్టారు. రివర్స్ టెండరింగ్ డ్రామాలతో పోలవరం ప్రాజెక్టును ఏ విధంగా ధ్వంసం చేయాలని చూశారో, అదే తరహాలో తిరుమల లడ్డూలో కూడ చూశారని ఆక్షేపించారు. రూ.10వేల టిక్కెట్లు పెట్టి ఆడిట్ లేకుండా ఎన్ని రూ.వందల కోట్లు దోపిడీచేశారో అన్నింటిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



### ఆగి ఉన్న కంటైనర్‌ను ఢీకొన్న కారు

## ముగ్గురు మృతి

**చిల్లకూరు(చిత్తూరు జిల్లా), సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ఆగి ఉన్న కంటైనర్ ఇన్నోవా కారు ఢీకొట్టడంతో ముగ్గురు మృతి చెందారు. నెల్లూరు పట్టణం వనంతోపు ప్రాంతానికి చెందిన కొందరు తమ కుటుంబాలతో కలిసి అరుణాచలం వెళ్లి దైవ దర్శనం చేసుకుని తిరిగి వస్తూ ఉండగా జాతీయ రహదారిపై చిల్లకూరు సమీపంలో రోడ్డు పక్కన ఆపి ఉన్న కంటైనర్‌ను వెనక నుండి ఢీకొట్టడంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఘటన స్థలంలోనే ముగ్గురు మరణించడం, వీరిలో ఇద్దరు పురుషులు, ఎనిమిదేళ్ల బాలిక కూడా ఉండడం ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. మరో 30 నిమిషాల్లో తమ ఇళ్లకు చేరుకుంటారు అనగా రోడ్డు ప్రమాదంలో మృత్యువు ముగ్గురిని కబళించింది. తీవ్రంగా గాయపడిన గోనెల లక్ష్మి, గోనెల మాధవి, వడ్లపూడి కళ్యాణ, వడ్లపూడి జస్వంత్, పచ్చి పులుసు సుధీర్ కుమార్, వాయుగుండ్ల సునీల్ కుమార్‌లను నెల్లూరు ప్రాంతీయ వైద్య శాలకి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను దగ్గరలోని గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి సహాయకచర్యలు చేపట్టారు. చిల్లకూరు ఎస్ఐ సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాయలసీమవాసినని చెప్పుకునేందుకు జగన్‌కు నైతిక హక్కు లేదు

### ఐదేళ్ల వైఎస్సార్సీ లోపాలు శాపాలై కూర్చున్నాయి: మంత్రి నిమ్మల

### మా ప్రాంతానికి కూడా సాగునీరు ఇవ్వండి : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



కృష్ణా జలాలకు పూజలు చేస్తున్న మంత్రి నిమ్మల, ఎమ్మెల్యే జయసూర్య

**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** రాయలసీమలో పుట్టానని ప్రగల్భాలు పలికే వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి రాయలసీమ పేరు ఎత్తే నైతిక హక్కు లేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో చేసిన లోపాలు నేడు శాపాలై కూర్చున్నాయని, తెదేపా హయాంలోనే రాయలసీమకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని మల్యాల హంద్రినీవా ఎత్తిపోతల పథకాన్ని ఆదివారం రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా హంద్రినీవా ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వైసీపీ ప్రభుత్వంపై విరుచుకపడ్డారు. రాయలసీమను మళ్లీ రతనాల సీమగా మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు రాయలసీమలోని ప్రాజెక్టులను సందర్శిస్తున్నా మన్నారు. మల్యాల హంద్రినీవా ఎత్తిపోతల పథకం నుంచి నిర్ధేశించిన నీటి పంపింగ్‌లో వైసీపీ నిర్వాకంతో అందులో సగం నీరు కూడా పంపింగ్ చేయలేకపోతున్నామన్నారు. 2014-19 తెదేపా హయాంలో మొత్తం బడ్జెట్ రూ.7లక్షల కోట్లు ఉంటే, అందులో రూ.72వేల కోట్లు ఇరిగేషన్‌కు కేటాయించామని, వైసీపీ హయాంలో రూ.12లక్షల కోట్ల బడ్జెట్‌లో వారు ఇరిగేషన్‌కు కేటాయించింది రూ.49వేల కోట్లు మాత్రమే అన్నారు. అందులో ఖర్చు పెట్టింది కేవలం రూ.31 వేల కోట్లు మాత్రమే అన్నారు. అందులో కూడా సగం వారి అవినీతికే సరిపోయిందని ఆరోపించారు.

**మా ప్రాంతానికి కూడా నీరివ్వండి : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య :** నందికొట్కూరు నియోజకవర్గంలో వర్షాధారంపై ఆధారపడిన రైతాంగం ఎక్కువగా ఉందని, రాయలసీమ ప్రాంతంలోని దూర ప్రాంతాలకు ఇక్కడి నుంచి నీరు తీసుకెళ్లడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ఇక్కడి రైతాంగానికి కూడా సాగు, తాగునీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మంత్రిని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సొంత జిల్లాకు తాగునీరు అందించే అలగనూరు రిజర్వాయర్‌ను కూడా వైసీపీ పట్టించుకోకపోవడంతో నీరు లేక రిజర్వాయర్ వెలవెలబోతుందని, వెంటనే రిజర్వాయర్ మరమ్మతులు చేపట్టాలని, మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం మంజూరు చేసి ఆ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలంటూ పలు వినతి పత్రాలను మంత్రికిఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఇ.శ్యాంబాబు, ఇరిగేషన్, పోలీసు, రెవెన్యూ ఉన్నతాధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## అపరిష్కృతంగా ఉన్న రైల్వే సమస్యలను పరిష్కరించాలి

### అనంతపురం రైల్వే సమస్యలపై డిఆర్ఎంను కలిసిన ఎంపి అంబికా లక్ష్మీనారాయణ



డిఆర్ఎం విజయ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న అనంతపురం ఎంపి లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే జయరాం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గంలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే సమస్యలను పరిష్కరించాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు జి.అంబికా లక్ష్మినారాయణ, స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంలు డిఆర్ఎం విజయ్‌కుమార్‌ను కోరారు. ఆదివారం వారు గుంతకల్లు డిఆర్ఎం, సీనియర్ డిసిఎం మనోజ్‌లను కలిసి గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో పరిస్కారానికి నోచుకోని అనేక రైల్వే సమస్యలతోపాటు, గుంతకల్లులో ధర్మవరం గేట్, కసాపురం వెళ్లే మార్గంలోని సత్యనారాయణ పేట వంతెన, బళ్లారి గేట్ అండర్ పాస్, వంతెన నిర్మాణాలకు సంబంధించి, వివిధ అభివృద్ధి పనులపై వారు డిఆర్ఎం విజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే అనంతపురం జిల్లా వాసులు ఆంధ్రప్రదేశ్ రాజధాని విజయవాడ, కర్ణాటక రాజధాని బెంగళూరులకు వెళ్లే రైలు సర్వీసులకు ప్రయాణికుల నుంచి డిమాండ్ ఉన్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కరోన మహమ్మారి నేపథ్యంలో రద్దు చేసిన మరికొన్ని రైలు సర్వీసులను ఇంతవరకు పునరుద్దరించ లేదని, ఆయా రైళ్లను పునరుద్ధరించాలని కోరారు. మౌలిక సదుపాయాల కల్పన, రైలు సర్వీసులు తదితర అంశాలపై వారు డిఆర్ఎంతో సుదీర్ఘ చర్చలు జరిపారు. స్థానిక సమస్యలపై సిపిఐ ప్రతినిధి బృందం ఎంపిను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్ఎం విజయ్‌కుమార్ మాట్లాడుతూ సాధ్యాసాధ్యాలను బట్టి సమస్యలను పరిష్కరించేందుకు తమ శాయాశక్తులా కృషి చేస్తామన్నారు. రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యాలయంలో డివిజనల్ కార్యదర్శి యస్. విజయ్‌కుమార్, ఆయా బ్రాంచిల కార్యదర్శిలతో కార్మిక సమస్యలపై చర్చించారు. ఎంపి పర్యటనలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కూటమి నాయకులు నారాయణ స్వామి, బం డారు ఆనంద్, గుజరీ మహ్మద్ ఖాజా, అంజీ, డాక్టర్ బి.ఎస్.కృష్ణారెడ్డి,తలారి మస్తానప్ప, పూల రమణ,వనగొంది విజయ లక్ష్మి, కొల్మి రామాంజినేయులు, మహేష్, గుర్రం సూర్యనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దోపిడి దొంగల బీభత్సం

### ఒంటిమిట్ట ఏటీఎంలో రూ.36లక్షలు చోరీ

### గ్యాస్ డీలర్ ఇంట్లో 70లక్షలు దోపిడి

### రాజంపేటలో రూ.17లక్షలు లూటీ

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లాలో దోపిడి దొంగలు రెచ్చిపోయారు. తెల్లవారుజామున కడప-చెన్నై జాతీయ రహదారిలో పోలీస్ స్టేషన్ ప్రక్కనే ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంను దోచుకున్నారు. రెవెన్యూ డివిజన్ కేంద్రమైన రాజంపేటలో ఓ టీచర్ ఇంట్లో రూ.17లక్షలు దోచుకున్నారు. జిల్లా కేంద్రమైన కడపలో కూడ మరో ఏటీఎంను దోచుకునే ప్రయత్నం చేసి సైరన్ మోగడంతో దోపిడి దొంగలు పరారయ్యారు. అలాగే పులివెందులలో ఓ గ్యాస్ డీలర్ ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి సుమారు రూ.70లక్షలు విలువ చేసే బంగారంను దోచుకున్నారు. కడప జిల్లాలో దోపిడి దొంగల స్వైర విహారం పోలీసులకు సవాల్‌గా మారింది. జిల్లా కేంద్రమైన కడపలో తెల్లవారుజామున 3గంటల సమయంలో కలెక్టరేట్‌కు వెళ్లే దారిలో ఉన్న ఎల్ఐసీ కార్యాలయం వద్ద ఉన్న ఏటీఎంను దోచుకునేందుకు దోపిడి దొంగలు ప్రయత్నించారు. అక్కడ సైరన్ మోగడంతో దోపిడి దొంగలు పరారయ్యారు. అక్కడి నుంచి నేరుగా కడప-చెన్నై జాతీయ రహదారిలోని ఒంటిమిట్ట పోలీస్‌స్టేషన్ ప్రహరి గోడ పక్కనే ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంను గ్యాస్ కట్టర్‌లతో కట్ చేసి రూ.36 లక్షలు దోచుకువెళ్లారు. వెంటనే జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఒంటిమిట్టకు క్లూస్ టీం బయలుదేరి వచ్చింది. ముసుగులు ధరించిన దోపిడి దొంగలు ఒంటిమిట్ట ఏటీఎంలో ప్రవేశించి అందులో ఉన్న 36.11లక్షల నగదును దోచుకువెళ్లారు. అలాగే పులివెందులలో విజయ హోమ్స్‌లో నివాసం ఉంటున్న హెచ్‌పీ గ్యాస్ డీలర్ ఇంట్లో సుమారు 70లక్షలు విలువ చేసే బంగారు దోచుకువెళ్లారు. వెంటనే పులివెందుల డీఎస్పీ, సీఐలు సంఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీంను రప్పించారు. ఇంటి యజమాని బెంగుళూరులో ఉండటంతో అతను వస్తే కానీ ఎంత సొమ్ము పోయింది తెలుస్తుందని పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి. రెవన్యూ డివిజన్ కేంద్రమైన రాజంపేట పట్టణం కృష్ణానగర్‌లో నివాసం ఉంటున్న ఉపాధ్యాయురాలుఇంద్రావతి ఇంట్లో తెల్లవారుజామున దోపిడి దొంగలు పడ్డారు. డూప్లెక్స్ ఇల్లు కావడంతో పైన భార్యభర్తలు నిద్రిస్తున్నారు. సుమారు 20తులాల బంగారు, రెండు లక్షలు పైబడి నగదు దొంగలు దోచుకువెళ్లినట్లు బాధితురాలు ఇంద్రావతి పేర్కొన్నారు. వెంటనే పోలీసులు జిల్లా ఎస్పీ ఆదేశాలతో క్లూస్ టీం వచ్చింది. కృష్ణానగర్‌లో క్లూస్ టీం పరిశీలించింది.





ఒంటిమిట్టలో పోలీస్ స్టేషన్ ప్రక్కనే దోపిడి దొంగలు దోచుకున్న ఎస్‌బిఐ ఏటీఎం ఇదే, పులివెందులలో 70లక్షలు దోపిడి జరిగిన ఇంటిలో విచారిస్తున్న పోలీస్ అధికారులు

వార్త

అంధుని చేతికి ఆసరాగా ఊతకర్ర ఎంత అవసరమో ఆపదలో ఉన్న వారికి ధైర్యం అంత అవసరం.

-బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# భారత్‌కు మోకాలొడ్డుతున్న చైనా!

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ దశాబ్దాలుగా చేస్తున్న ప్రయత్నాలకు ప్రధానంగా చైనా మోకాలొడ్డుతున్న సంగతి తెలిసిందే. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగాఉన్న భారత్ శాశ్వత సభ్యత్వం కోసం కొన్ని దేశాలు సమర్థించినా చైనాకు మద్దతిచ్చే దేశాలు కూడా కొన్ని మౌనం వహిస్తున్నాయి. దీనితో అధ్యక్ష స్థానంలోని దేశం వీటోను ఉపయోగించి ఈ తీర్మానానికి మోకాలొడ్డు తోంది. కొన్ని అంశాలపరంగా భారత్‌కు రష్యాపరంగామద్దతు లభిస్తున్నా మరే ఇతర దేశం తిరస్కరణ వచ్చినా భారత్‌కు శాశ్వత సభ్యత్వంలభించే అవకాశం ఉండదు. అయితే భారత్‌మాత్రం తన వాదనలను కొనసాగిస్తూనేఉంది. తమకు సభ్యత్వం నిరాకరించడం కుట్రపూరితమేనని చెప్పక తప్పదు. శాశ్వత సభ్యదేశాలుగా ఉన్న చైనా, ఫ్రాన్స్, రష్యా సమాఖ్య, బ్రిటన్,అమెరికాల్లో ఎక్కువశాతంఫ్రాన్స్, బ్రిటన్, రష్యాలు సమర్థిస్తున్నా ఏ ఒక్కదేశం తిరస్కరించినా ఈ ప్రతిపాదనలు వెనక్కిపోతున్నాయి. కేవలం అ శాశ్వత సభ్యులుగా ఉన్న 15దేశాల జాబితాలో మాత్రమే భారత్ కొనసాగుతోంది. ప్రతి రెండేళ్లకోసారి వీరిని ఎన్నుకోవడం జరుగుతుంది. అంతర్జాతీయ శాంతి, భద్రతలపై ఈ మండలి నిత్యం సమీక్షలు చేస్తుంది. భద్రతా మండలి తీసుకున్న నిర్ణయాలను ప్రపంచదేశాలు విధిగా అమలు చేసి తీరాలి. మరో 15 దేశాలు తాత్కాలిక సభ్యత్వంతో కొనసాగుతున్నాయి. ఇప్పటివరకూ భద్రతా మండలిలో సుమారు 50 ప్రపంచదేశాలు సభ్యత్వం కూడా పొందలేకపోయాయి.అందుకే భారత్ భద్రతామండలిలో సంస్కరణలు అనివార్యమన్న బలమైన వాదనను వినిపించింది. కేవలం నాలుగైదు దేశాలకు మాత్రమే పరిమితం అయితే ఆదేశాల ఆధిపత్యం కింద చిన్నదేశాలు నలిగిపోవాలా? అందరికీ సమానప్రాతినిధ్యం కల్పించాలి. రొటేషన్ పద్ధతిలో భద్రతామండలిని పర్యవేక్షిస్తున్నా వీటో అధికారాలతో తీర్మానాలు అన్నీ వీగిపోతున్నాయి.ఇప్పటికే ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తోందని,ఉగ్రవాదులకు ఆర్థికసాయం ఇస్తోందని, పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాదులను నిషేధిత జాబితాలో చేర్చాలన్న ప్రతిపాదనలకు చైనా మోకాలొడ్డుతూ వస్తూనేఉంది. భారత్‌కు సభ్యత్వం కల్పిస్తే పాకిస్థాన్‌కు కూడా హక్కులున్నాయంటూ వెనకేసుకుని వస్తోంది. ఐక్యరాజ్యసమితిలో వీటోఅధికారాలు పొందాలంటే భారత్‌కు ముందున్న సవాళ్లను అధిగమించాలి. చైనా మినహా ఇతర నాలుగుదేశాలు భారత్‌కు గతంనుంచీ మద్దతిస్తూనే ఉన్నాయి. ప్రాంతీయంగానను, అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ తమకు పోటీదారుగా తయారవుతోందని చైనాకు మింగుడు పడటంలేదు. భారత్ ప్రతిపాదనలను వీటో చేస్తూనే వచ్చింది. మరోపక్క జపాన్‌తో కూడా చైనాకు ఇమడలేని పరిస్థితి ఉంది. భారత్‌లాగే అమెరికాకు మిత్ర దేశంగా ఉంది. శాశ్వత సభ్యత్వానికి భారత్‌తో పాటే కృషిచేస్తోంది. ఇక పాశ్చాత్య దేశాలైతే అమెరికా ప్రాధాన్యతలకు భారత్ పూర్తిగా మొగ్గుచూపదని, సూత్రప్రాయంగా మాత్రమే వ్యవహరిస్తుందని అందువల్ల ఈసారి అమెరికా నుంచి కూడా తటస్థవైఖరి ఎదురుపడవచ్చని అంచనా. పైగా మండలిలోని ఐదుదేశాలు ఎక్కడా పూర్తిస్థాయిలో మద్దతిస్తున్నట్లు లేదు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను భారత్ అటు సమర్థించనూలేదు, ఇటు వ్యతిరేకించనూ లేదు. తటస్థంగా ఉంటూ వచ్చింది. ఈ తీరు అమెరికాకు ఎంతమాత్రం నచ్చలేదు.అయితే సమితి సర్వ ప్రతినిధుల సభలో మాత్రం భారత్ నిరంతరం పాశ్చాత్య దేశాలతోపాటే నడిచింది. రష్యా దండయాత్రపై చేసిన తీర్మానానికి మాత్రం దూరంగా ఉంటూ వచ్చింది. దీనివల్ల భారత్ నమ్మదగిన మిత్రుడు కాదన్న వాదన కొన్నిదేశాల్లో వ్యక్తం అవుతోంది. రష్యాపై ఆంక్షలున్నప్పటికీ భారత్ తన తటస్థవైఖరిని కొనసాగిస్తూనే వస్తోంది. ఇది కూడా కొన్నిదేశాలకు మింగుడుపడటంలేదు. అయితే భారత్‌ను అమెరికా ఎప్పటికీ వదులుకోదు. వ్యూహాత్మక మిత్రునిగానే కొనసాగిస్తున్న అగ్రరాజ్యం భారత్ డిమాండ్ చేస్తున్నట్లు భద్రతా మండలిలో వీటో అధికారంతోకూడిన సభ్యత్వానికే మద్దతిస్తుంది. భారత్ పాకిస్థాన్ వైరం కీలకంగా తెరపైకి వస్తోంది. ఇప్పుడు కొత్తగా బంగ్లాదేశ్‌లో ఏర్పడిన ప్రభుత్వంవల్ల కూడా భారత్‌కు కొంత సమస్యలు రావచ్చు. అలాగే నేపాల్, శ్రీలంక, మాల్దీవులు, భూటాన్‌లలో కూడా భారత్ పట్ల కొంత వ్యతిరేక ప్రదర్శనలు జరిగిన దాఖలాలు లేకపోలేదు. భద్రతామండలితో పాటు ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు రావాలని భారత్ లేవనెత్తిన ప్రతిపాదనకు ఇప్పుడిప్పుడే మెజార్టీ మద్దతు లభిస్తోంది. వీటికితోడు భారత్‌కు కొన్నిఅంశాల్లో వెనుకబాటుతనం ఉంది. మానవాభివృద్ధి సూచీలోను, ఆర్థిక అసమానతలపరంగానూ ప్రపంచస్థాయి మౌలిక వనరులను కలిగి ఉండటంలోను ఇప్పుడిప్పుడే కొంతమేర మెరుగుపడుతున్నదని అంతర్జాతీయ సంస్థలు రేటింగ్ ఇస్తున్నాయి. అయినా కూడా 2030నాటికి మూడో అతి పెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్నదేశంగా నిలుస్తుందని కూడా కితాబునిస్తున్నాయి. ఈనేపథ్యంలో ఒక్క చైనాను మినహాయించి మౌనం వహించడం కంటే మిగిలిన ఐదు దేశాలు మెజార్టీ ప్రాతిపదికన భారత్‌కు వీటోతో కూడిన శాశ్వత సభ్యత్వం కల్పించే అంశంపైనే సమితి సర్వప్రతినిధుల సభ చర్చించాలి. ఆ దిశగా భారత్ వేస్తున్న అడుగులకు ప్రపంచ దేశాల మద్దతు రాకపోవచ్చనడం కూడా ఎంతమాత్రం సరికాదు.కేవలం పాకిస్థాన్, శ్రీలంక, నేపాల్, భూటాన్ వంటి చిన్నదేశాల ప్రాపకం కోసం వెంపర్లాడుతున్న చైనా భారత్‌ను దూరం చేసుకోవడానికి మాత్రంముందుకురాదు. కానీ ప్రతిసారి వేస్తున్న మెలికలు మాత్రం భారత్‌పట్ల ఆదేశానికి ఉన్నకంటగింపు ధోరణిని వెల్లడి చేస్తున్నాయనే చెప్పాలి. ఈసారి అయినా భారత్ యత్నాలకు మిగిలిన దేశాలు సంపూర్ణ మద్దతు ఇస్తే వీటోతో కూడిన సభ్యత్వం భారత్‌కు పెద్ద సమస్య కానేకాదు.

# ఒక దేశం ఒకే ఎన్నిక వరమా? శాపమా?

**విస్తృత సంప్రదింపులు, చర్చల ద్వారా ఏకకాల ఎన్నికలను సాధ్యం చేయడానికి,రాజ్యాంగం ప్రజాప్రాతినిధ్య చట్టం1951, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల విధివిధానాల నియమాలను సవరించడం కోసం పార్లమెంటు ఉభయసభల్లో మూడింట రెండొంతుల మెజారిటీ, కనీసం సగం రాష్ట్రాల ఆమోదం అవసరం. ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించడం వల్ల కలిగే ప్రయోజనాలు, సవాళ్ల గురించి విస్తృత చర్చజరగాలి. మానవుడు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల ఆహారం ఎలా అవసరం పడుతుందో ప్రజాస్వామ్యవ్యవస్థ పటిష్టంగా పరిపుష్టిగా ఆరోగ్యంగా ఉండాలంటే విభిన్న ఆలోచనలు ఉన్న బహుపక్షిక రాజకీయ పార్టీలు ఆవశ్యకం. తద్వారా ప్రశ్నించేతత్వం బలపడి ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది. అందువల్ల 'ఒకే దేశం ఒకే ఎన్నికలు' అమలు చేయాల్సిన అవసరం ఉందా లేదా అని నిర్ణయించుకునే అవకాశం దేశం మొత్తానికి ఇవ్వాలి.**

భాస్కర్ యలకంటి

'ఒక దేశం ఒకే ఎన్నిక' నిర్వహణ సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ నేతృత్వంలో వేసిన కమిటీ ఇచ్చిన నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించడంతో దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలలో ఇప్పుడు రాజకీయ వేడి రాజుకుంటున్నది. ప్రజాస్వామ్యవాదులు చర్చకు ఉపక్రమించగా, మేధావులలో మేథోమధనం మొదలైంది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం శరవేగంగా జమిలి ఎన్నికల బిల్లుకు సిద్ధపడుతుండగా ప్రతిపక్షాలు మాత్రం ప్రజాస్వామ్య హక్కుల్ని కాలరాస్తున్నాయని గగ్గోలు పెడుతున్నాయి.ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికలు దేశానికి వరమా? శాపమా? ఎన్నికల చరిత్రను పరిశీలిస్తే ఏకకాల ఎన్నికల ఆలోచన భారతదేశానికి కొత్తేమీకాదు. స్వాతంత్ర్యానంతరం మొదటి ఇరవై సంవత్సరాల పాటు పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలకు సాధారణ ఎన్నికలు కలిపి జరిగాయి. అయితే 1968-69లో కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు, 1970లో పార్లమెంటు రద్దు కావడంతో 1971లో జరిగిన సాధారణ ఎన్నికలవల్ల ఈప్రక్రియకు విఘాతం కలిగింది. ప్రస్తుతం లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు వేరువేరుగా ఎన్నికలు జరుగుతున్నాయి.ఐదేళ్ల పదవీకాలం పూర్తికావడం, లేదా శాసన వ్యవస్థలు ముందస్తుగా రద్దుకావడం అనేది అన్ని శాసన వ్యవస్థలకు ఏకరీతిగా లేకపోవడంవల్ల కాలానుగుణంగా వేటికవే వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించబడుతున్నాయి. మొత్తంమీద దేశంలో సగటున యేడాదికి ఐదు నుంచి ఏడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. దీనివల్ల తలెత్తే సమస్యల కారణంగా రాష్ట్ర అసెంబ్లీకి, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేలా వ్యవస్థను రూపొందించాలని ఎన్నికల సంఘం సూచించింది. 1999లో జస్టిస్ రెడ్డి నేతృత్వంలోని లాకమిషన్ కూడా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సిఫారసు చేసింది. 2015లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ 79వ నివేదిక సైతం ఏకకాలం ఎన్నికల నిర్వహణకు తన మద్దతును పునరుద్ఘాటించింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనను 2016లో ప్రధాని మోడీ మళ్లీ తెరపైకి తెచ్చారు. అధికార ఎన్డీయే ప్రభుత్వం దాన్ని సమర్థిస్తూ బలమైన వాదనను వినిపిస్తూ వస్తున్నది. 2017లో ఏకకాలం ఎన్నికలపై వర్కింగ్ పేపర్‌ను నీతి ఆయోగ్ తయారు చేసింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే అవకాశం కోసం కనీసం ఐదు రాజ్యాంగ మార్పులు అవసరమని పేర్కొంటూ లా కమిషన్ కూడా 30ఆగస్టు 2018న వర్కింగ్ పేపర్‌ను రూపొందించింది. దేశంలోని రాష్ట్రాలు అసెంబ్లీగల కేంద్రపాలిత ప్రాంతాలలో దాదాపు 4120 ఎమ్మెల్యేలున్నారు. విడివిడిగా ఎన్నికలు నిర్వహిస్తే ఒక్కోసారి దాదాపు వందలకోట్లు ఖర్చు అవుతోంది. ఏర్పాట్లు, జీతాలు, సెక్యూరిటీల కోసం గణనీయమైన మొత్తంలో డబ్బు ఖర్చు చేయబడుతుంది.ఈ గ్రాఫ్‌లోఎన్నికల ఖర్చులు కొన్నేళ్లుగా పెరుగుతున్నట్లు చూపుతోంది. 2014 నుండి 2022 వరకు జరిగిన 50 అసెంబ్లీ ఎన్నికలకు ఏడువేల కోట్లు ఖర్చయిందని కేంద్రం వెల్లడించింది. కాగా సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ నివేదిక ప్రకారం 2019 పార్లమెంట్ ఎన్నికల ఖర్చు రూ.60వేల కోట్లకు పెరిగిందని వెల్లడించింది. ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వాన్ని ఎన్నుకునే సమయంలో ఖర్చును పరిగణనలోకి తీసుకోరాదని, అధికఖర్చు వస్తుందని భావిస్తే ఐదు సంవత్సరాలకు బదులు, పది, ఇరవై సంవత్సరాలకొకసారి ఎన్నికలు నిర్వహించవచ్చు కదా అని ప్రజాస్వామికవాదులు వాదిస్తున్నారు. అంతేకాక జోర్డాన్ సౌదీ అరేబియా లాంటి దేశాల మాదిరిగా రాచరిక వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటే సరిపోతుంది కదా అని వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ఇజ్రాయిల్, జపాన్ లాంటి దేశాలలో తరచూ ఎన్నికలు జరుగుతున్న విషయాన్ని గుర్తుచేస్తున్నారు. ఎన్నికల సమయంలో చాలా కాలం పాటు పోలింగ్, భద్రతా సిబ్బంది





నిమగ్నమవ్వడం వల్ల సమయం వృధా కావడమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగుల విధుల్లో తరచూ ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దానికితోడు నిరంతరం ఎక్కడో ఒకచోట ఎన్నికలు జరుగుతూ ఉండడం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉండడంవల్ల ప్రజాసంక్షేమం కోసం కొత్త ప్రాజెక్టులు ప్రారంభించబడకపోగా జరుగుతున్న అభివృద్ధి పనులు నత్తనడకన నడుస్తున్నాయని వాదిస్తున్నారు.ఏకకాల ఎన్నికలు నిర్వహించడం వల్ల పాలనా దక్షత పెరగడమే కాకుండా ద్వేషపూరిత ప్రసంగాలు, హింస, ఇతర శాంతిభద్రతల సమస్యలలో గణనీయమైన తగ్గింపు ఉంటుందని ప్రభుత్వవర్గాలు వాదిస్తున్నాయి. అంతేకాకుండా నల్లధనంతోనే ఎన్నికలు జరుగుతున్నాయన్నది బహిరంగ రహస్యం. దేశంలో ఎన్నికల సమయంలో భారీ నల్లధనం తెల్లధనంగా మారుతున్నదని ఏకకాలంలో ఎన్నికలు నిర్వహిస్తే సమాంతర ఆర్థిక వ్యవస్థపై దాడి చేసినట్లవుతుందని ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తున్న కొన్ని సంస్థలు చెబుతున్నాయి.అయితే రాజకీయ నాయకుల వద్ద ఉన్న నల్లధనం ప్రజలకు పంపిణీ చేయబడితే అది ప్రజల జీవన కొనుగోలు శక్తిని, జీవన శైలిని మారుస్తుందని సామ్యవాదులు అంటున్నారు. నిరంతరం ఎన్నికలు జరుగుతూఉంటే నిత్యవసర వస్తువుల ధరలు కూడా నియంత్రణలోనే ఉంటాయని ప్రత్యేకించి చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నాయని ప్రజాసంఘాలు స్వాగతిస్తున్నాయి.తరచూ ఎన్నికలు జరుగుతూ ఉన్నందున ఉచిత పథకాలకు రాజకీయ పార్టీలు పెద్దపీట వేస్తున్నాయి. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ప్రభుత్వాలు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారుతున్నదని, కొన్నిసార్లు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతున్నదని ఆర్థికవేత్తలు ఆందోళన చెందుతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 83(2),172 వరుసగా లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల పదవీకాలాన్ని ఐదేళ్లుగా నిర్దేశిస్తున్నాయి. గడువు ముగియక ముందే అధికార పార్టీ విశ్వాసం కోల్పోతే మళ్లీ ఎన్నికలు వస్తాయా లేదా రాష్ట్రపతి పాలనవిధిస్తారా? అనేది తేల్చాలి. ఒకే సమయంలో ఎన్నికలు నిర్వహిస్తే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, సిబ్బంది, ఇతర వనరుల లభ్యత, భద్రతాపరంగా సవాళ్లను సృష్టిస్తుంది. ఇంత పెద్ద కసరత్తును నిర్వహించడంలో ఎన్నికల కమిషన్‌కు ఇబ్బందులు ఎదురుకావచ్చు.ఆర్టికల్ 1 'యూనియన్ ఆఫ్ స్టేట్స్'గా పరిగణించబడుతునందున 'ఒకే' అనే ఊహ సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుంది.జస్టిస్ బిఎస్ చౌహాన్ నేతృత్వంలోని లా కమిషన్ తన నివేదికలో రాజ్యాంగం ప్రస్తుత నిర్మాణం ప్రకారం ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలంటే రాజ్యాంగం ప్రజాప్రాతినిధ్యచట్టం 1951, లోక్‌సభ, అసెంబ్లీల విధివిధానాలకు తగిన సవరణలు అవసరమని పేర్కొంది. దీని కోసం కనీసం యాభై శాతం రాష్ట్రాలనుండి ఆమోదం పొందాలని కమిషన్ సిఫార్సు చేసింది.ఇది అంతతేలికైనపనికాదు. ఓటర్లు తమ వాణిని పదేపదే వినిపించేందుకు అవకాశం కల్పిస్తున్నందున, తరుచుగా జరుగుతున్న ఎన్నికల విధానం ప్రజాస్వామ్యంలో ఒక ప్రయోజనకంగా పరిగణించబడుతుంది. జాతీయ, రాష్ట్ర ఎన్నికల అంతర్లీన అంశాలు విభిన్నంగా ఉన్నందున ఎక్కువ జవాబుదారీతనం నిర్ధారిస్తుంది. 2015లో ఐడిఎఫ్సి ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన ఒక అధ్యయనంలో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడంవల్ల గెలిచిన రాజకీయ పార్టీ లేదా కూటమి లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలో విజయం సాధించే అవకాశం 77శాతం ఏర్పడుతుందని కనుగొంది. ఎన్నికల సంఘం, నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పార్లమెంటరీ ఎన్నికల నిర్వహణకు ఒక్కో ఓటరుకు సంవత్సరానికి రూ.10 ఖర్చు అవుతుందని, అదే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహిస్తే ఒక్కో ఓటరుకు యేడాదికి రూ.5ఖర్చు అవుతుందని తేలింది. ఏకకాల ఎన్నికల అవశ్యకత, సాధ్యాసాధ్యాలపై అన్ని రాజకీయ పార్టీలు, రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం ఉండాలి. విస్తృత సంప్రదింపులు, చర్చల ద్వారా ఏకకాల ఎన్నికలను సాధ్యం చేయడానికి,రాజ్యాంగం ప్రజాప్రాతినిధ్య చట్టం1951, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల విధివిధానాల నియమాలను సవరించడం కోసం పార్లమెంటు ఉభయసభల్లో మూడింట రెండొంతుల మెజారిటీ,కనీసం సగం రాష్ట్రాల ఆమోదం అవసరం.ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించడంవల్ల కలిగేప్రయోజనాలు,సవాళ్ల గురించి విస్తృత చర్చజరగాలి. మానవుడు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల ఆహారం ఎలా అవసరం పడుతుందో ప్రజాస్వామ్యవ్యవస్థ పటిష్టంగా పరిపుష్టిగాఆరోగ్యంగా ఉండాలంటే విభిన్నఆలోచనలు ఉన్న బహుపక్షిక రాజకీయ పార్టీలు ఆవశ్యకం.తద్వారా ప్రశ్నించేతత్వం బలపడి ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది.అందువల్ల 'ఒకే దేశంఒకే ఎన్నికలు' అమలుచేయాల్సిన అవసరంఉందాలేదా అని నిర్ణయించుకునే అవకాశం దేశం మొత్తానికి ఇవ్వాలి. ●

బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు, బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.



జార్జి ఎలియట్

మనిషికి నిలబడడం తేలిక, పరిగెత్తడం కష్టం. కాని మనస్సుకి పరుగెత్తడం తేలిక, నిలబడటం కష్టం.



ప్లినీ

# ఆర్థికాభివృద్ధిలో భారత్ ముందంజ

డాక్టర్ కృష్ణకుమార్ వేపకొమ్మ

భారతదేశం ప్రస్తుతం ప్రపంచ ఆర్థికవృద్ధిలో ఒకప్రధాన శక్తిగా అవతరించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 8.2 శాతం వృద్ధిసాధించి, ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలిచింది. 2021-22లో 8.7 శాతం, 2022-23లో 7.2 శాతం వృద్ధి సాధించి, అభివృద్ధిని కొనసాగించింది. రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా 2024-25కి 7.2 శాతం వృద్ధి అంచనా వేసింది. మోర్గాన్ స్టాన్లీ 6.8శాతం వృద్ధిని అంచనా వేసింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి, ఐక్యరాజ్యసమితి కూడా 6.8శాతం,6.9శాతం వృద్ధిని అంచనా వేస్తున్నాయి.2024లో భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా 3.57 ట్రిలియన్ డాలర్ల జిడిపితో ఉంది. ఈ మొత్తం 2024లో 3.94 ట్రిలియన్ డాలర్లు, 2025లో 4.34 ట్రిలియన్ డాలర్లు, 2027 నాటికి 45.29 ట్రిలియన్ , 2029 నాటికి 6.44 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. భారతదేశం వేగవంతమైన వృద్ధికి ఐటీ సేవలు, వ్యవసాయం, తయారీ రంగాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. భారీ దేశీయ మార్కెట్ యువకుల జనాభా, విస్తరిస్తున్న మధ్యతరగతి ఈ వృద్ధికి సహాయపడుతున్నాయి. భారత ఆర్థికవ్యవస్థ దేశీయ డిమాండ్, పెట్టుబడులు, వినియోగం, ప్రభుత్వ పెట్టుబడులతో వేగంగా ఎదుగుతోంది. 2023-24 మొదటి అర్థభాగంలో పరిశ్రమలు, సేవల రంగాలు వృద్ధికి కీలకంగా మారాయి. ఐఎమ్ఎఫ్ అంచనాల ప్రకారం 2027నాటికి భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని అంచనా. భారతదేశం ప్రపంచ ఆర్థిక వృద్ధిలో 200 బేసిస్ పాయింట్ల వరకు భాగస్వామ్యం పెరుగుతుంది. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, భారతదేశాన్ని రెండు ట్రిలియన్ డాలర్ల ఎగుమతి లక్ష్యంతో ప్రపంచ తయారీకేంద్రంగా తీర్చిదిద్దాలని ఆశిస్తున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' 'డిజిటల్ ఇండియా', 'స్టార్ట్ అప్ ఇండియా', 'స్మార్ట్ సిటీమిషన్' వంటి పథకాలు సుస్థిరఅభివృద్ధి,ఉద్యోగ సృష్టి, సంక్షేమాన్ని ప్రోత్సహిస్తూ దేశ ఆర్థిక రంగానికి కొత్త ఊపునిచ్చాయి. 2030 నాటికి భారతదేశం ఏడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని అంచనా. 2031 నాటికి ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా, 206 నాటికి అత్యంత పెద్ద ఆర్థికశక్తిగా మారే అవకాశం ఉన్నదని అంచనాలు ఉన్నాయి. స్థిరమైన ఆర్థిక పునరుద్ధరణతో, దేశంలో పెట్టుబడులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా వ్యవసాయం, ఆటోమొబైల్, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక సేవలు, ఔషధ పరిశ్రమలలో భారత ఐటీ, సేవల, తయారీ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.2023లో భారతదేశం గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 40వ స్థానంలో ఉంది. 2015లో 81వ స్థానంలో ఉండేది.2027నాటికి భారత్,జర్మనీ,జపాన్‌లను అధిగమించి మూడవ అతిపెద్ద ఆర్థికశక్తిగా మారే అవకాశం ఉంది. భారతమాల సాగరమాల వంటి మౌలిక సదుపాయ ప్రాజెక్టులు,ఆధార్ వంటి డిజిటల్ కార్యక్రమాలు భారత ఆర్థిక వ్యవస్థను మార్చేస్తున్నాయి. యువత నిరుద్యోగాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడం, ఉద్యోగ నైపుణ్యాలను మెరుగుపరచడం నిరంతర ప్రగతికి అత్యంత కీలకం. భారత దేశం, ప్రధాన ఆర్థిక, రాజకీయ శక్తిగా ఎదుగుతూ డిజిటల్ అభివృద్ధి, వాతావరణ చర్యల ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి, సమర్థవంతమైన ప్రభుత్వ విధానాలు, ఆర్థిక అసమానతలను తగ్గించడం, యువతకు శిక్షణ అందించడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి ముఖ్యమైనవి. ఈ చర్యలు శాశ్వతమైన ప్రభావాన్ని చూపించాలి. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడం భారత దేశం ప్రధాన లక్ష్యం. ●

# ప్రజావాక్కు



## ఊహాలోకంలో నాయకులు

ఎపిలో ఉన్న 175 శాసనసభ స్థానాలను తామే గెలుస్తామనివరుసగా రెండోసారి తానే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని వైయస్ జగన్, తమ పార్టీకి 100 సీట్లు గ్యారెంటీ అని తాను హ్యాట్రిక్ సిఎం అయి చరిత్ర సృష్టిస్తానని, తెలంగాణలో కెసిఆర్ చెప్పుకున్నారు. ఈ ఎన్నికల్లోనే కాదు వచ్చే ఎన్నికల్లోను ఆ తరువాత జరిగే ఎన్నికల్లోను తామే విజేతలమని తమకు తిరుగులేదని తమ విజయాలను ఎవరూ అడ్డుకోలేరని మూడు దశాబ్దాల పాటు తామే తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులమని ప్రగల్భాలు పలికారు. చివరికి ఏం జరిగింది. వారిలానే మరో పదేళ్ల పాటు తామే ప్రధానిగా ముఖ్యమంత్రిగా ఉంటామనుకుంటున్నారు. అలాంటి ఆలోచనలతో వారు ఊహాలోకాల్లో విహరిస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## కల్తీ నెయ్యితో లడ్డూలా?

తిరుపతి లడ్డు అంటే ఎంతో పవిత్రమైనదిగా హిందువులు భావిస్తారు. స్వామికి సైతం ఈ లడ్డూ అత్యంత ఇష్టమైన నైవేద్యం. మరి అంతటి గొప్ప పేరున్న లడ్డు కల్తీ చేయడం భావ్యమా?ఈ లడ్డుదేశంలోనే కాక విదేశాలలో ఉన్న స్వామి భక్తులు కూడా పవిత్రంగా భావిస్తారు. కోట్లాది భక్తుల మనోభావాలతోనే కాక ఆరోగ్యంతో కూడా చెలగాటం ఆడారు గత పాలకులు.ఇది క్షమించరానినేరం.కోట్లాది భక్తుల విశ్వాసాన్ని నీరుగార్చే దారుణ ఘటన ఇది. దీనిపై వెంటనే విచారణ జరపాలి. దీని వెనుక ఎవరు ఉన్నా వారిని కఠినంగా శిక్షించాలి. టిటిడి బోర్డును తిరుమలను ప్రక్షాళనం చేయాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## కోర్టు తీర్పు హర్షణీయం!

విశాఖ రుషికొండలో వైకాపానేత విజయసాయిరెడ్డి కుమార్తె అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని రాష్ట్ర హైకోర్టు తీర్పుఇవ్వడం సంతోషదాయకం.అలాగే కూల్చివేత ఖర్చులను కూడా ఆమె వద్ద నుంచి వసూలు చేయమని ఆదేశాలు ఇవ్వడం మంచి పరిణామం.అయితే అలా అక్రమంగా నిర్మాణాలు చేపట్టినప్పుడు అధికారులు నిద్రపోతున్నారా? బాధ్యులైన అధికారులపై కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలుతీసుకోవాలి.నిబంధనలకు వ్యతిరేకంగా కట్టిన అన్ని నిర్మాణాలను ప్రభుత్వం కూల్చివేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## గతం గతః

శ్రీవారి లడ్డుకల్తీ జరిగిందని హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని రాజకీయ పార్టీలు టీవీ ఛానెల్స్ గగ్గోలు పెడుతున్నాయి.శ్రీవారి మహిమలే నిజమైతే కచ్చితంగా కల్తీకి కారణమైన వారికి శిక్షలు పడితీరుతాయి. ఎవరు కల్తీ చేశారు? ప్రజల ఆరోగ్యంతోఎవరు ఆటలాడుకున్నారు?అనే విషయాలు కొంచెం లోతుగా ఆలోచించాల్సిందే. శ్రీవారి లడ్డు తయారు చేయడానికి ప్రత్యేకమైన ఆవులను పెంచుతారు. వాటి నెయ్యితోనే లడ్డూలు తయారు చేస్తారు.జరిగిపోయిన తప్పుపైచర్యలు ఎలా తీసుకోవాలి, ఎవరు తీసుకోవాలనే విషయాల కంటే ఇకపైన ఏమాత్రం కల్తీకాకుండా స్వచ్ఛమైన శ్రీవారి ప్రసాదం లభించేలా ప్రభుత్వం బాధ్యత వహించాలి.

- వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## నూనె ధరలతో కష్టజీవికి సంకటం

దేశంలో పామాయిల్ రైతులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం దిగుమతి సుంకం 20శాతం పెంచింది. నూనె దిగుమతులు తగ్గుతాయని పసిగట్టిన డీలర్లు ఉన్న సరుకు బ్లాక్‌మార్కెట్‌కు చేరవేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక వ్యాపారులు నిల్వ సరుకు కూడా ధర పెంచి అమ్ముతున్నారు. దీంతో బహిరంగ మార్కెట్లో ఆయిల్ ధరలు ఒక్కసారిగా లీటర్‌కు రూ.20పెరిగాయి. ఇప్పటికే కూరగాయల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. తాజాగా వంటనూనెలు కొనకుండానే మండుతున్నాయి. నిత్యం పెరుగుతున్న ధరలతో కష్టజీవి ఐదువేళ్లు నోట్లోకి వెళ్లడంసంకటంగా మారింది. ప్రభుత్వం కృత్రిమ కొరత అరికట్టాలి. రేషన్ దుకాణాల్లో రాయితీపై వంటనూనెలను సరఫరా చేయాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## చర్యలు తీసుకోవాలి


రైతులు, కార్మికులు, తదితర వర్గాలను వడ్డీ వ్యాపారుల దళారుల కబంధహస్తాల నుండి కాపాడి, అవసరం మేరకు ఆర్థిక సహాయం అందించి, ఆదుకోవాలనే పవిత్ర ఆశయంతో ఏనాడో ప్రారంభించిన సహకార వ్యవస్థ నేడు రానురాను పతనావస్థకు చేరుకుంటుంది. కొన్ని మూత పడ్డాయి. మితిమీరిన రాజకీయ జోక్యంతో రైతులకు, కార్మికులకు, ఇతర వర్గాలకు కల్పతరువుగా ఉన్న సహకార రంగంలో క్షీణ దశ ప్రారంభమైంది. పవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థబలోపేతంకోసం అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

# ఖరీదైన కాలాన్ని కరగదీస్తున్న న్యాయం!

జోస్యుల వేణుగోపాల్

నేరం చేసినా, చేయకపోయినా కోర్టు మెట్లెక్కాల్సి వస్తే మాత్రం వాయిదాల పర్వంలో విలువైన కాలం కరిగిపోతోంది. హత్యలు, అత్యాచారాలు, అవినీతి కుంభకోణాలు లాంటి పెద్దకేసుల్లో నిందితులు ఎక్కువగా ఎఫ్.ఐ.ఆర్‌లో చేర్చబడి ఉండే వారందరితోపాటు సాక్ష్యులను కూడా విచారించాలి. కాబట్టి సమయం తీసుకోవడం సహజమే. చిన్న చిన్న దొంగతనాలు, పొలం తగాదాలు, ఫ్యామిలీ వివాదాలకు కూడా తీర్పువచ్చేసరికి యమధర్మరాజు తీర్పుతో చిత్రగుప్తుని చిట్టాలోకెక్కుతున్నారు చాలా మంది. జిల్లా కోర్టు నుండి హైకోర్టుకు, అక్కడ నుండి సుప్రీంకోర్టుకు వివాదాలను తీసుకెళ్లడమే కాలయాపనకు మార్గంగా కక్షిదారులు భావించే విధానానికి న్యాయవ్యవస్థలే ఫుల్‌స్టాప్‌పెట్టాలి. అసంబద్ధమైన కేసులనుగమనించి న్యాయస్థానాలు రిజక్ట్‌చేయాలి. ఇలాంటి వాటిల్లో రాజకీయపరమైన కేసులు ముఖ్యమైనవి. ఒకే సమస్యపై వివిధ కోర్టుల్లో విభిన్నమైన తీర్పులు రావడమనేది తలలుపండిన వాళ్లు కూడా తలపట్టుకుంటున్న విషయం. నేరతీవ్రతను బట్టి శిక్షల తీవ్రత వేగవంతం అమలు జరగాలని సమాజం కోరుకుంటుంది. ఎంతటివారైనా క్షణికావేశంలో చేసిన నేరాన్ని తల్చుకొని దుఃఖంతో పరితపించి పరిణితి చెందవచ్చన్న ఆలోచనలతో ఎవరికైనా సత్వరం బెయిల్ పొందేహక్కు కలిగిఉండాలనేది సుప్రీంకోర్టు సూచించిన మార్గదర్శకం కూడా. నేరం రుజువు కాకముందే కేవలం నిందితుడిగా సంవత్సరాల కాలం జైల్లో ఉంచడమనేది వ్యక్తిగత స్వేచ్ఛకు భంగకరమే అన్న అభిప్రాయాన్నిబలంగా నమ్మింది సుప్రీంకోర్టు. వ్యక్తిగత హక్కులను కాలరాయకూడదనేది కచ్చితమైన అభిప్రాయం. రాజకీయపరమైన కారణాలతో వ్యక్తిగత కక్షలతో పెట్టుకున్న కేసుల్లో చట్టవిరుద్ధంగా ఎక్కువ కాలం విచారణ సమయంలోనే జైళ్లలో నిర్బంధించే క్రమంలో రాష్ట్రాల, కేంద్రాల దర్యాప్తు సంస్థల పనితీరుపై అనుమానాలు తలెత్తిన సందర్భాలు కోకొల్లలు. సంవత్సరాలుగా బెయిల్‌పై ఉండి, స్టే తెచ్చుకుంటూ విచారణకు వెళ్లని కేసుల్లో కూడా ఇదే తరహా అపోహలున్నాయి. ఏదైనా నేరం మోపబడిన కేసులో అరెస్టు చేసేక్రమంలో అన్ని వ్యవస్థలు చాలా వేగవంతంగా పనిచేయడాన్ని, కొన్ని కేసుల్లో పట్టీపట్టని తీరును చూసి ఆ వ్యవస్థలు లేదా వ్యక్తులు ఏదో శక్తితో ప్రభావితమైనట్లు ప్రజలు భావిస్తున్నారు. ఆ తర్వాత కోర్టుల్లో నీరుగారిపోతున్న వాదనలు కొందరికి తీరని వేదనలు, అరణ్యరోదనలుగా మారుతున్నాయి. అత్యున్నత పదవుల్లో ఉన్నవారిపై జరిగిన హత్యాప్రయత్నాల కేసులపై కూడా



ఎన్నో సంవత్సరాలకు తరాలు మారిన తర్వాత తీర్పులు వస్తున్నాయి. ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ లాంటి కేసులు ఎన్నో దశాబ్దాలు తీర్పుకోసం ఎదురుచూశాయి. కాల ప్రవాహంలో ప్రతిక్షణం విలువైనదే. వేలాది మంది నిందితులు ఏళ్లపాటు జైళ్లలో మగ్గి కుటుంబ సభ్యుల మధ్య గడపాల్సిన విలువైన జీవితాన్ని కోల్పోతున్నారు. హత్యలు, అత్యాచారాలు, మహిళల అక్రమరవాణా, కట్టలు తెంచుకున్న అవినీతి, లాంటి కేసుల్లో యావత్తు దేశమంతా సత్వర న్యాయాన్ని కోరుకుంటోంది. రాజ్యాంగ హననానికి సంబంధించిన అసంబద్ధమైన చట్టాలు చట్టసభల్లో ప్రవేశపెట్టినప్పుడు గాని చట్టపరమైన వాటిని కూడా వ్యతిరేకించే వర్గాల విషయంలోగాని కోర్టులు తప్పనిసరిగా జోక్యం చేసుకొని నిష్పక్షపాతమైన తీర్పు వెంటనే వచ్చేవిధంగా చూడాలి. రాష్ట్రాల పరిధుల్లోని హైకోర్టుల్లో 40 శాతం భర్తీకాకుండా ఉన్న పోస్టుల వల్ల పని ఒత్తిడితో ఆలస్యం జరుగుతోందనేది ఒక వాదన. కొన్ని రకాల కేసుల్లో న్యాయమూర్తుల వ్యక్తిగత అభిప్రాయాలు, వారి భావోద్వేగాలు తీర్పులపై ప్రభావాన్ని చూపిన సందర్భాలు ఉన్నాయనేది ఒకవాదన. నేర చరితగల వ్యక్తుల గురించి, దర్యాప్తు సంస్థ నిబద్ధత గురించి, చట్టసభల తీరు గురించి సమదృష్టి, సమగ్ర విశ్లేషణాత్మకశక్తి, సునిశిత పరిశీలన గల న్యాయమూర్తుల తీర్పులు సమాజానికి మంచి సందేశంతోపాటు నేరచరితుల జీవితాల్లో కలిగిన కళంకాన్ని పోగొట్టి సమగ్రమైన మార్పు తీసుకువస్తుంది. అవసరాన్ని బట్టి పుట్టేకేసులు, అనవసరంగా పెట్టే కేసుల వల్ల అనేక మంది జీవితాల్లో భవిష్యత్తు అంధకారమవుతోంది. కేసుల్లోంచి బయట పడితే కానీ భవిష్యత్తు నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో ఉన్నవారికి సత్వర న్యాయం ఊపిరిపోస్తుంది. అన్ని విభాగాల్లో ఉన్నట్లుగానే ఈ న్యాయవ్యవస్థపై కూడా ఒత్తిళ్లు అధికంగానే ఉంటాయి. రాష్ట్రాల పరిధిలో ఎక్కువగా బెంచ్‌లు ఏర్పాటు చేయడం, చిన్నచిన్న కేసులన్నీ స్టేషన్ బెయిల్‌లకే పరిమితం చేయడం,పరిపాలనా వ్యవస్థలు నేరసంస్కృతిపైన ఉక్కుపాదం మోపడం ద్వారా కేసుల సంఖ్య తగ్గి న్యాయస్థానాలపై ఒత్తిడి తగ్గుతుంది.మిగతా కేసులు త్వరితగతిన తీర్పులిచ్చే అవకాశం వస్తుంది.కోర్టు తీర్పులకు కూడా వక్రభాష్యాలు చెప్పిలెక్కచేయని పరిస్థితి నేడు కనబడుతోంది. నేరం రుజువు కాకముందే అరెస్టయి కొంతకాలం శిక్షను భవించి,పదిసంవత్సరాల తీర్పు తర్వాతనిర్దోషిగా బయటకు వచ్చినవారు ఈ లోపలకేసు గురించి అనుభవించే మానసిక చిత్రహింసతోపాటు వారు కోల్పోయిన వ్యక్తిగత విలువకు ఏ వ్యవస్థలు బాధ్యత వహించవు. వారి కాలాన్ని తిరిగి తెచ్చివ్వలేవు. కాబట్టి ప్రతి కేసు ఎన్ని కోర్టుల గడపలు తొక్కినా ఒక కాలపరిమితి నిర్ణయించుకుని సత్వర న్యాయం సమకూర్చే విధంగా న్యాయవ్యవస్థలు పనిచేసి ఈ వ్యవస్థలపట్ల ప్రజల విశ్వాసాన్ని పెంచి నేరంచేయనివారు కడిగినముత్యాల్లా వెంటనే బయటకు వచ్చే అవకాశం కల్పించాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పాక్‌కు కంటగింపుగా కాశ్మీర్ ప్రజాస్వామ్యం



## పూంఛ్ సెక్టార్ ఎన్నికల ప్రచారంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**పూంఛ్,(జమ్ముకాశ్మీర్), సెప్టెంబరు 22:** జమ్ముకాశ్మీర్ లో అధికరణం రద్దు తర్వాతప్రజాస్వామ్యం వేళ్లూనుకుంటున్నదని, మొదటి విడత పోలింగ్‌శాతమే ఇందుకు నిదర్శనమని అన్నారు. అయితే పాకిస్థాన్‌కు మాత్రం ఎంతోబాధగా ఉందని, జమ్ముకాశ్మీర్‌లోప్రజాసామ్యం పటిష్టం కావడం పాకిస్తాన్‌కు మింగుడుపడటం లేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సీనియర్ బిజెపి నాయకుడు కేంద్ర మంత్రి అయిన రాజ్‌నాథ్ రెండో విడత ఎన్నికల ప్రచారానికిగాను జమ్ముకాశ్మీర్‌లో విస్తృతంగా ప్రచారంచేసారు. రాష్ట్రంలోని నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్, పిడిపిలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని 370వ అధికరణం పునరుద్ధరిస్తామని చెపుతూ ప్రజలను మభ్యపెడుతున్నాయని, ఇకపై ఏ శక్తి కూడా అధికరణాన్ని పునరుద్ధరించలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేసారు. పాకిస్థాన్‌కు అనుకూల వాదాన్ని ఈ పార్టీలు వీడాలని, ఆయన హితవు చెప్పారు. మొదటి విడతలోనే 61శాతానికిపైగా పోలింగ్‌జరిగిందని, 30 ఏళ్లలో ఎన్నడూ ఈ రికార్డు నమోదుకాలేదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కూడా 58శాతం నమోదయి రికార్డుబ్రేక్ చేసిందన్నారు. జమ్ముకాశ్మీర్‌ప్రజలు ప్రజాస్వామ్య పతాకాన్ని ఎగురవేస్తున్నారని అన్నారు. బిజెపి అభ్యర్థి చౌదరి అబ్దుల్‌ఘనికి మద్దతుగా రాజ్‌నాథ్ ప్రచారంచేసారు. పాకిస్థాన్ రక్షణ మంత్రి క్వాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలపై మాటాడుతూ నేషనల్‌కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు పాక్ ధోరణితోనే ఉన్నాయని చేసిన వ్యాఖ్యలు గుర్తుచేసారు. జమ్ముకాశ్మీర్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోడానికి వారికెవరు అధికారం ఇచ్చారని ఆయన మండిపడ్డారు. జమ్ముకాశ్మీర్‌లో ఉన్న ఈ మూడు పార్టీలు పాకిస్థాన్‌కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయా అని ప్రశ్నించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ప్రజలు అసహనంతో ఉన్నారని, అభద్రతాభావంతో ఉన్నారని, వారంతా కూడా భారత్‌లో చేరాలని బలంగా కోరుకుంటున్నారన్నారు. జమ్ము కాశ్మీర్ లోని మార్పులను వారుచూస్తున్నారని వారి అభివృద్ధికోసం భారత్‌లోనే చేరడం మంచిదని వారు బలంగా కోరుకుంటున్నారన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ పౌరులందరూ భారత పౌరులేనని భావిస్తామన్నారు. పాకిస్థాన్ సరైన బాట లో వెళితే భారత్ మంచి సంబంధాలే కొనసాగిం చేదని, వాజ్‌పేయి చెప్పిన మాటలు ఎన్నటికీ మరువలేమన్నారు. 370వ అధికరణంపై పిడిపి, ఎన్సీ, కాంగ్రెస్‌లు ఎంతో దుమారం తెస్తున్నా యని, పునరుద్ధరణ అనేది ముగిసిన శకం అని ఆయన అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో గడచిన 35 ఏళ్లుగా ఉగ్రవాదానికి బలైన వారిలో 80శాతం మంది ముస్లింలే ఉన్నారని ఆయన ఆందోలన వ్యక్తంచేసారు. ఎన్సీ కాంగ్రెస్ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తే మళ్లీ ఉగ్రవాదం పెరుగుతుందని, ప్రజల ప్రాణాలు పోగొట్టుకుంటారని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రానున్న పదేళ్లలోనే జమ్ముకాశ్మీర్ దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో మరింత శాంతి భద్రతలు నెలకొనాలంటే బిజెపినే గెలిపించాలని రక్షణ మంత్రి విజ్ఞప్తిచేసారు.

# 370 అధికరణం పునరుద్ధరణ ఎవరితరం కాదు..



## కాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో హోంమంత్రి అమిత్‌షా

**శ్రీనగర్, సెప్టెంబరు 22:** జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే తొలివిడత పోలింగ్‌పూర్తికాగా రెండోవిడత ఎన్నికలకోసం నేతల ప్రచారాలతో హోరెత్తిస్తున్నారు. బిజెపి, కాంగ్రెస్, నేషనల్‌కాన్ఫరెన్స్, పిడిపిసహా ఇతర అన్ని పార్టీలు విశ్వప్రయత్నాలుచేస్తున్నాయి. రాజౌరి జిల్లా నౌషేరాలో నిర్వహించిన ఎన్నికల బహిరంగసభలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన రాజ్యాంగ అధికరణం 370ని రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలకనిర్ణయం ప్రకటించిందని, కానీ అధికారం వచ్చాక ఆ ఆర్టికల్‌ను పునరుద్ధరిస్తామని ఫరూక్ అబ్దుల్లా చెఉతున్నారని, ఏశక్తి కూడా దాన్ని తిరిగి తీసుకురాలేదని ఇపుడు ఈ ప్రాంతంలో బంకర్ల అవసరం లేదని, ఎందుకంటే కాల్పులుజరిపే సాహసం ఎవ్వరూ చేయలేరని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో కేవలం మన దేశ త్రివర్ణపతాకం మాత్రమే ఎగురు తుందని అమిత్‌షా అన్నారు. కొందరు పాకిస్థాన్‌తో చర్చలు జరపాలని బలంగా కోరుకుం టున్నారని కానీ ఉగ్రవాదం అంతమయ్యేవరకూ వారితో ఎలాంటిచర్చలు జరిపేదిలేదన్నారు. దేశంపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను జైలు నుంచి విడుదచేయాలని వారు కోరుకుం టున్నారని, కానీ మోడి సర్కార్ అలా ఎన్నిటికీ చేయదని, భారతప్రజలపై రాళ్లురువ్విన వారికి జైలునుంచి విముక్తి ఉండదని షా అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో 370 అధికరణం రద్దుచేసిన తర్వాత మొదటి సారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. మూడువిడతలుగాజరిగే రెండో విడత ఎన్నిక ఈనెల 25న జరుగుతుంది. ఏడు జిల్లాల పరిధిలో తొలిదశ కింద 24 నియోజకవర్గాలకు ఇటీవల జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

మొత్తం 61శాతం పోలింగ్ నమోద యింది. దీనిపై అమిత్‌షా హర్షం వ్యక్తంచేసారు. తర్వాతజరిగే రెండు విడతల్లో కూడా పోలింగ్ శాతం ఇదే తీరులో నమోదవుతుందని అన్నారు. కాగా అక్టోబరు 4న లెక్కింపు పూర్తయి విజేతల ఫలితాలు వెల్లడిస్తారు.

# త్వరలో మరిన్ని తీవ్ర పరిణామాలు

## హెజ్బుల్లాకు ఇజ్రాయెల్ పిఎం హెచ్చరిక




**జెరూసలేం, సెప్టెంబరు 22:** ఇటీవలి కాలంలో హెజ్‌బొల్లాను ఊహించని రీతిలో దెబ్బకొట్టామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. ఈ సందేశాన్ని హెజ్‌బొల్లా ఇప్పటికీ అర్థకం చేసుకోకపోతే.. త్వరలో అర్థం చేసుకుంటుందన్నారు. రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుందని హెచ్చరించారు. ఉత్తర ఇజ్రాయెల్‌లో దాడులు జరుపుతున్న హెజ్‌బొల్లాపై.. నెతన్యాహు సైన్యం కూడా దీటుగా ప్రతిస్పందిస్తోంది. దక్షిణ లెబనాన్‌లో యుద్ధ విమానాలతో తీవ్ర దాడులు చేసింది. శనివారం ఒక్కరోజే 290 లక్ష్యాలపై దాడులు చేసినట్లు ఐడిఎఫ్ పేర్కొంది. ఈ క్రమంలో ఏకంగా 16 మంది అగ్రశ్రేణి కమాండర్లను హెజ్‌బొల్లా కోల్పోయింది. ఇలా ఇజ్రాయెల్–లెబనాన్ మధ్య ఆదివారం కూడా భీకర దాడులు కొనసాగాయి. మొత్తంగా ఇజ్రాయెల్ దాడుల్లో 39 మంది చనిపోగా, 3 వేల మంది గాయాలపాలైనట్లు అంచనా.

### మీడియా సంస్థకు ఇజ్రాయెల్ సైనికుల హెచ్చరిక

**టెల్‌అవీవ్ :** గాజాపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో వెస్ట్‌బ్యాంక్ రమల్లాలోని ఖతార్ బ్రాడ్‌కాస్టర్ అల్ జజీరా ఆఫీసులో ఇజ్రాయెల్ సైనికులు ఆదివారం సోదాలు చేశారు. ఒక్కసారిగా ముసుగులు ధరించిన ఇజ్రాయెల్ సైనికులు అల్ జజీరా భవనంలోకి ప్రవేశించారు. సిబ్బంది ఆఫీసులో ఉన్న కెమెరాలు తీసుకొని త్వరగా అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆదేశించారు. ఛానెల్ ఆఫీసును మూసివేయాలని అల్ జజీరా నెట్‌వర్క్ వెస్ట్ బ్యాంక్ బ్యూరో చీఫ్ వాలిద్ అల్ ఒమారీను ఆదేశించారు. ఛానెల్ ప్రసారాలను 45 రోజుల్లో పూర్తిగా నిలిపివేయాలని సైనికులు చెప్పగా.. ఆయన లైవ్‌లోనే చదివినట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఇక జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ఆరోపిస్తూ అల్ జజీరా కార్యకలాపాలను ఇజ్రాయెల్‌లో ప్రసారాలు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. మే నెలలో అల్ జజీరా.. తన కార్యా లయంగా ఉపయోగించుకుంటున్న జెరూసలేం హోటల్‌పై ఇజ్రాయెల్ దాడి చేసిన తర్వాత ఆదివారం ఈ సోదాలు జరిగినట్లు తెలుస్తోంది. బలవంతంగా 45రోజుల్లో ప్రసారాలు పూర్తిగా నిలిపివేయాలని నిషేధం విధించడాన్ని అల్ జజీరా తీవ్రంగా ఖండించింది. ఇది మానవ హక్కులు, సమాచారన్ని పొందే ప్రాథమిక హక్కును ఉల్లంఘించే నేరపూరిత చర్య అని అభివర్ణించింది. గాజా స్ట్రిప్‌లో ఇజ్రా యెల్ మీడియాపై కొనసాగిస్తున్న అణచివేత అం తర్జాతీయ, మానవతా చట్టాలకు విరుద్ధంగా ఉందని పేర్కొంది.

# క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో బైడెన్ తడబాటు



**వాషింగ్టన్, సెప్టెంబరు 22:** అమెరికా వేదికగా క్వాడ్ శిఖరాగ్ర సదస్సు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సదస్సులో భారత ప్రధాని నరేంద్రమోడీ పాల్గొన్నారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి తడబట్టారు. ఇండో–పసిఫిక్ భాగస్వామ్యానికి సంబంధించి నిర్వహించిన సమావేశంలో క్వాడ్ నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడీని పరిచయం చేసే క్రమంలో బైడెన్ తడబడ్డారు. 'నేను మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇప్పుడు ఎవరిని పరిచయం చేస్తున్నాను?' అంటూ ఒక్క క్షణం ఆగిపోయారు. తదుపరి ఎవరు? అంటూ తన సిబ్బందిని అడిగారు. ఇక, అమెరికా అధ్యక్షుడు బెడెన్ ఇప్పటికే పలుమార్లు తడబడ్డారు. అధ్యక్ష అభ్యర్థిగా బరిలో నిలిచిన సమయంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సంవాదంలో బైడెన్ తడబడ్డారు. అనంతరం నాటో కూటమి దేశా వార్షిక సదస్సు సమయంలో మరోసారి తడబడ్డారు. నాటో కూటమి సభ్యదేశాల ప్రతినిధులకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని పరిచయం చేసే సమయంలో జెలెన్‌స్కీని ఆహ్వానిస్తూ.. 'అధ్యక్షుడు పుతిన్' అని సంబోధించారు. నాటో సదస్సు తర్వాత విలేకరులతో మాట్లాడుతూ 'ఉపాధ్యక్షుడు ట్రంప్' అని పేర్కొన్నారు. దీంతో ఆయన మానసిక స్థితి సరిగా లేదంటూ సోషల్ మీడియా వేదికగా పలువురు విమర్శలు గుప్పించారు. ఈ తడబాటు కారణంగా 81 యేళ్ల వయసులో బైడెన్ మానసిక సామర్థ్యం సన్నగిల్లుతోందని, అధ్యక్ష బరిలోంచి వైదొలగాలని సొంత పార్టీ నేతలే డిమాండ్లు చేశారు. దీంతో ఆయన అధ్యక్ష అభ్యర్థిగా వైదొలిగి ఉపాధ్యక్షురాలు కమలాహారిస్‌కు మద్దతు పలికారు.

# భూటాన్ పారో ఎయిర్‌పోర్టు అత్యంత ప్రమాదకరం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** ప్రపంచంలోనే అత్యంతప్రమాదకరమైన ఎయిర్‌పోర్టుల్లో భూటాన్‌లోని పారో ఎయిర్‌పోర్టు చేరింది ఇక్కడ చుట్టూ 18వేల అడుగుల ఎత్తున హిమాలయ పర్వతాలుంటాయి. ఈ విమానాశ్రయంలో ల్యాండింగ్ పైలట్లకు పెనుసవాల్ వంటిది. ప్రపంచ వ్యాప్తంగా కేవలం 50 మంది ప ఇలట్లు మాత్రమే ఈ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ కావడానికి అర్హత పొందారు. రన్‌వేపొడవు కూడా కేవలం 7431 అడుగులు మాత్రమే. చిన్న విమానాలకు మాత్రమే ల్యాండింగ్ సాధ్యం. దీనికి రాడార్ గైడెన్స్ లేకుండా నడపడానికి తగిన శిక్షణ కూడా పొందిన పైలెట్లు అవసరం. ఒక చిన్న తప్పు కూడా విమానప్రమాదానికి కారణమవుతుంది. సాధారణగా పారో ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్‌కు అర్హత పొందిన పైలెట్లు కేటగిరి సికిందకు వస్తారు. వీరిని ఏవియేషన్ రంగంలో డేర్‌డెవిల్స్ అని పిలుస్తారు. భూటాన్‌లో 97శాతం పర్వతాలతోనే ఉంటుంది. పారో ఎయిర్‌పోర్టు సముద్రమట్టానికి 7382 అడుగుల ఎత్తున ఉంటుంది. వాతావరణ మార్పులు, గాలి సాంద్రతలో తేడాల కారణంగా మధ్యాహ్నం వేళ ఇక్కడ విమాన ప్రయాణాలను పైలెట్లు సాధ్యమైనంతవరకూ వాయిదా వేస్తారు. వర్షాకాలంలో గోల్ఫ్‌బాల్ సైజు వడగళ్లు ఇక్కడ పడుతుంటాయి. రాడార్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేయక రాత్రివేళ విమానాలుఅనుమతించరు. దీన్ని మేం ఏరియా ట్రైనింగ్‌గా వ్యవహరిస్తామని స్థానిక డ్రూక్ ఎయిర్ పైలట్ చిమి దోర్జీ వెల్లడించారు.



# అలబామాలో కాల్పులు నలుగురు మృతి

**వాషింగ్టన్, సెప్టెంబరు 22:** అమెరికాలో తుపాకీ సంస్కృతి రోజురోజుకూ పెరిగిపోతుననది. ప్రతి నిత్యం ఏదో ఒక ప్రాంతంలో కాల్పులు జరగడం అమాయక పౌరులు మృతిచెందడం గాయాలపాలు కావడమో సర్వసాధారణ అంశంగా మారింది. తాజాగా అమెరికాలో కాల్పులు చోటుచేసుకోగా నలుగురు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. అందిన వివరాల ప్రకారం అమెరికాలోని అలబామా రాష్ట్రంలో ఓబార్ వెలుపల కాల్పులు చోటుచేసుకున్నాయన్నారు. ఈ కాల్పుల్లో నలుగురు వ్యక్తులు మృతిచెందగా పలువురు తీవ్రంగా గాయపడినట్లు వెల్లడించారు. బాధితులను స్థానిక ఆసుపత్రికి తరలించామన్నారు. శనివారం రాత్రి 11గంటల సమయంలో ఈకాల్పులు జరిగినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకూ ఎవరినీ అరెస్టుచేయలేదన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇరాన్ బొగ్గు గనిలో పేలుడు.. గాల్లో కలిసిన 30 మంది ప్రాణాలు



**టెహరాన్, సెప్టెంబరు 22:** ఇరాన్‌లోని బొగ్గు గనిలో శనివారం రాత్రి జరిగిన భారీ పేలుడులో కనీసం 30 మంది మృతి చెందినట్లు సమాచారం. ఈ విషయాన్ని ఇరాన్ వార్తా సంస్థ ఐఆర్ఎన్ఎ వెల్లడించింది. తబాసలోని బొగ్గు గనిలోని మిథేన్ గ్యాస్‌లీక్ కారణంగా ఈ ప్రమా దం జరిగినట్లు చెబుతున్నారు. ఘటనాస్థలం టెహ్రాన్‌కు 540 మైళ్ల దూరంలో ఉంది. పేలుడు జరిగే సమయానికి గని సొరంగ మార్గంలో సుమారు 69 మంది కార్మికులు ఉన్నట్లు సమా చారం. వీరిలో 24 మంది శిథిలాల మధ్యలో చిక్కుకుపోగా మరో 28 మంది ప్రమాదం నుం చి సురక్షితంగా బయటపడ్డారు. వీరిలో కొందరికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఈ ఘటనపై స్పందించారు. బాధితులకు అవసరమైన సాయం తక్షణమే అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

ఇరాన్‌లో గనుల్లో భారీ ప్రమాదాలు చోటుచేసుకోవడం ఇదే తొలిసారి కాదు. 2013లో 11 మంది, 2009లో 20 మంది గనుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఇక 2017లో జరిగిన పేలుడులో ఏకంగా 42 మంది ప్రాణాలు కోల్పోయారు.

# రైల్వేట్రాక్‌పై సిలిండర్లు, కొత్త తరహా కుట్రల జోరు!



**కాన్పూర్, సెప్టెంబరు 22:** రైలుపట్టాలపై గ్యాస్ సిలిండర్‌ను అమర్చిన సంఘటన ఆదివారం యుపిలోని కాన్పూర్‌లో చోటుచేసుకుంది. ప్రేమ్‌పూర్ రైల్వేస్టేషన్‌సమీపంలో ఢిల్లీ హౌరా రైలుపై దీనిని గుర్తించారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, రైల్వేపోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలిస్తున్నారు. పట్టాలపై ప్రమాదాన్ని గుర్తించే సమయానికి లూప్‌లైన్‌లో కాన్పూర్‌నుంచి ప్రయాగ్‌రాజ్‌కు ఒక గూడ్స్‌రైలు వెళుతోంది. ఒక ఎక్స్‌ప్రెస్‌రైలుకు దారి ఇచ్చే క్రమంలో ఆపాల్సి వచ్చింది. అప్పుడు లోకోపైలట్ సిలిండర్‌ను గమనించి తక్షణమే అధికారులకు సమాచారం అందించడంతో పెనుప్రమాదం తప్పింది. మధ్యప్రదేశ్‌లోని బుర్హాన్‌పూర్‌లో రైలు పట్టాలపై పది డిటొనేటర్లను బుధవారం గుర్తించారు సగ్పట రైల్వే స్టేషన్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. జమ్ముకాశ్మీర్‌నుంచి కర్ణాటకకు ఈ మార్గంలో సైనికులను తరలిస్తున్న రైలు కింద ఇవి బయటపడ్డాయి. ఒకటిపేలడంతో పైలట్‌కు అనుమానం వచ్చి రైలును ఆపేసి అధికారులకు సమాచారం అందించారు. వారు పట్టాలపై పేలుడు పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. రైళ్లను పట్టాలు తప్పించి ప్రమాదాలకు గురిచేసే కుట్రపూరిత యత్నాలు ఇటీవలే పెరిగాయని కేంద్రం వెల్లడించింది. ఆగస్టునుంచి ఈ తరహాలో 18 ఘటనలు వెలుగులోకి వచ్చాయని రైల్వేశాఖకూడా వెల్లడించింది. కొందరు దుండగులు పట్టాలపై ఎల్పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ఇను పనరాడ్లు, సిమెంట్ ఇటు కలను పెట్టి రైలుకు ప్రమాదం తలపెట్టే దుశ్చర్యలకు పాల్పడు తున్నారని తెలిపింది. గత ఏడాది జూన్‌నుంచి ఈ తరహాలో 24 ఘటనలు జరిగాయని భారతరైల్వే నివేదిక వెల్లడించింది. అత్యధికంగా ఉత్తరప్రదేశ్, తర్వాత పంజాబ్, జార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణలో ఈకుట్రలు బయట పడ్డాయి. ట్రాక్‌పై ఉంచిన ఒక వస్తువు కారణంగా కాన్పూర్ షమీపంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్ లో 20 బోగీలు పట్టాలు తప్పాయి. అయితే ప్రాణనష్టం లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఆదివారం మరోసారి కాన్పూర్ రాజస్థాన్‌లోని అజ్మీర్‌లోను ఈ ఘట నలు జరిగాయి. ప్రయాగ్‌రాజ్‌నుంచి భివానికి వెళుతున్న కాళింది ఎక్స్‌ప్రెస్ కాన్పూర్ సమీపంలో పట్టాలపై ఉన్న గ్యాస్ సిలిండర్‌ను ఢీకొట్టింది. నాడు ట్రాక్‌పై ఏదో అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు గుర్తించిన లోకోపైలట్ వెంటనే అత్యవసరబ్రేకులు వేసాడు. అయినా కూడా రైలు సిలిండర్‌ను ఢీకొనడంతో పట్టాలకు కొంత దూరంలో ఎగిరిపడింది. అయితే రైలుకు ప్రమాదం జరగలేదు. లోకోపైలట్, రైల్వేగార్డు పోలీసులకు ఫిర్యాదులు చేసారు. పట్టాల సమీపంలో ధ్వంసమైన సిలిండర్‌తోపాటు ఒక పెట్రోలు బాటిల్, అగ్గిపెట్ట, నాలుగుగ్రాముల పేలుడుపదార్థాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అజ్మీర్ సమీపంలోని పట్టాలపై సిమెంట్ బ్లాక్స్‌ను అధికారులు గుర్తించడంతో ప్రమాదం తప్పింది. ఈ కుట్రలు ఎంతో కాలం సాగవని ఇటీవల కేంద్రమంత్రి అమిత్‌షా హెచ్చరించారు. ఇప్పటికే వీటిపై దర్యాప్తును తీవ్రం చేసామని పేర్కొన్నారు. నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

# రాష్ట్రాన్ని సంప్రదించకుండా నీటివిడుదల వల్లే వరదలు!

## ప్రధాని నరేంద్ర మోడీకి రాసిన రెండో లేఖలో పేర్కొన్న సిఎం మమత



**కోల్‌కత్తా, సెప్టెంబరు 22:** రాష్ట్రంలో సంభవించిన వరదలపై పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రధాని నరేంద్రమోడీకి రెండో లేఖ రాసారు. రాష్ట్రంలో 50 లక్షలమంది ప్రజలు వరదల బారినపడి తీవ్రంగా నష్టపోయారన్నారు. వెంటనే కేంద్రం నిధులు మంజూరుచేయాలని ఆమె ఈ లేఖలో కోరారు. తమ ప్రభుత్వ అనుమతిలేకుండా దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ రిజర్వాయర్లనుంచి నీటిని విడుదలచేయడంతో అనేక జిల్లాలు నీటమునిగాయని పేర్కొన్నారు. ప్రధానికి రాసిన తొలిలేఖపై కేంద్ర జలశక్తిమంత్రి సిఆర్‌పాటిల్ స్పందిస్తూ డివిసి రిజర్వాయర్ల నుంచి నీటి విడుదలపై ప్రతిదశలోను రాష్ట్ర అధికారులకు తగిన సమాచారంఇచ్చామని అన్నారు. దీనిపై బెనర్జీ స్పందిస్తూ డివిసి డ్యామ్‌లనుంచి నీటి విడుదల అనేది దామోదర్ వ్యాలీ రిజర్వాయర్ రెగ్యులేషన్‌కమిటీ అనుమతి సహకారంతో జరుగుతుంది. బెంగాల్‌ప్రభుత్వ ప్రతినిధులతోకూడా సంప్రదించాలి. అయితఏఊ అలా జరగలేదు. అన్ని కీలకనిర్ణయాలను కేంద్ర జలకమిషన్ ప్రతినిధులు, జలశక్తిమంత్రిత్వశాఖ కేంద్రం ఎలాంటి సంప్రదింపులు జరపకుండా ఏకపక్షంగా తీసుకున్నారనిఆరోపించారు. కొన్ని సందర్భాల్లో రాష్ట్రప్రభుత్వానికి ఎలాంటి నోటీసులు లేకుండా నీటిని విడుదలచేసారని మమత తప్పుపట్టారు. రాష్ట్ర అభిప్రాయాలను కనీసం గౌరవించలేదన్నారు. ఇక రిజార్వ యర్ల నుంచి నీటిని తొమ్మిది గంటలపాటు ఏకధాటిగా విడుదలచేయడానికి ముందు స్వల్ప వ్యవధిలో సమాచారం ఇచ్చారన్నారు. ఆ కొద్దిసేపటిలో అత్యవసర సహాయక చర్యలు తీసుకోవడం సాధ్యం కావడంలేదన్నారు.

వార్త జర్నలిజం కళాశాల

తెలుగు మీడియా రంగాన్ని కొత్తపుంతలు తొక్కించి జన బాహుళ్యంలో చెరగని ముద్ర వేసిన 'వార్త' దినపత్రిక ఎందరో సుశిక్షితులైన జర్నలిస్టులను తీర్చిదిద్దింది.

వృత్తిపట్ల ఆసక్తి
నిబద్ధత
సత్యనిష్ఠ

ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం

ఎంపిక విధానం

రాత పరీక్ష తప్పనిసరి: వర్తమాన, సమకాలీన సామాజిక, రాజకీయ, అభివృద్ధి అంశాలపై పరీక్ష రాయాల్సి ఉంటుంది.
తెలుగు-ఆంగ్లం ప్రతిని తెలుగులోకి అనువాదం చేయగలిగి ఉండాలి.
సమకాలీన వ్యవహారాలపై వ్యాసాన్ని మీ ఆన్‌లైన్ దరఖాస్తుకు జత పరచాలి. స్కాన్డ్ కాపీని పంపితే చాలు.

- తెలుగు ఆంగ్ల భాషా పరిజ్ఞానం
- వర్తమాన వ్యవహారాలపై కనీస అవగాహన,
- మీడియా రంగంపై అభిరుచి
- ప్రజాకాంక్షలకు నిలువుటద్దంగా ఉండాలన్న తపన

అభ్యర్థుల ఎంపిక సంస్థ నియమనిబంధనలకు లోబడి ఉంటుంది.

కోర్సు కాల పరిమితి: 9 నెలలు

క్షేత్రస్థాయి శిక్షణ: 3 నెలలు

ఆపై 3 నెలలు డెస్క్‌లో పని చేయాల్సి ఉంటుంది.

స్టైపెండ్: రూ 10,000

విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వారికి 'వార్త' దినపత్రికలో ఉద్యోగావకాశాన్ని కల్పిస్తుంది. ఈ తరుణంలో విశేష ప్రతిభ చూపిన వారికి ముందుగానే ఉద్యోగావకాశం దొరుకుతుంది. ఇందులో సాఫల్యత సాధించిన వారికి సంస్థ నియమనిబంధనల మేరకు జీత భత్యాలు ఉంటాయి.

పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల్లోని అన్ని 'వార్త' పత్రిక కేంద్రాలలో..

అంగీకార పత్రం: ఈ ఏడాది కాలపు శిక్షణ, ప్రొబేషన్ పీరియడ్ కాలంలో శిక్షణ పొందిన వారు మా వద్ద విధిగా కనీసం రెండు సంవత్సరాల పాటు పని చేయుటకు సిద్ధపడుతూ ఒక అంగీకార పత్రాన్ని ఇవ్వాల్సి వుంటుంది.
అర్హత: ఏదేని డిగ్రీ చదివిన వారు
వయసు: 30 సంవత్సరాలలోపు
దరఖాస్తు చేయుటకు చివరి తేదీ: 30-9-2024
ప్రవేశ పరీక్ష: 05-10-2024
కోర్స్ ప్రారంభం: 21-10-2024
శిక్షణ కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ
దరఖాస్తులను hrd@vaartha.com కి పంపాలి.

వార్త జర్నలిజం కళాశాల
వార్త కాంపౌండ్, డోర్.నం.396,
డిబిఆర్ మిల్స్ రోడ్
లోయర్ ట్యాంక్‌బండ్,
హైదరాబాద్-500086- తెలంగాణ



క్రికెట్ పోటీలు ప్రారంభించి వేదికపై ప్రసంగిస్తున్న కెనరాబ్యాంక్ విజయవాడ జనరల్ మేనేజర్ విజయలక్ష్మి

## కెనరా ప్రీమియర్‌లీగ్ 2.0 క్రీడా పోటీలు

**విజయవాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** కెనరా బ్యాంక్ ఉద్యోగుల కోసం కెనరా ప్రీమియర్ లీగ్ 2.0 క్రీడా పోటీలను నిర్వహించారు.

నాగార్జునా యూనివర్శిటీ వద్ద నేషనల్‌వైడ్ క్రికెట్ (పురు షులకు), క్రికెట్‌డాక్టర్స్ స్పోర్ట్స్ అకాడమిలోనూ, బ్యాడ్మింటన్ (మహిళలకు) పోటీలు విజయవాడ బెంజ్‌సర్కిల్ వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలను కెనరాబ్యాంక్ విజయవాడ సర్కిల్ జన రల్ మేనేజర్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ ప్రైమరీ లీగ్‌పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్రవ్యా ప్తంగా వున్న కెనరాబ్యాంక్ ఉద్యోగులు క్రికెట్‌కు ఏడు టీంలు, సుమారు105 మంది ఆటగాళ్లు, అలాగే బ్యాట్మింటన్ పోటీలో పాల్గొనేందుకు 28 మంది మెంబర్స్‌తో ఏడు టీంలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వేదిక వద్ద హెల్త్ క్యాంప్ మరి యు డాక్టర్స్ కన్సల్టేషన్ కూడా బ్యాంకు నేతృత్వంలో నిర్వహించారు.



## 26 నుంచి జుంలేషాపీర్‌వల్లి గంధోత్సవం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** ఈ నెల 26 నుంచి జుంలేపీర్‌షావలి అల్లాహ్ దర్గాలో గం ధోత్సవాలు మూడు రోజుల పాటు జరగ నున్నాయి. గంధోత్సవానికి ఏర్పాట్లును నిర్వా హకులు పూర్తిచేశారు. ఈ నెల 26 దర్గా వద్ద జెండా ప్రతిష్ట, 27న సాయంత్రం గంధో త్స వాన్ని పురవీధుల్లో మెరవణి కార్యక్రామన్ని నిర్వహిస్తారు.ఇక్కడ ఉరుసు మహోత్సవాన్ని నిర్వహించుటకు ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేసారు. ఈ కమిటిలో దాదాపు 80శాతం మంది హిందువులే. ఇక ఈ ఆలయానికి రెగ్యూలర్‌గా సినీ నటులు సుమన్, గజల్ శ్రీనివాస్,ప్రము ఖులు హాజరౌతారు. కమిటి పగ్గాలను దర్గా ముజావర్ సయ్యద్ అహ్మాద్ వారి సొదరులు పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య సంఘానికి చెందిన ఓరుగంటి నాగేశ్వరరావు, ఆర్గనైజర్స్ గా గుమళ్ళ రాజేశ్వరరావులకు అప్పగించటం ఇక్కడ మత సామరస్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు.



## మరోసారి మానవత్వం చాటుకున్న మంత్రి లోకేష్

**మంగళగిరి,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త :** రాష్ట్ర విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మరోసారి తన మానవత్వాన్ని చాటు కున్నారు.ప్రకాశం జిల్లా పుల్లల చెరువుకు చెందిన వేముల నాగరాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమా దంలో తీవ్రంగా గాయపడ్డారు.తలకు బలమైన గాయం కావడంతో కోమాలోకి వెళ్ళారు.బిసి సామాజికవర్గానికి చెందిన నాగరాజు ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే.ఏం చేయాలో పాలుపోని కుటుంబ సభ్యులు వైద్యానికి సాయం అందించి తమ కుమారుడికి ప్రాణాపాయం నుంచి తప్పించాలని ట్విట్టర్ ద్వారా మంత్రి నారా లోకేష్‌కు విన్నవించారు.వెంటనే స్పందించిన మంత్రి లోకేష్..సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.7లక్షల సాయం అందించి ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచారు.మంత్రి సాయంతో నాగరాజు ప్రాణా పాయ స్థితి నుండి బయటపడ్డాడని,కోమా నుంచి కోలుకుంటున్నాడని కుటుంబ సభ్యులు తెలి పారు.ఉదయం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో తమ కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపారు. ధైర్యంగా ఉండాలని మంత్రి భరోసా ఇచ్చారు.



## మేము తప్పుచేసుంటే భగవంతుడు శిక్షిస్తాడు

### తిరుపతిలో టిటిడి మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**తిరుపతి,సెప్టెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** హిందు పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాశస్త్యాన్ని, వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేయడంలో ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలోని టిటిడి ధర్మకర్తలమండళ్ళు ఎంతగానో కృషి చేశాయని టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి తెలిపారు. అలాంటిది భక్తుల విశ్వాసం దెబ్బతీసేలా స్వామివారి లడ్డూలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, లడ్డూ తయారీలో జం తువుల కొవ్వుతో కల్తీనెయ్యి వినియోగించామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరోపించడం బాధాకరమన్నారు. నిజంగా తాము అంతటి పాపానికి ఒడిగట్టిఉంటే ,తప్పుచేసి ఉంటే రక్తం కక్కుకుని చావాలని శ్రీవేంకటేశ్వరస్వామిని కోరుకుంటున్నానని సంచలనవ్యాఖ్యలు చేశారు. స్వామివారిమీద అబద్దాలు చెప్పి చంద్రబాబు ఘోరమైన అపచారం చేశాడని, దానికి తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని భూమన అన్నారు. గతంలో మీ ప్రభుత్వంలో అతితక్కువ ధరకే నెయ్యి సరఫరా ఎలా జరిగిందనేది నిజం కాదా అని ప్రశ్నించారు. గతంలో మీ ప్రభుత్వంలో 14సార్లు నెయ్యిట్యాంకర్లు వెనక్కుపంపింది వాస్తవం కాదా అన్నారు. టిడిపి ప్రభుత్వంలో అప్పటి ఆరోగ్యఅధికారి డాక్టర్ శర్మిష్ట నాణ్యతలేని ట్యాంకర్లు వెనక్కు పంపిస్తామని, తిరుమల ల్యాబ్‌లో మూడు టెస్టులు నిర్వహిస్తాం అని చెప్పలేదా?అని గుర్తుచేశారు. వందరోజుల పాలనలో ఇచ్చిన హామీలు విస్మరించి, మనసు కలుషితం అయ్యింది, తప్పుచేశారు..ప్రాయశ్చిత్తం చేసు కోండి చంద్రబాబూ అంటూ కరుణాకర్‌రెడ్డి సూ చించారు. మా పాలనలో ఎలాంటి ఆరోపణ లకైనా విచారణకు మేము సిద్దంఅని భూమన తెలిపారు. కాగా తిరుమలలోని ల్యాబ్‌లో దేవుని నైవేద్యప్రసాదాలు, నెయ్యి పరీక్షించడం జరు గుతుందని, ఆ తరువాతే స్వామివారికి విని యోగిస్తారని తెలిపారు.

## పూర్తి సామరనసామర్థ్యంతో హంద్రీనీవా పని చేసే విధంగా చర్యలు

### రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

### జీడిపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించిన మంత్రి

**అనంతపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో:** పూర్తి సామర్థ్యంతో హంద్రీనీవా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్ వద్దనున్న పంప్ హౌస్‌ను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాయలసీమలో ఇరిగేషన్ వ్యవస్థ అంతా నిర్వీర్యమై 20 సంవత్సరాల వెనక్కి వెళ్లిన పరిస్థితి ఉందన్నారు. దానికి ఉదాహరణగా మంద్రీనీవాని మనం చూస్తున్నామని, ఆ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 3,850 క్యూసెక్కుల నీటి సామర్థ్యంతో హంద్రీనీవా ఎత్తిపోతలకు శ్రీకారం చుట్టి, దీనికి ముచ్చుమర్రిని సమాంతరంగా నిర్మాణం చేసి రాయలసీమలో నాలుగు ఉమ్మడి జిల్లాలకు సంబంధించి హంద్రీనీవా ద్వారా తాగు, సాగునీరు అందించాలనే ఆలోచనతో పని చేశారన్నారు.

పెట్టుబడిదారులు ప్రభుత్వంతో చర్చించేందుకు

# కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తాం

### విజయవాడలో నిర్వహించిన సిఐఐ సమావేశంలో మంత్రి లోకేష్




**మంగళగిరి,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:** పెట్టుబడిదా రులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా ప్రభుత వ్వంతో చర్చించేందుకు కన్సల్టేటివ్‌ఫోరం ఏర్పాటుచేయనున్నట్లు విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విజ యవాడలోని ఓ హోటల్లో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సదరన్ రీజనల్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి పాల్గొ న్నారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల కల్పనే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు.పెట్టుబడిదారులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా ప్రభుత్వంతోనే చర్చించవచ్చు కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుపై వారం రోజుల్లో జీవో ఇవ్వడం జరగుతుంది. ప్రభుత్వాలు మారవచ్చుకానీ గవర్నెన్స్ అనేది శాశ్వతంగా ఉండాలి.ఒక ప్రభుత్వం తీసుకున్న పాలసీ నిర్ణయాలు,ఒప్పందాలను వేరే ప్రభుత్వం మార్చడం వల్ల ఇబ్బందులు వస్తాయన్నారు.

**వైకాపా నిర్ణయాల వల్ల దేశానికే చెడ్డపేరు:** గత ప్రభుత్వంలో తీసుకున్న పిపిఏల రద్దునిర్ణయం వల్ల కేవలం రాష్ట్రమే కాకుండా దేశం కూడా నష్ట పోయింది. రాబోయే రోజుల్లో అది జరగ కూడదు.రెన్యూవబుల్ ఎనర్జీలో గతంలో ఇతర దేశాల నుంచి పెట్టుబడులు పెట్టారు.వైకాపీ ప్రభు త్వం తీసుకున్న నిర్ణయం వల్ల దేశానికే చెడ్డ పేరు వచ్చింది.అది జరగకూడదని కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేస్తాం,.మేం లీడ్ చేసేందుకు సిద్దంగా ఉన్నాం.కేంద్రంతో కూడా కలసికట్టుగా చర్చించి అవసరమైతే చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు.

**20లక్షల ఉద్యోగాల కల్పనే మాలక్ష్యం :** రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. 20లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం,దానికి కావాల్సిన రాయితీలు ఇవ్వడంతోపాటు మౌలిక సౌకర్యాలు,ఎకోసిస్టమ్ ఏర్పాటుచేస్తామన్నారు. సదస్సులో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు కూడా దీనికి సానుకూలంగా స్పందించారు.గతంలో ఏపిలో పెట్టుబడులు పెట్టినవారికి రావాల్సిన రాయితీలు,వారితో పెట్టుబడులు పెట్టించేందుకు ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డులో ప్రత్యేక విభాగం ఏర్పాటుచేస్తామని వారికి హామీ ఇచ్చామని చెప్పారు.

**నూతన ఆలోచనలతో ముందుకు వెళ్తున్నాం:** రాష్ట్రాభివృద్ధిలో సిఐఐ కీలకపాత్ర పోషించాలని సమావేశంలో మంత్రి లోకేష్ కోరారు.విశాఖను ఐటి హబ్‌గా రూపొందించడంతోపాటు డేటా సెంటర్,ఏఐ యూనివర్సిటీని నెలకొల్పుతా మన్నారు. ఆయా జిల్లాల్లో ఉన్న వనరుల ఆధారంగా పరిశ్రమలను ఏర్పాటుచేస్తామన్నారు. నూతన ఆలోచనలతో ముందుకు వెళ్తున్నామని, ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండా అని పేర్కొన్నారు.ఏపిలో పెట్టుబడులు పెట్టేందుకు గల విస్తృత అవకాశాలను భారత పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులకు వివరించారు.ఎంఎస్‌ఎంఈల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామన్నారు.

# దులీప్ ట్రోఫీ విజేత ఇండియా ఏ

### రన్నర్స్‌గా ఇండియా సీ
### రిక్కీ భుయ్ అజేయ సెంచరీ
### సాయి సుదర్శన్ సెంచరి వృధా
### ముగిసిన దులీప్ ట్రోఫీ
### దులీప్‌ట్రోఫి విజేత జట్టుకు ట్రోఫి అందజేసిన ఏసిఏ కార్యదర్శి సానా సతీష్ బాబు



**అనంతపుర్ర క్లాక్‌టవర్,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:** దులీప్ ట్రోఫీని ఇండియా ఏ జట్టు కైవసం చేసు కుంది.టోర్నిలో ఇండియా ఏ జట్టు 12 పా యింట్లతో అగ్రస్థానంలో నిలచి టోర్ని విన్నర్స్‌గా నిలచింది.9 పాయింట్లతో ఇండియా సి జట్టు రన్నర్స్‌గా నిలచింది.అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో చివరి రౌండ్ పోటీలు ఆదివారం ముగిసాయి.ఇండియా ఏ జట్టు 132 పరుగులతో ఇండియా సీ జట్టు పై,ఇండియా డీ జట్టు 257 పరుగుల భారీ తేడాతో ఇండియా బీ జట్టుపై విజయం సాధించాయి.ఇండియా బీ తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా డీ బ్యాట్స్‌మెన్ ఆజేయ శతకం చేసిన రిక్కీ భుయ్ 56,119,అర్థ సెంచరీ,సెంచరీ చేసి ప్లేయర్ అప్ ద మ్యాచ్‌గా నిలచారు.ఇండియా ఏ తో జరిగిన మ్యాచ్‌లో సీ జట్టు క్రీడాకారుడు సాయి సుదర్శన్ సెంచరి సాధించాడు.ఇండియా సీ తో జరిగిన మ్యాచ్‌లో ఏ జట్టు క్రీడాకిరుడు శాశ్వత్ రావత్ 124,53 సెంచరి,అర్థ సెంచరీ సాధించి ప్లేయర్ అప్ ద మ్యాచ్‌గా నిలచారు.ఇండియా సీ జట్టు క్రీడాకా రుడు అన్షుల్ కాంబోజ్ ప్లేయర్ అప్ ద సీరిస్‌గా (16,వికెట్లు,41 పరుగులు) నిలిచాడు. టోర్ని విజేత ఇండియా ఏ జట్టుకు ఏసీఏ కార్య దర్శి సానా సతిస్ బాబు విన్నర్స్ కప్‌ను అందజేశారు. రన్నర్స్‌కు మంత్రి పయ్యావుల కేశవ్ కప్‌ను అం దజేశారు,స్త్రైకర్ ఆప్ ద సిరిస్‌కు మంత్రి పయ్యా వుల కేశవ్,ప్లేయర్ ఆప్ ద మ్యాచ్‌కు సంభందించి ఏ గ్రౌండ్‌లో ఆర్డీటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్,బి గ్రౌండ్‌లో ఏసీఏ అతిథి ఆర్.వి.ఎస్. కె.రంగారావ్,క్రీడాకారులకు చెక్‌లను అందజేశారు.

**రిక్కీ భుయ్ అజేయ శతకం ఇండియా డీ భారీ విజయం:** ఇండియా బీ తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా డీ జట్టు భారి విజయం సాధిం చింది.ఓవర్‌నైట్ స్కోర్ 244/5తో ప్రారంభించిన ఇండియా డీ జట్టు 305 పరుగులకు అలౌట్ అయ్యింది.తెలుగు తేజం రిక్కీ భుయ్ అజేయ శతకం సాధించాడు.టోర్నిలో రిక్కీ భుయ్ రెండవ సెంచరీ ఇది.124 బంతులు ఎదురుక్కోని రిక్కీ భుయ్ 15 ఫోర్లు,3 సిక్సర్ల సహాయంతో 119 పరుగులతో అజేయంగా నిలిచాడు.దీంలో ఇండియా డీ జట్టు మొదటి ఇన్నింగ్స్ అధిక్యాన్ని కలుపుకోని ఇండియా బీ జట్టు ముందు 373 లక్ష్యాన్ని ఉంచింది.

**అర్షదీప్,థాకరే దాటికి బీ జట్టు 115 పరుగులకు అలౌట్:** 373 భారి పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన ఇండియా బీ జట్టు,ఇండియా డీ జట్టు బౌలర్లు అర్షదిప్ సింగ్,అదిత్య థాకరే దాటికి విలవిలలాడింది.వీరిద్దకు నిప్పులు చెరిగె బౌలింగ్ తో బీ జట్టు పై విరుచుకు పడ్డారు.అర్షదీప్ సింగ్ 11.2 ఓవర్లలో 40 పరుగులు ఇచ్చి 6 వికెట్లు, అదిత్య థాకరే 11 ఓవర్లలో 59 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగోట్టారు.దీంతో ఇండియా బీ జట్టు 22.2 ఓవర్లలో కువలం 115 పరుగులకు అలౌట్ అయ్యింది.ఇండియా డీ జట్టు 257 భారి పరు గుల తేడాతో బీ జట్టుపై గెలుపోందింది.

**సాయి సుదర్శన్ సెంచరి వృధా ఇండియా ఏ జట్టు విజయం:** ఇండియా ఏ తో జరిగిన మ్యాచ్‌లో సీ జట్టు క్రీడాకారులు సాయి సుదర్శన్ సెంచరీ వృధా అయింది.ఓవర్‌నైట్ స్కోర్ 270/6తో ప్రారంభించిన ఇండియా ఏ జట్టు మరో 16 పరుగులు జోడించి డిక్లేర్డ్ చేసింది.దీంలో ఇం డియా సీ జట్టు ముందు 350 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది.భారి పరుగుల ఛేధనలో ఇండియా ఏ జట్టు బౌలర్ల దాటికి సీ జట్టు క్రీడాకారులు నిల వలేకపోయారు.81.5 ఓవర్లలో 217 పరుగులకు అలౌట్ అయ్యింది ఇండియా సీ జట్టు.అ జట్టులో సాయి సుదర్శన్ ఒంటరీ పోరాటం చేశాడు.206 బంతుల్లో 11 ఫోర్ల సహాయంతో సాయి సుదర్శన్ 111 పరుగులు చేశాడు.కోప్టెన్ రుతురాజ్ గైక్వార్డ్ 44(5ఫోర్లు), వైశాక్ 17,ఇషాన్ కిషాన్ 17 మి నహ మిగవారు రెండకెల స్కోర్ కూడా దాటలేక పోయారు. ఇండియాఏ జట్టు బౌలర్లు ప్రసిద్ధ క్రిష్ణ 3,తనుష్‌కోటియన్ 3,అఖిబ్ ఖాన్,శ్యామ్స్ ములానీ 2వికెట్లు తీసుకున్నారు.దీంతో ఇండియా ఏజట్టు132పరుగులతో విజయం సాధించింది.

# పోరాట యోధుడు సీతారాం ఏచూరి: మంత్రి పార్ధసారధి


సీపీఎం దివంగత నేత సీతారాం ఏచూరికి నివాళిని అర్పిస్తున్న మంత్రి కొలసు పార్దసారధితో సహా మాజీ మంత్రి అంబటి,ఎంపీ బేబీ,సీపీఎం నేతలు బివి రాఘువులు,వి.శ్రీనివాసరావు,సీపీఐ నేత కె.రామకృష్ణ తదితరులు

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదివారం విజయవాడలోని మాకినేని బసవపు న్నయ్య విజ్ఞాన కేంద్రం లో సీపీఎం దివంగత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమాచారం పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి హాజరై సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మాజీ మంత్రులు వడ్డే శోభనాద్రీశ్వరరావు అంబటి రాంబాబు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘ వులు, పార్లమెంటు సభ్యులు ఎంఏ బేబీ,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ,పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల,సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.సభలో కాంగ్రెస్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సీతారం ఏచూరి దశాబ్దాల పాటు కమ్యూనిస్టు పార్టీ సిద్దాంతాల వ్యాప్తికి చేసిన పోరాటం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు చేసిన కృషిని ఈ సందర్బంగా మంత్రి పార్దసారధితో సహా అన్ని పార్టీల నేతలు గుర్తుచేసుకున్నారు. సంస్మరణ సభలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ దేశం ఓ గొప్ప వ్యక్తిని కోల్పోవడంబాదాకరమని తాడిత పీడిత ప్రజల బాగుకోసం సీతారం ఏచూరి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయనతో నేరుగా అనుబంధం లేకపోయినా ఆయన గొప్ప తనం గురించి చాలా విన్నానని తెలిపారు. ఇంతి గొప్పవ్యక్తి అయిన సీతారం ఏచూరి తెలుగువారు కావడం మనందరికి గర్వకారణమన్నారు. .జేఎన్ యూలో విద్యార్థి సంఘ నేతగా పనిచేయడంతో పాటు కమ్యూనిజం బలోపేతానికి ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు పోరాటం చేశారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఆయన చూపిన తెగువను గుర్తుచేసుకోవాల్సినఅవసరముందన్నారు. ఆయన ఎక్కడ ఉన్నప్పటకి తెలుగుజాతి తెలుగు నేలకు ఆత్మబంధువుగా ఉన్నారనిర రాష్ట్ర అభివృద్ధి కృషిచేశారన్నారు.

రాష్ట్ర విభజన అనివార్యమైన తర్వాత కూడా పార్లమెంట్‌నలో లేదా అవకాశం వచ్చిన ప్రతిచోటా తెలుగు రాష్ట్రాలు కలిసి ఉం డాల్సిన వాటి గురించి తన గళాన్ని బలంగా విని పించారన్నారు. అత్యంత పెద్దదైన భారత దేశానికి జమిలి ఎన్నికల విధానంపై ఈ సభలో సీపీఎం పోలిట్ బ్యూరో నేత రాఘవులు మాట్లాడారు. ఇటువంటి స్వార్ధపూరిత ప్రధాని మోడీ ఆలో చనలను,పెట్టుబడిదారీ,స్వార్ధ రాజకీ యాలను సీతారాం ఏచూరి ఖండించారన్నారు. అధ్యక్షత తరహా పాలన కోసమే, ఒకే దేశం ఒకే ఎన్నిక అనే వాదనన్నారు.ప్రజాస్వామ్య రక్షణ కోసం సీతారాం ఏచూరి పోరాడారు.

ఇటువంటి సమయంలో ఆయన మరణం విచారకరమన్నారు. టీటీడీలో లడ్డూ కల్తీ వ్యవహారంపై విచారణతో పాటు మొత్తం అక్కడి పాలనా వ్యవస్థ ప్రక్షాళన జరగాలన్నారు.

# 50 లక్షల విలువైన 400 మొబైల్ ఫోన్‌ల రికవరీ : విజయవాడ సిపి

### కమాండ్ కంట్రోల్ రూంలను పరిశీలించిన సిపి

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 22,ప్రభాతవార్త:** ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్వి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు మొబైల్ ఫోన్ రికవరీ డ్రైవ్‌లో భాగంగా రికవరీ చేసిన సుమారు రూ.50 లక్షల విలువైన 400 సెల్‌ఫోన్లను ఆదివారం కమాండ్ కంట్రోల్ రూంలో పోలీస్ కమీషనర్ రాజశేఖర బాబు తన చేతుల మీదుగా ఫిర్యాదుదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తమిళనాడు,తెలంగాణ,కేరళ ఇతర రాష్ట్రాల నుండి ఈ సెల్‌ఫోన్‌లను రికవరీ చేశామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 18వేల మందికి సైబర్ సిటిజన్ యాప్ ద్వారా అవగాహన కల్పించామన్నారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ చాట్‌బాట్ పోర్టర్ల ద్వారా ప్రజల వద్ద నుండి దొంగిలించబడిన,పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరుగతోం దన్నారు. ఫిర్యాదుదారుడు తమ మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నప్పుడు,పోలీసులకు ఫిర్యాదు చేస్తే, పోలీసులు ఐఎంఇఐ నెంబర్లు,అడ్రస్ ప్రూఫ్‌లను సిఇఐఆర్ పోర్టల్‌లో నమోదు చేస్తారని తెలిపారు. అనంతరం ఫిర్యాదుదారులకు ఒక ఎకనాలెడ్జ్ మెంట్ నెంబరును ఇస్తారని, టెలికం సర్వీస్ ప్రొవైడర్ వారు ఈ ఇఎంఐఇ నెంబర్లను బ్లాక్ చేసి ప్రస్తుతం ఆ ఫోన్‌ను ఎవరు వాడుతున్నారో వారి వివరాలను పోలీసులకు అందిస్తారని తెలిపారు. ఇలా రికవరీ అయిన మొబైల్ ఫోన్లను తిరిగి ఐఎంఇఐ నెంబర్‌ను అన్‌బ్లాక్ చేసి ఫిర్యాదు దారులకు అందచేస్తారని పేర్కొన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అద్భుతమైన టెక్నాలజీని తయారుచేసారని, ఛాట్‌బాట్ ద్వారా కొన్ని ఫోన్లను రికవరీ చేయడం జరిగిందన్నారు. సైబర్ క్రైం సిటిజన్ యాప్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అనేక కార్యక్రమాలను చేపట్టామని, ఇప్పటి వరకు 18వేల మంది వరకు సైబర్ సిటిజన్ యాప్ ద్వారా అవగాహన కల్పించామని, మరో రెండు,మూడు నెలల్లో నాలుగు లక్షల మంది సైబర్ సిటిజన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.క్యూ ఆర్ కోడ్ ద్వారా ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవచ్చని అందరూ ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోమన్నారు. 1930ని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలన్నారు పోలీసు వేషధారణలో కాల్ చేసి కొంతమంది పోలీసులమని బెదిరిస్తూ మీ ఫోన్‌ను హ్యాక్ చేసి డబ్బులు కాజేస్తారని,అలాంటి వాటిని నమ్మవద్దని,ఒకరు అలాగే 1.7 కోట్ల నగదును పోగొట్టుకున్నారన్నారు. 1930కి కాల్ చేస్తే ఆయా అకౌంట్‌లను ఫ్రీజ్ చేయడం జరుగుతుందన్నారు. మీరు వెళ్ళి మరో 10 మందికి సైబర్ సిటిజన్ యాప్‌పై అవగాహన కల్పించాలని,బీ సైబర్ సిటిజన్ క్యాంపెన్ నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కాలంలో మొబైల్ మన జీవితంలో చాలా ముఖ్యమని,మొబైల్ రికవరీ మీకు స్వాంతన కల్గిస్తుందన్నారు. ఇప్పటి వరకు ఎన్టీఆర్ జిల్లా సైబర్ క్రైం పోలీసులు 1785 సెల్ ఫోన్లను



ఫోన్‌ను భాధితునికి అందిస్తున్న సిపి రాజశేఖరబాబు

రికవరీ చేసి ప్రజలకు అందచేశారన్నారు. కాబట్టి ప్రజలు సిఇఐఆర్,ఛాట్‌బాట్ పోర్టల్ల సేవలను వినియో గించుకొని తాము పోగొట్టు కున్న మొబైల్ ఫోన్లను తిరిగి పొందాలన్నారు. అనంతరం ఆయన కంట్రోల్ రూం, కమాండ్ కంట్రోల్ రూంలను పరిశీలించారు. సిపి కెమేరాల పని తీరును,ట్రాఫిక్ కంజెక్షన్ కోసం ఏర్పాటు చేసే ప్రత్యేకమైన సిసి కెమేరాలను పరిశీలించి,దీనిపై ఏ విధంగా చర్యలు తీసుకుంటే ప్రయాణీకులు తక్కువ టైంలో గమ్యాలకు చేరుకుంటారనే విషయమై అధికారులకు తగు సూచనలిచ్చారు. డయల్ 100,112 కాల్స్‌లకు త్వరితగతిన స్పందించి అతి తక్కువ సమయంలో కాల్స్ చేసిన వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసు కుంటూ న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో డిసిపి గౌతమి పాలి,ఏడిసిపి జి.రామకృష్ణ, ఎం.రాజా రావు,సైబర్ క్రైం అధికారులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
7 23 సెప్టెంబర్ 2024 సోమవారం

# ఎస్ బి ఐ,మెప్మా ఆధ్వర్యంలో పీ.ఎం స్వనిధి రుణ మేళ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 22(ప్రభాతవార్త):** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) మిషన్ డైరెక్టర్ యన్.తేజ్ భరత్,జిల్లా కలెక్టర్ షగిలి షన్మోహన్ ఆదేశాలతో తేది. ఆదివారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్రాంచ్ ల నందు పి ఎం స్వనిధి రుణమేళ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో స్వనిధి కి సంబందించిన లబ్ధిదారులు పాల్గొని ఋణమేల ను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమం లో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ప్రియంవద, ఎస్ బి ఐ ఆర్ ఎం దహెరి , ప్రసాద్ ,సిటీ మిషన్ మేనేజర్ డి. వెంకటరాజు మెప్మా కమ్యునిటీ ఆర్గనైజర్ లు ,ఆర్పీలు లు , ఎస్ బి ఐ సిబ్బంది పాల్గొన్నారు.

# కోనసీమ కొబ్బరి రైతులకు పండగే.. పండగ

ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలలో కొబ్బరి మార్కెట్ కోనసీమ జిల్లాలోని అంబాజీపేట మార్కెట్ కు పెట్టింది పేరు. కొబ్బరి పండించే దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు,కేరళ,కర్ణాటక లకు ఇక్కడ కొబ్బరి మార్కెట్ పోటీనిస్తుంది. కొబ్బరి ఉత్పత్తిలో దేశంలో నాలుగో స్థానాన్ని,ఉత్పాదకతలో తొలి స్థానాన్ని ఏపీ ఆక్రమించింది. రాష్ట్రంలో లక్ష హెక్టార్లలో కొబ్బరి పంట విస్తరించి ఉంటే సగభాగం కోనసీమలోనే విస్తరించి ఉంది. అయితే ప్రస్తుత కొబ్బరి మార్కెట్లో గతంలో ఎన్నడూ చూడని విధంగా అన్ని రకాల కొబ్బరి ఉత్పత్తుల ధరలు భారీ స్థాయిలో పెరిగాయి

- భారీ స్థాయిలో పెరిగిన కొబ్బరి ధరలు..
- ఇతర రాష్ట్రాలకు జోరుగా ఎగమతులు..
- రైతులను డీలా పరుస్తున్న కొబ్బరి దిగుబడులు..

**అంబాజీపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త..** . ఐదేళ్ల క్రితం ఈ ధర ప్రస్తుత ధర పలికిందని కొబ్బరి రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కొబ్బరి ధర క్వింటాలకు రూ. 10 వేల నుండి రూ.12 వేలకు పెరిగింది. పొరుగున ఉన్న తమిళనాడులో క్వింటాలకు కొబ్బరి ధర రూ. 14 వేలు, కర్ణాటకలో రూ. 16 వేలు పలుకుతోంది. అలాగే పచ్చి కొబ్బరికాయలు వెయ్యింటికి ప్రస్తుత మార్కెట్లో రూ.16,500 నుండి రూ 17 వేల వరకు ధర పలుకుతుంది.ఇదే వెయ్యి పచ్చి కొబ్బరికాయల ధర నెల రోజుల క్రితం రూ.9 వేల నుండి రూ.10 వేల వరకు పలికాయి. అలాగే కురిడి కొబ్బరికాయలు వెయ్యింటికి గండేరా రకం రూ. 16,500లు, గటగట రకం రూ. 13,500 నిలకడగా ఉంది.

**పొరుగు రాష్ట్రాలకు ఎగుమతుల జోరు :**


దేశవ్యాప్తంగా కొబ్బరికాయలకు డిమాండ్ రావడంతో కోనసీమ నుండి మహారాష్ట్ర,రాజస్థాన్, మధ్యప్రదేశ్,ఒడిస్సా, ఛత్తీస్గడ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు ఎగుమతులు ఊపందుకున్నాయి. రానున్న దసరా,దీపావళి పండుగల నేపద్యంలో కొబ్బరికాయలకు గిరాకీ పెరిగింది. దీంతో ఆయా రాష్ట్రాలకు జోరుగా ఎగుమతులు

2లో



# విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలి.

-ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల




**జగ్గంపేట/గండేపల్లి సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):** జగ్గంపేట విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడాన్ని ఆపాలని విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగ్గంపేట శివారు, రంగవల్లి నగర్ లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏపీఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రానికి గుండె లాంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రైవేటీకరణ ఆపాలని 1315 రోజులుగా విశాఖ నగరంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజలు, ప్రజా సంఘాలు, కార్మికులు పోరాడుతున్నా ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెడుతున్నారన్నారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకుని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి,కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు అంజిబాబు, దేవి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య ప్రొఫెసర్ రామ వసంతకు డాక్టరేట్



**గండేపల్లి సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఎ రామ వసంత వెల్లూరు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, చెన్నై విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ప్రొ. సూసన్ యాలియస్ నేతృత్వంలో "ఇన్వెస్టిగేషన్ అఫ్ ప్రోగ్నస్టిక్ పవర్ అఫ్ టెంపోరల్లి స్టేబుల్ రేడియోమిక్ ఫీచర్స్ ఫర్ సర్వైవల్ ఎనాలిసిస్ యూసింగ్ ఆర్ డబ్ల్యూ- ఎసంబల్ సెగ్మెంటేషన్ ఇన్ లంగ్ ఆడేనొకసినోమా" అనే అంశం పై ఆమె సమర్పించిన థిసిస్ కు ఈ డాక్టరేట్ పొందారని తెలిపారు.ఈ సందర్బంగా ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషా రెడ్డి,క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రమేష్, డీన్ వై కృష్ణ శ్రీనివాస సుబ్బారావు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. ఆర్.వి.వి.కృష్ణ, వివిధ విభాగాధిపతులు, వివిధ విభాగాల డీన్స్, ప్రొఫెసర్లు తదితరులు వసంత ని అభినందించారు.

# సంక్షేమం,అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## -ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట/గండేపల్లి సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):** సంక్షేమం,అభివృద్ధే తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం లక్ష్యమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.కూటమి ప్రభుత్వం వందరోజులు పూర్తయిన సందర్భంగా జగ్గంపేట మండలం మల్లిసాలలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు.గ్రామ సర్పంచ్ సర్వసిద్ధి నూకరత్నం లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ అవరోధాలను అవకాశాలుగా మార్చుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వంద రోజుల పాలన దిగ్విజయంగా జరిగిందని అన్నారు.ఆర్థిక కష్టాలను అధిగమించి ఒకటవ తారీఖునే పెన్షన్,ఉద్యోగులను జీతాలు ఇచ్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు.వంద రోజుల్లోనే ప్రజల మనసులు గెలుచుకున్న కూటమి ప్రభుత్వం వచ్చే అయిదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం పోటాపోటీగా చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల నుంచి ఇళ్ల స్థలాలు, డ్రైనేజీలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, కొండ పోడు పట్టాలు, హౌసింగ్ లోన్స్ వంటి సమస్యలు తెలియజేయడంతో వాటన్నిటిని పరిష్కరించుకుంటూ వెళ్తామని ముఖ్యంగా మంచినీళ్లు చెరువు శుభ్రం చేసి వాడుకులోకి తీసుకొస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, అత్తులూరి నాగబాబు, మారిశెట్టి భద్రం, పైడిపాల సూరిబాబు, ఎంపీటీసీ కానవరెడ్డి సూర్య కుమారి రామకృష్ణ, రేఖ బుల్లి రాజు, ముంద్రు ఎర్రబాబు, ఎమ్మార్వో, ఎండిఓ, ఏపీఓ, మండలంలోని సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ దురుద్దేశంతోనే తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి : మాజీ మంత్రి తోట నరసింహం



**కిర్లంపూడి/గండేపల్లి సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)** ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ దురుద్దేశం తోనే తిరుమల లడ్డు అపవిత్రం జగన్ ప్రభుత్వంలో చేసారని ఆరోపిస్తున్నారని జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ మాజీ మంత్రి తోట నరసింహం అన్నారు.కిర్లంపూడి మండలం వీరవరం ఆయన స్వగృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ రాజకీయ స్వార్థంతోనే పచ్చి అబద్దాలు వల్లిస్తూ శ్రీవారికి మహా అపచారం జరిగింది అని ప్రచారం చేస్తూ భక్తులు మనోభావాలతో చెలగాటం ఆడుతున్నారని స్వామివారి ముడుసరుకులు ల్యాబ్ టెస్ట్ కు వెళ్లి అనుమతులు వచ్చిన తర్వాతే అవి వాడతారన్నారు.జూన్ 12 న ల్యాబ్ టెస్ట్ కి పంపితే 23న రిపోర్ట్ బాగానే ఉందని వచ్చిందన్నారు.వైసిపి ప్రభుత్వంపై వరదలు తుఫాన్ వచ్చినా జగన్ ప్రభుత్వం వల్లే సంభవించాయని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు.ప్రకృతి వైపరీత్యాలు కూడా జగన్ వల్లే వస్తున్నాయని చెప్పడం,హీరోయిన్ ని తీసుకొచ్చి పోలీసులు పైన వైసిపి నాయకులు పైన ఆరోపణలు చేశారన్నారు.ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం చేపట్టారని ఇది మంచి ప్రభుత్వం ఎలా అవుతుందని ఆయన విమర్శించారు. తల్లికి వందనం, మహిళలకు ఖాతాలో డబ్బులు జమ చేయలేదన్నారు. వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి గంటకు పైగా దీనిపై వివరణ ఇచ్చారన్నారు.సిబిఐ, సుప్రీంకోర్టు జడ్జిలతో విచారణ చేయించాలని కోరారన్నారు.వైసిపి తరపున హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగిందన్నారు.పవన్ కళ్యాణ్ 11ఉ రోజులపాటు దీక్ష చేపట్టడం విడ్డూరంగా ఉందని నరసింహం అన్నారు.ఈ సమావేశంలో తోట రాంజీ,చలగళ్ళు దొరబాబు, మద్దిపట్ల రామకృష్ణ చౌదరి, రావుల గణేష్,తోట అయన్న,రామకుర్తి శ్రీ రామచంద్ర మూర్తి,బేరి బాబ్జి,రాజా తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ కొబ్బరి రైతులకు పండగే పండగ...

(మొదటి పేజీ నుంచి)

జరుగుచున్నాయి. దసరాకు సంబంధించి ఐదు రోజుల క్రితం నుంచి కొబ్బరి ఉత్పత్తుల ఎగుమతులు ఆయా రాష్ట్రాలకు జరుగుతున్నాయి. కొబ్బరికాయలకు ఉన్న డిమాండ్ ను బట్టి ఆయా రాష్ట్రాల వ్యాపారులు అంబాజీపేటలోని కొబ్బరి వర్తకులకు ముందస్తుగానే ఆర్డర్లు ఇచ్చారు.

**ఢీలా పరుస్తున్న కొబ్బరి దిగబడులు :**

తమిళనాడు రాష్ట్రంలో కొబ్బరి దిగబడులు ఈ ఏడాది దారుణంగా పడిపోవడంతో ఆ ప్రభావం కోనసీమ కొబ్బరి మార్కెట్ పై పడింది. దిగుబడిలో నిరాశ పరుస్తున్నా... ధర మాత్రం ఇక్కడి కొబ్బరి రైతులకు ఊరటనిస్తుంది ధర బాగుంది కాబట్టి దిగబడులు కూడా ఆశాజనకంగా ఉంటే కోనసీమ కొబ్బరి రైతులు మరింత ఆర్థిక అభివృద్ధి సాధించే వారిని చెప్పవచ్చు.

## యువ గణపతి స్వామిని దర్శించుకున్న ఎంపీ హరీష్ మాధూర్..



**అంబాజీపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త..**

గణపతి నవరాత్రుల మహోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో అన్న సమారాధనలు, గణేష్ నిమజ్జనాలు, లడ్డూ వేలం పాటలు ఆదివారం జరిగాయి. మాచవరం పంచాయతీ కార్యాలయ సమీపంలో ఉన్న శ్రీ యువ గణపతి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ యువ గణపతి స్వామివారిని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ హరీష్ మాధుర్ ను ఘనంగా సత్కరించారు.అలాగే స్వామివారి లడ్డూను వేలం నిర్వహించారు. అంబాజీపేటకు చెందిన కాసు వెంకట నాగ భద్రం,గౌరీ మహాలక్ష్మి కుమారులు వెంకట నాగేంద్ర, వెంకట ఫణీంద్రలు రూ.63,500 లకు వేలంపాటలో దక్కించుకున్నారు. అనంతరం యువ గణపతి స్వామివారిని పురవీధుల్లో వైభవంగా ఊరేగించి, స్వామివారి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు,చిన్నారులచే నిర్వహించిన కోలాటం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు టిడిపి,జనసేన,బిజెపి,వైసిపి నాయకులు పాల్గొన్నారు. చిరతపూడి శివారు కడలివారిపాలెంలో వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయ వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం స్వామివారి లడ్డును వేలం నిర్వహించి, స్వామివారిని పురవీధుల్లో ఊరేగించి,నిమజ్జనం చేశారు

## తిరుపతి లడ్డూ అపవిత్రం చేసిన దోషులను శిక్షించాలి




**మామిడికుదురు.సెప్టెంబర్ 22 ప్రభాతవార్త.**

తిరుపతి లడ్డు అపవిత్రం చేసిన దోషులను శిక్షించాలని కోరుతూ విశ్వ హిందూ పరిషత్,స్థానిక ప్రఖండ అధ్యక్షుడు కూనపురెడ్డి రాము ఆధ్వర్యంలో మామిడికుదురులో శనివారం రాత్రి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బేనర్ ను చేతపట్టి గ్రామ పురవీధుల్లో దోషులను శిక్షించాలని నినాదాలు చేస్తూ తిరిగారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కిరెడ్డి సుబ్రహ్మణ్యం,మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, ప్రఖండ ఉపాధ్యక్షుడు పెచ్చెట్టి విజయభాస్కరరావు,సంఘటన కార్యదర్శి వాసర్ల శ్రీనివాస్,పెమ్మి ఆనందరావు, వరద శేషు,అనిశెట్టి వీరవెంకట సత్యనారాయణ,కడలి శ్రీనివాస్,యక్కల దేవర బాబు రావు,నైనాల దొర అప్పన సత్తిబాబు,గొల్ల సుబ్రహ్మణ్యం అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## బేతాళ స్వామి వాహన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించుకుందాం..



**అంబాజీపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త..**

దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని అంబాజీపేటలో నిర్వహించే శ్రీ విజయ భేతాళ స్వామివారి వాహన మహోత్సవాన్ని అక్టోబర్ 16 న వైభవంగా నిర్వహించుకుందామని అంబాజీపేట,మాచవరం శ్రీ శెట్టిబలిజ అభ్యుదయ సంక్షేమ సంఘ అధ్యక్షులు దొమ్మేటి వెంకట రామారావు, ఉత్సవ కమిటీ చైర్మన్ శీలం సత్య అర్జున మోహనరావులు సంఘ సభ్యులకు తెలిపారు. అంబాజీపేట పెద్ద వీధి శివారులో ఉన్న సంఘ కళ్యాణ మండపం భవనంలో 13 పాలాల సంఘ సమావేశం కార్యదర్శి మట్టపర్తి రాము అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ వచ్చే నెల 3వ తేదీన బేతాళ స్వామి వారి కళశ స్థాపన జరుగుతుందన్నారు. ఉదయం 7 గంటలకు మాచవరం రామ్ ఘాట్ కౌశిక నుండి శ్రీ విజయభేళ స్వామి కలశను మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకునిన స్థానిక పెద్ద వీధిలో ఉన్న బేతాళ స్వామి ఆలయం వద్ద స్థాపన చేస్తామన్నారు. కలశ స్థాపనకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శాంతియుత వాతావరణంలో విజయవంతం చేయాలని కోరారు.అలాగే అక్టోబర్ 16న వాహన మహోత్సవం,తీర్థం నిర్వహించనున్నామని తెలిపారు.ఈ సమావేశంలో ఉపాధ్యాక్షుడు దొమ్మేటి శ్యామ్, విత్తనాల ఇంద్రశేఖర్, దొమ్మేటి సత్యమోహన్, మట్టపర్తి సోమేశ్వరరావు, బొంతు పెదబాబు,గుత్తుల పండు,మట్టపర్తి సత్యనారాయణ,దొమ్మేటి సాయికృష్ణ,పితాని త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయనిధికి దీప్తి రూ. 50 వేలు సాయం



**మామిడికుదురు.సెప్టెంబర్ 22 ప్రభాతవార్త.**

విజయవాడ వరద బాధితుల సహాయం కోసం మామిడికుదురు, నగరం దీప్తి విద్యా సంస్థలు రూ. 50 వేలు సాయాన్ని అందజేశారు. ముఖ్య మంత్రి సహాయనిధికి రూ. 40 వేలు చెక్కుని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ కు ఆదివారం దీప్తి చైర్మన్ డి.వి.వి.సత్యనారాయణ, సాయి దీప్తి ప్రిన్సిపాల్ జక్కంపూడి శివప్రసాద్ అందజేశారు. అలాగే ఇటీవల పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ద్వారా రూ. 10 వేలు విలువ చేసే బియ్యాన్ని కూడా అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీప్తి, సాయి దీప్తి పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు యక్కలదేవర నాగన్నబాబు, గుబ్బల మౌనిక, జక్కంపూడి బాబి, గుండుబోగుల పెదకాపు, పినిశెట్టి బుజ్జి తదితరులు ఉన్నారు.

## పెద్దాపురం డిఎస్పి గా శ్రీహరి రాజు



**గండేపల్లి సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):**

పెద్దాపురం డిఎస్.పి గా శ్రీహరి రాజు ఆదివారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా జగ్గంపేట సిఐ ఎస్ లక్ష్మణరావు,గండేపల్లి ఎస్ఐ యు వి శివ నాగబాబు మర్యాదపూర్వకంగా డిఎస్ పి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## యానాం రోమన్ క్యాథలిక్ చర్చి ఫాదర్ మరియదాసుకు డాక్టరేట్

**యానాం సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** యానాం నియోజకవర్గం యానాం ప్రఖ్యాతిగాంచిన రోమన్ క్యాథలిక్ చర్చి ఫాదర్ పాలమరిశెట్టి మరియదాసుకు ఆంధ్రాయూని వర్శిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ సందర్భంగా ఆయన 'విపత్తుల నిర్వహణ ప్రాణ, ఆస్థి నష్ట నివారణకు తోడ్పడిన అంశాలు' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ను అందుకు న్నారు. ఆంధ్రాయూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ పేటేటి ప్రేమానందం తన పరిశోధనకు గైడ్ గా వ్యవహరించారని అనంతరం తన పరిశోధనా పత్రంను ఆంధ్రాయూనివర్శిటీకి సమర్పించగా యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ విభాగం అధిపతి ఎ నరసింహారావు చేతుల మీదుగా డాక్టరేట్ పత్రాన్ని స్వీకరించానని తెలిపారు. విపత్తుల సమయంలో తక్షణం ముందస్తు సంసిద్ధత- నష్టనివారణ చర్యలు ఏవిధంగా జరుగుతుందో పరిశోధనలో తేలిందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

## హిందూ దేవస్థాన వ్యవస్థలో సమూల మార్పులు చేయాలి

ఆంధ్రప్రదేశ్ లో ధార్మిక మండలి ఏర్పాటు చేయాలి

ప్రగతి భారతం ట్రస్ట్ చైర్మన్ తమనంపూడి రామకృష్ణారెడ్డి



**రావులపాలెం, సెప్టెంబరు 22 (ప్రభాతవార్త) :**

తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు పదార్థాలు కలిసిన నెయ్యి వాడుతున్నారన్న వార్త యావత్ హిందూ సమాజాన్ని కలవరపెడుతోందని, ఈ నేపథ్యంలో హిందూ దేవస్థాన వ్యవస్థలో సమూల మార్పులు చేయవలసిన సమయం ఆసన్నమైందని ప్రగతి భారతం ట్రస్ట్ చైర్మన్, బీజేపీ నాయకుడు తమనంపూడి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ట్రస్ట్ సభ్యులు మాట్లాడారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిన నెయ్యి వాడుతున్నారని వెల్లడించడంతో ఈ అపచారం బయటకు వచ్చిందన్నారు. యావత్ ప్రపంచం కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే తిరుమల వేంకటేశ్వరుని ఆలయంలో పవిత్రమైన లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగిస్తున్నారన్న ఈ వార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని సమగ్ర దర్యాప్తు చేపట్టి దీనికి బాధ్యులైన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబు చొరవ తీసుకుని రాష్ట్ర స్థాయిలో ఒక ధార్మిక మండలి ఏర్పాటు చేసి దేవాలయాలను ఆ మండలి పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. రాజకీయాల ప్రమేయం లేని వ్యక్తులను ట్రస్ట్ బోర్డులో నియమించడం ద్వారా హిందువుల మనోభావాలను కాపాడాలని కోరారు. అలాగే హిందూ దేవస్థానాల్లో జరుగుతున్న శాస్త్ర విరుద్ధమైన పనులపై దృష్టి సారించాలని కోరారు. ఈ మేరకు సిఎం చంద్రబాబుకు లేఖ రాసామని రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ట్రస్ట్ ట్రెజరర్ పడాల తాతారెడ్డి, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి చిర్ల రామారెడ్డి, మంచిగంటి కృష్ణ, గిద్దా వెంకటేశ్వరరావు, కొవ్వూరి వెంకట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ మెంబర్ సూర్యనారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించిన మల్లాడి



**యానం సెప్టెంబరు 22, ప్రభాతవార్త :**యానం నియోజకవర్గం యానం మార్కెట్ కమిటీ మాజీ మెంబర్ కోన సూర్యనారాయణ ఇటీవల మృతి చెందారు. సూర్యనారాయణ చిత్రపటానికి పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మాజీమంత్రి మల్లాడి కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సూర్యనారాయణ కుమారులు శ్రీశ్రీశ్రీ దొడ్డి గంగమ్మ తల్లి ఆలయ కమిటీ ధర్మకర్తలు కోన రామచంద్రరావు, కోన సూరిబాబులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కనకాల పేట గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# సద్గుణ సంపన్నుడు శ్రీరాముడు..

అంబాజీపేటలో శ్రీమద్రామయణ ప్రవచనములు..



**అంబాజీపేట,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త..**

శ్రీరామచంద్రుడు సద్గుణ సంపన్నుడని,శ్రీరాముడి వలన రఘువంశ కీర్తి ప్రతిష్టలు ఎంతగానో పెరిగాయని గుంటూరు జిల్లా నంబూరుకు చెందిన కాళీ వన ఆశ్రమానికి చెందిన చంద్రకాళీప్రసాద్ మాతాజీ శిష్యులు శ్రీనివాస రామానుజ దాసు చెప్పారు. అంబాజీపేట పెద్ద వీధిలో ఉన్న ఎ.వి.ఆర్.గ్రాండ్ ఎ.సి కళ్యాణ మండపంలో శ్రీ మద్రామయణ ప్రవచనములు ఆదివారం ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా పితృవాక్య పరిపాలకుడు,ఒకే మాట,ఒకే బాణం, ఒకే భార్యగా కీర్తిగాంచిన సద్గుణ సంపన్నుడన్నారు. అరణ్యవాసం చేస్తున్న సమయంలో అయోధ్య ప్రజలు రాముని సేవలో తరించేందుకు బ్రహ్మచర్యం పాటించారన్నారు. రామ రావణయుద్ధంలో కూడా శ్రీరాముడు యుద్ధధర్మం పాటించాడని, నిరాయుదుడిగా ఉన్న రావణాసురుడిని క్షమా గుణంతో వదిలి పెట్టి మర్నాడు రమ్మని చెప్పడం శ్రీరామునికే చెల్లిందన్నారు. తొలుత ప్రవచన కార్యక్రమ నిర్వాహకులు అప్పన రవికుమార్, రేవతి దంపతుల స్వగృహంలో విష్ణు సహస్ర నామ పారాయణ,రామరక్షా స్తోత్రం పఠించి, పూజలు నిర్వహించారు. శ్రీ మద్రామయణ ప్రవచనములు ఈ నెల 22 నుండి 29 వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## గుమ్మల్లదొడ్డి అస్సాగో ఫ్యాక్టరీ వద్ద యువకుల ఆందోళన....






**గోకవరం సెప్టెంబర్ 22ప్రభాత వార్త**



గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డి గ్రామంలో ఇటీవల కాలంలో నిర్మితమైన అస్సాగో ఫ్యాక్టరీ వద్ద ఆదివారం అర్ధరాత్రి సమయంలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.. ఫ్యాక్టరీ నుండి వెలువడే దుర్వాసనను భరించలేకపోతున్నామంటూ వారు ఆందోళన చేపట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల వాయు కాలుష్యమే కాకుండా భూగర్భ జలాలు కలుషితమై ఇటీవల నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ బాధితుల వలె మనం బాధపడాల్సిన వస్తుందని, అంతేకాకుండా శ్రీకాకుళం జిల్లాలోని ఇటువంటి ఫ్యాక్టరీ నుండి వెలువడే దుర్వాసన వల్ల ఉద్దానం కిడ్నీ బాధితుల వలె మన గ్రామస్తులు రోగులు గా మారే అవకాశం ఉందని వారి ఆవేదన వ్యక్తం చేశారు.మా సమస్యకు తక్షణ పరిష్కారం చూపించాలంటూ, లేనిచో ఫ్యాక్టరీని మూసివేయాలంటూ గ్రామస్తులు అధికారులను డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ నుండి విలువడే పొగ వల్ల గ్రామంలో గర్భిణీ స్త్రీలు వాంతులతో రోగాల బారిన పడుతున్నారని స్థానికులు తెలిపారు. అస్సాగో ఫ్యాక్టరీ సిబ్బందికి, ఆందోళనకారులకు వాగ్వాదం జరగడంతో, విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సముదాయించడంతో ఆందోళనకారులు అక్కడి నుంచి వెనుతిరిగారు...

## ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కోనసీమ బ్యూరో,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**

ఆలమూరు మండలం మడికి గ్రామంలో డాక్టర్ సింగలూరి కావ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరిశీలించారు.డాక్టర్ సింగలూరి కావ్య జయంతి సందర్భంగా ప్రతి ఏటా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సత్యానందరావుకు వివరించారు.ఈ విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కావ్య మెమోరియల్ ట్రస్ట్ వారిని,సేవలు అందిస్తున్న వైద్యులను,సిబ్బందిని సత్యానందరావు అభినందించారు.ఈ కార్యక్రమంలో దొండపాటి సుబ్బరాజు, మెర్ల గోపాలం, నాగిరెడ్డి వెంకటరత్నం, అడ్డాల సత్యనారాయణ రాజు, మల్యాల రాజేష్, ఈదాల రమేష్, కొత్తపల్లి కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు

**దీపావళి నుంచి 3 సిలిండర్ల పథకం అమలు**

**మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం**

**రాబోయే ఐదు సంవత్సరాలలో రాయచోటి నియోజకవర్గం రూపురేఖలు మారుస్తాం**

**రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



**రాయచోటి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే తమ కర్తవ్యంగా అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి మండల పరిధిలోని సిబ్యాల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎవరూ చేయని విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల నుంచి ఇది మంచి ప్రభుత్వం అని ఒక గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలలో భాగంగా వచ్చే దీపావళికి అర్హులైన ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి త్వరలో విధి విధానాలు రూపొందించి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని త్వరలో కల్పించడం జరుగుతుందన్నారు. పింఛన్లు కుల మతాలకు, పార్టీలకు అతీతంగా చెప్పిన విధంగా అందజేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పేద ప్రజలు ఎవరూ ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందన్నారు. డ్వాక్రా మహిళలకు రూ.5 నుంచి రూ.10లక్షల వరకు రుణాలు ఇచ్చి సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇల్లు మంజూరుకు సంబంధించి ఎన్నో అవకతవకలు జరిగాయని వాటన్నింటినీ సరిదిద్దడం జరుగుతోందన్నారు. ప్రతి గ్రామంలో ఎస్‌సీ కాలనీలు నిర్మించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో భూ ఆక్రమణలు జరిగాయని అవన్నీ తిరిగి స్వాధీనం చేసుకొని పేదలకు పంచడం జరుగుతుందన్నారు. కువైట్, సౌదీ లాంటి ఇతర ప్రాంతాలకు వెళ్లి అక్కడ ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రాబోయే 5 సంవత్సరాలలో రాయచోటి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరూ తమకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు, ప్రజలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి, టిడిపి రాజకీయ గొడవల్లో శ్రీవారిని అప్రతిష్ట పాలుచేయొద్దు

**సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి**

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** తిరుపతి వెంకన్న అందరివాడు వైసిపి, టిడిపి రాజకీయ గొడవల్లో శ్రీవారి ఆలయాన్ని ప్రసాదాన్ని అప్రతిష్ట పాలు చేయకండని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి హితవు చెప్పారు. చంద్రబాబు విజనరీ ఉన్న నాయకుడు అలాంటి వ్యక్తి లడ్డూలో జంతు అవశేషాలు ఉన్నాయని కోట్లది మంది భక్తులను ఆందోళనకు గురిచే ప్రకటనలు ఎందుకిచ్చారో అర్థం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ విదేశాల్లో ఉన్న భక్తులు ఇప్పుడు లడ్డు తినాల వద్దా అనే అనిశ్చితిలో ఉన్నారు. తిరుమలలో స్వామి దర్శనం తర్వాత లడ్డు ప్రసాదం తింటేనే భక్తులకు తృప్తి ఉండేది ఇప్పుడు ఆ తృప్తిలేకుండా చేస్తున్నారు. 'కల్తీ జరిగిందని చంద్రబాబు నాయుడు అంటున్నారు. మాజీ సిఎం జగన్ విచారణ చేయాలని అంటాడు మీ రాజకీయ కొట్లాటకు వేరే సబ్జెక్ట్ పెట్టుకోవాలని, దేవుడి విషయం అందులోకి లాగవద్దు' అని ఆయన సూచించారు. తక్షణం విచారణ జరిపి కల్తీ జరిగిందా లేదా దోషులు ఎవరు అనేది తేల్చాలని రాజకీయులు దీనిపై మానుకోవాలని ఆయన సూచించారు.

## మేడిగడ్డ వద్ద లక్షా ఆరువేల క్యూసెక్కుల నీటిప్రవాహం

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** మేడిగడ్డ వద్ద గోదావరి నదిలో లక్షా ఆరువేల ఆరువందల నలుబై క్యూసెక్కుల నీరు ఆదివారం ప్రహిస్తున్నది. బ్యారేజి రివర్‌బెడ్ నుంచి సముద్ర మట్టానికి 90.20మీటర్ల ఎత్తులో గోదావరి ప్రవహిస్తున్నది. బ్యారేజికి చెందిన 85 గేట్లు ఎన్‌డిఎస్‌ఏ సిఫార్సు మేరకు ఎత్తి వుంచారు. గోదావరికి ఎగువన ఉన్న ఎస్సారెస్పీలోకి 7970 క్యూసెక్కుల వరద వస్తుంది. ఎస్సారెస్పీలో 1091ఎఫ్‌టి ఎత్తులో 80.501 టిఎంసిల నీరు ఉంది. కాకతీయ ప్రధాన కాలువ ద్వారా 6800 క్యూసెక్కుల నీరు కిందికి వదులుతున్నారు. మహారాష్ట్ర ధర్మాబాద్ తాలుకాలో గోదావరి నదిపై కట్టిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు 2013న వచ్చిన సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ప్రతియేడు జూలై 1 నుంచి తెరిచి ఉంచుతారు. మళ్లీ అక్టోబర్ 28న గేట్లు దించుతారు.

# సజ్జన్ జిందాల్‌పై అత్యాచారం కేసు వెనుక్కు తీసుకునేలా చేసేందుకే అరెస్ట్ : జత్వానీ

## ఫోన్‌లో ఆధారాల ధ్వంసానికి కుట్ర చేశారని అభియోగం

**విజయవాడ క్రైం,నవంబరు 22,ప్రభాతవార్త:**జెఎస్ డబ్ల్యూ చైర్మన్ సజ్జన్ జిందాల్‌పై పెట్టిన అత్యాచారం కేసును వెనక్కు తీసుకునేలా చేసేందుకే తనపై తప్పుడు కేసు పెట్టి,తనను అరెస్ట్ చేసి, తనను వేధింపులకు గురి చేసారని, దానికి సంబంధించిన తన ఐ ఫోన్‌లో ఉన్న కీలక ఆధారాలను ధ్వంసం చేయడానికి ఐపిఎస్ అధికారులు ఇతర పోలీసులు యత్నించారని ముంబయి నటి కాదంబరి జత్వానీ తాజాగా తాను ప్రస్తుతం కుక్కల విద్యాసాగర్‌తో పాటు ఐపిఎస్ అధికారులపై పెట్టిన కేసులో ఇబ్రహీంపట్నం పోలీసులు తనను విచారించినప్పుడు పేర్కొన్నట్లు సమాచారం. సజ్జన్ జిందాల్‌పై ముంబయిలో పెట్టిన అత్యాచారం కేసును ఉపసంహరించుకోమని, కేసుని ఉపసంహరించుకోకపోతే తనను చాలా ఇబ్బందులు పెడతామని విజయవాడలో పోలీసులు తనను బెదిరించారని కూడ ఆమె పేర్కొన్నట్లు తెలియవచ్చింది. అంతేకాక తన ఫోన్ లోని కాల్‌డేటాలో ఉన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి జిందాల్‌పై తాను పెట్టిన కేసును ఉపసంహరించుకొనేలా ఒప్పించమని వారికి కూడ చెప్పి తనను అల్లరి చేశారని వెల్లడించినట్లు సమాచారం. జత్వానీ తాను జైలులో ఉన్నప్పుడు ఒక న్యాయవాదిని తన వద్దకు పంపించి జిందాల్‌పై పెట్టిన అత్యాచారం కేసును వెనక్కు తీసుకోవాలని చెప్పించారని కూడ పేర్కొన్నట్లు తెలియవచ్చింది. తాను ముంబయిలో తన తల్లితో కలిసి కారులో ప్రయాణిస్తుండగా విజయవాడ పోలీసులు మామూలు డ్రెస్‌లో కార్లలో వచ్చి తమను అడ్డగించారని, ఏ వివరాలు చెప్పకుండా తమను అదుపులోకి తీసుకున్నారని, తమ వద్ద ఉన్న ఐ ఫోన్‌లు,ఐపాడ్‌లు కూడ బలవంతంగా లాక్కున్నారని పోలీసుల విచారణలో ఆమె పేర్కొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మమ్ములను అదుపులోకి తీసుకున్న రోజునే కొంత మంది వ్యక్తులు తన ప్లాట్‌కు వెళ్ళి తన తండ్రిని కూడ అదుపులోకి తీసుకున్నారని, మమ్మల్ని ముంబయి కోర్టులో ప్రవేశపెట్టి,అక్కడి నుండి ట్రాన్సిట్ వారెంట్‌ను తీసుకున్నారని, అప్పటి వరకు వారు పోలీసుల అనే విషయం తమకు తెలియదని,కాని నిబంధనలకు విరుద్ధంగా వారు తమను అదుపులోకి తీసుకునే ముందు వారు ఏ రాష్ట్ర పోలీసులనే విషయం కూడ తమకు వెల్లడించలేదని జత్వానీ తన స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నట్లు సమాచారం.అక్కడి నుండి విజయవాడకు తీసుకువస్తున్నపుడు తన మొబైల్, యాపిల్ పాస్‌వార్డ్‌లు చెప్పాలంటూ వేధించారని, తాను జిందాల్‌పై పెట్టిన కేసుకు సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేసేందకు యత్నించారని,కాని వారి ఒత్తిడి తాను తలొగ్గలేదని ఆమె వెల్లడించినట్లు తెలియ వచ్చింది.మమ్మలను అరెస్ట్ చేయడానికి వచ్చిన పోలీసుల బృందంలో ఎస్ఐ షరీఫ్ అనే వ్యక్తి ఉన్నాడని, అతనికి సిపి క్రాంతి రాణా టాటా ఫోన్ చేసి జత్వానీని అరెస్ట్ చేశారా లేదా అని వాకబు చేశారని,జత్వానీ తల్లిదండ్రులను జత్వానీని వేర్వేరుగా ఉంచండి అని ఆదేశాలిచ్చిన విషయం తాను విన్నానని,దాంతో తమను వేర్వేరు వాహనాల్లో తరలించారని, మార్గ మధ్యంలో కూడ తీవ్రంగా వేధించారని, యాపిల్ ఫోన్ పాస్‌వర్డ్ చెప్పమని తనను తీవ్రంగా ఒత్తిడి చేశారని,తమతో తెచ్చుకున్న ఫోర్జరీ డాక్యుమంట్‌ను తమ సోదాల్లో మా ఇంట్లో దొరికినట్లుగా చూపించారని,విజయవాడ జైల్లో తనను పెట్టిన తర్వాతే తనకు ఎఫ్ఐఆర్ కాపీని ఇచ్చారని, దాని ద్వారానే తనపై కుక్కల విద్యాసాగర్ తప్పుడు కేసు పెట్టినట్లు తెలిసిందని జత్వానీ తన వాంగ్మూలంలో పేర్కొన్నట్లు తెలియ వచ్చింది.జైలు నుండి విడుదలయ్యాక బెయిలు షరతుల మేరకు తాము ఇబ్రహీంపట్నం లోని ఒక హోటల్ లోనే బస చేయాల్సి వచ్చిందని,అక్కడ కూడ తనపై నిరంతరం పోలీసులు నిఘాను పెట్టారని ఆమె తన వాంగ్మూలంలో వెల్లడించినట్లు సమాచారం. జత్వానీతో పాటు ఆమె తల్లిదండ్రుల వద్ద నుండి కూడ పోలీసులు వాంగ్మూలాన్ని నమోదు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఏది ఏమైనప్పటికీ ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు ఐపిఎస్ అధికారులైన క్రాంతి రాణా తాతా, విశాల్ గున్నీ,సీతారామాం జనే యులుల మెడకు ఉచ్చు బిగుసుకున్నట్లే మరి కొంత మంది పోలీసులతో పాటు రాజకీయనాయకులకు కూడ ఉచ్చు బిగయనుంది. మరి కొద్దిరోజుల్లో పలు చిక్కుముడులు వీడేఅవకాశంఉందని పోలీసులు విశ్వసిస్తున్నారు.

## నేటి నుంచి బిసి గురుకుల వ్యవసాయ మహిళా డిగ్రీ కాలేజీలో అడ్మిషన్లకు దరఖాస్తులు

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ వ్యవసాయ మహిళా డిగ్రీ కాలేజీలో బీఎస్సీ(హానర్స్) మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నిర్వహించిన అగ్రిసెట్ అర్హత సాధించిన వారు నేటి(సెప్టెంబర్ 23) నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంజేపీ కార్యదర్శి బడుగు సైదులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వ అగ్రిసెట్-2024 ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థినీలు ఆన్‌లైన్‌లో బీసీ గురుకుల అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అగ్రిసెట్-2024లో సాధించిన ర్యాంక్, రిజర్వేషన్ ప్రాతిపదికన విద్యార్థినులను ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకోవడంలో ఏమైనా సందేహాలు ఉంటే కార్యాలయ పనివేళల్లో 040-23328266 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బి సైదులు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న రత్నాకర్‌రావు, సదానందం తదితరులు

## రామగుండం థర్మల్‌ప్లాంట్ నిర్మాణంలో సింగరేణి భాగస్వామ్యం ఒప్పుకోం

**తెలంగాణ స్టేట్ పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్**

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** రామగుండంలో నిర్మించనున్న థర్మల్ పవర్‌ప్లాంట్‌లో సింగరేణి భాగస్వామ్యం ఒప్పుకునేది లేదని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ తీర్మానించింది. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని జెన్కో ఆడిటోరియంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రత్నాకర్‌రావు, సెక్రటరీ జనరల్ సదానందంల ఆధ్వర్యంలో రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు రత్నా కర్‌రావు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిం చడం కోసం ఇంజి నీర్లం దరూ కృషి చేయాలన్నారు. టిజి జెన్కో ద్వారానే రామగుండం థర్మల్ ప్లాంట్ నిర్మించాలన్నారు. ట్రాన్స్‌కో -సింగరేణి జాయింట్ వెంచర్‌గా ప్లాంట్ నిర్మించాలని తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతి రేకిస్తున్నామని తెలిపారు. అలాగే పాల్వంచ పాత ప్లాంట్, కెటిపిఎస్ స్టేజ్ త్రీలను టిజి జెన్కో ద్వారానే నిర్మించాలన్నారు. కార్య క్రమంలో అడిషనల్ సెక్రటరీ జనరల్ అంజయ్య, ఛీఫ్ అడ్వైజర్ ఎం.శివకుమార్, టిజిఎస్‌పిడిసిఎల్ సెక్రటరీ జెల్ జనప్రియా, ఎన్‌పిడిసిఎల్ సెక్రటరీ సామ్యనాయక్, టిజి జెన్‌కో సెక్రటరీ ఎన్.సురేష్‌కుమార్, ట్రాన్స్‌కో కె.వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ దామగుండం అడవుల్లో 1,93,562 చెట్లను మాత్రమే తొలగిస్తున్నాం

**12 లక్షల చెట్లు నిజం కాదు..**

**అటవీ సంరక్షణ అధికారి ఆర్ఎం డోబ్రియాల్**

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** వికారాబాద్ లోని దామగుండం అడవుల్లో తూర్పు నౌకాదళ రాడార్ స్టేషన్‌ను నెలకొల్పేందుకు 12లక్షల చెట్లను తొలగించనున్నారని వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలంగాణ అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం డోబ్రియాల్ అన్నారు. రాడార్ ఏర్పాటు కోసం 12లక్షల చెట్లను తొలగిస్తున్నారని వస్తున్న వార్లను నిరాధారమైనవీ, అసంబద్దమైనవి అన్నారు రాడార్ ప్రాజెక్టు నిర్మాణం కోసం కేటాయించిన మొత్తం అటవీ భూముల్లో 48శాతం విసీర్ణం మాత్రమే రాడార్ స్టేషన్ నిర్మానానికి ఉపయోగపడుతుంది. మిగిలిన 52శాతం విస్తీర్ణంలోని అటవీ సంపదకు ఎలాంటి హాని జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 48శాతం అటవీ భూమిలోనూ కేవలం రాడార్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన చెట్లను మాత్రమే తొలగించడం జరుగుతుందన్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్టు అండ్ క్లైమేట్ ఛేంజ్‌కు అనుబంధంగా పనిచేసే ఫారెస్ట్ అడ్వైయిజరీ అథారిటీ 1,93,562 చెట్లను మాత్రమే రాడార్ స్టేషన్ నిర్మాణం కోసం తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాడార్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించిన తరువాత తొలగించాలనుకున్న చెట్ల సంఖ్యను ఇంకా తగ్గించే దిశగా అటవీశాఖ ప్రణాళికలు రచిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటుతో కోల్పోనున్న 1,93,562 చెట్లకు బదులుగా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లా అడవుల్లోని 2348 హెక్టార్లలలో విస్తరించి ఉన్న 17,55,070 చెట్లను పునరుద్దరించనుందని తెలిపారు.

ఫారెస్టు కన్జర్వేషన్ చట్ట ప్రకారం రాడార్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సంబంధిత గ్రామాలతో పాటు, గ్రామ సభల ముందు పెట్టి ఈ ప్రాజెక్టుకు అనుకూలంగా తీర్మానాలు, షెడ్యూల్ తెగలు, ఇతర సాంప్రదాయ అటవీ నివాసులకు ఎలాంటి ఇబ్బందులు కలుగటం లేదని జిల్లా కలెక్టర్ నుంచి ఆమోదం పొందిన తరువాత పనులు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ కోసం భారత ప్రభుత్వం 2010 నుంచే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్టు అండ్ క్లైమెట్ చేంజ్ భూసేకరణ చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నాటి నుంచి కొనసాగిన రాష్ట్ర ప్రభుత్వానికి పరస్పర సంప్రదింపులు జరిపి రాడార్ స్టేషన్ పనులను ముందుకు తీసుకెళ్లిందన్నారు. అందుకే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకు పోతున్నందనే విషయం అవాస్తవం అన్నారు. 500 సంవత్సరాలుగా కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానాన్ని ప్రాజెక్టు భూసేకరణలో భాగంగా తరలిస్తున్నారనే వాదనను డోబ్రియాల్ ఖండించారు. ఈ ప్రాంతంలో 32 ఎకరాలు 10 గుంటల్లో విస్తరించిన ఈ దేవాలయంతో పాట, దేవాలయానికి అనుబంధంగా ఉన్న కొలను అలాగే కొనసాగుతాయని, దేవాలయాన్ని సందర్శించే భక్తులకు నేవి నుంచి ఎలాంటి ఇబ్బందులు ఉండదని స్పష్టం చేవారు.

ఈ ప్రాజెక్టు జాతీయ ప్రాధాన్యతను కలిగి ఉండడంతో పాటు స్థానిక ప్రజలకు, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధిని కల్పిస్తుందన్నారు. తమిళనాడులోని తిరునల్వేని తరువాత రాడార్ స్టేషన్ కలిగి ఉన్న ప్రాంతంగా, జాతీయ భద్రతను కల్పిస్తున్న కేంద్రంగా తెలంగాణ ఈ ప్రాజెక్టుతో ప్రత్యేకత చేకూర్చుతుందని తెలిపారు.

# రాజీవ్‌గాంధీ సంస్కరణలతోనే దేశాభివృద్ధి

**రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి విశ్వనాథన్**

**హైదరాబాద్ (ఉప్పల్), సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** స్వర్గీయ రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన సంస్కరణలే దేశవ్యాప్తంగా నేడు అమలు అవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ విశ్వనాథన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ క్రికెట్ స్టేడియంలో మాజీ ఎంపి.వి.హన్మంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహా పరిశీలన, పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ ఇంచార్జీ విశ్వనాథన్ మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్‌గాంధీ హయాంలోనే ఐటి రంగం అభివృద్ధి చెందిందని, యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించారని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేశారని పేర్కొన్నారు. ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్ అధినేత్రి ప్రియాంకగాంధీ చేతుల మీదుగా ఆవిష్కరిస్తామని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. మాజీ ఎంపి వి.హన్మంతరావు మాట్లాడుతూ ఉప్పల్ క్రికెట్ స్టేడియం గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిర్మించారని, అప్పటి ప్రభుత్వం తగు చేయూత అందించిందన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని వచ్చే నెల 12వ తేదిన ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. భారీ ఎత్తున విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపడుతామని ఆయన పేర్కొన్నారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ స్టేడియంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారుడు జితేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, శివసేనారెడ్డి, పార్టీ సీనియర్ నేతలు కంది ఆగిరెడ్డి, ఎం.డి.తౌఫిక్, సుర్వి మురళీగౌడ్, సి.రఘుపతిరెడ్డి, తెల్కల మోహన్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి, ఖాజా, మౌలానా, ప్రకాష్‌రెడ్డి, వెంకటేష్, ఉపేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నేతలు కంది శ్రవణ్‌రెడ్డి, మంద మురళీరెడ్డి, గణేష్‌నాయక్, అకారపు అరుణ్, లుకాస్, సందీప్, ఆకిటి ఆగంరెడ్డి, మంచాల రఘు, లింగంపల్లి రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు ఎం.డి.రఫీక్, విజయ్‌కుమార్, బాకారం లక్ష్మణ, తెల్కల మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాజేష, జనగామ రామకృష్ణ, అనిల్‌కుమార్, తోకట రాజు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ స్టేడియంలో రాజీవ్‌గాంధీ విగ్రహం పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జీ విశ్వనాథన్, వి.హన్మంతరావు తదితరులు

## ఇష్టానుసారంగా సెలక్షన్లు జరుపుతున్న హెచ్‌సిఎ

**క్రికెట్‌లో ప్రతి జిల్లాకు ప్రాతినిధ్యం ఉండాలి**

**డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ అల్లిపురం వెంటేశ్వర్‌రెడ్డి**

**హైదరాబాద్, సెప్టెంబరు 22,ప్రభాతవార్త:** హెచ్‌సిఏ ఇష్టానుసారంగా సెలక్షన్స్ జరుపుతుందని తెలంగాణ రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర జట్టుకు ప్రతిజిల్లానుంచి క్రికెటర్లకు ప్రాతినిధ్యం ఉండాలని తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టిడిసిఏ) అధ్యక్షులు, శాట్స్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈమేరకుఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'తెలంగాణ క్రికెట్ దశ-దిశ' రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డితోపాటు వివిధ జిల్లాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రతిభావంతులైన క్రికెటర్లకు అవకాశాలు లభించటం లేదన్నారు. జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధికి టిడిసిఏ ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ క్రికెట్ సంఘం అవినీతిలో మునిగిందని గ్రామీణ క్రికెట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈవిషయంపై బిసిసిఐకి సైతం లేఖరాసేందుకు వెనకాడబోమని తెలిపారు. తెలంగాణ జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి మరిన్ని సంఘాఇలు ముందుకు రావాలని శివసేనారెడ్డి అన్నారు.

అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అందరి మద్దతుతో టిడిసిఏకు బిసిసిఐ గుర్తింపు తీసుకువస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ క్రికెటర్లు సహా పెటాటిస్ అధ్యక్షులు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేయాలి : ఎంపి ఆర్.కృష్ణయ్య

**తెలంగాణ చివరి ఒసి సిఎం ఎ.రేవంత్‌రెడ్డి: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

**చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లకై పోరాడుదాం : విహెచ్**

**బిసిలకు రాజ్యాధికారం అందనిద్రాక్ష : మాజీ స్పీకర్ మధుసూదనాచారి**

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** కులగణన కేవలం బిసిలకు మాత్రమే కాదని, దేశ వ్యాప్తం గా సమగ్ర కులగణన చేయాలని రాజ్యసభ సభ్యుడు బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అప్పుడే ఎవరెవరు ఎంతశాతమున్నారో, చట్టబద్ధంగా వారి వాటా, ముఖ్యంగా 10శాతం కాకుండా ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ కోటా నిర్ణయం చేయొచ్చని అన్నారు. అలాగే కులగణన చేపట్టిన తర్వాత కూడా జనాభా ప్రాతిపదిక రిజర్వేషన్ల అమలు వచ్చే ప్రమాదాల నుండి ఎలా బయటపడాలో ఇప్పటినుండే సర్వసన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. లకిడీకాపూల్‌లోని ప్రముఖ హోటల్‌లో ఎర్రసత్యం, లాల్ కృష్ణ నిర్వహణలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో 30బిసి, 80కుల, 16 ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్, సిపిఎం, బీఎస్పీ, టిడిపి తదితర పార్టీల నాయకులు పాల్గొని దేశవ్యాప్తంగా కులగణన పూర్తయ్యేవరకు పార్టీలకు అతీతంగా పోరాటం సాగించాలన్నారు. అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న వారంతా ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వేర్వేరుగా తీర్మానాలు ప్రవేశపెట్టి అందరి ఆమోదంతో సమర్పిస్తున్నట్లు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి చివరి ఒసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అని, 2028లో బిసినే ముఖ్యమంత్రి అన్నారు. ఇకముందు బిసి, ఎస్సీ, ఎస్టీలదే రాజ్యాధికా రమని జోస్యం చెప్పారు. వి.హనుమంతరావు ప్రసంగిస్తూ ప్రస్తుతం బిసిల ప్రధాన లక్ష్యం కులగణన చేపట్టాలని, తదను గుణంగా రిజర్వేషన్ల పెంచాలని సమైక్యంగా పోరాడాలని సూచించారు. కొత్త పార్టీ పెట్టడం ఎన్నో కష్ట సాధ్యమైనదని మన ఓట్లు మనకే పడేటట్లు కృషిచేస్తూ కలసికట్టుగా ముందుకెళుదామన్నారు. సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతూ బిసిల్లో చైతన్యం, ఐకమత్యం నేటికీ కొరవడిందని, దానికి నిదర్శనం ఆర్.కృష్ణయ్య ఎన్నికల్లో పోటీచేస్తే గెలిపించు కోలేకపోవడమేనని స్పష్టం చేశారు. సమావేశానికి హాజరైన గుజ్జకృష్ణ, ఎర్రసత్యం, లాల్‌కృష్ణ, గుజ్జసత్యం, వేముల వెంకటేష్, శ్రీనివాస్, జనార్ధన్, జయంత్, రాములు, ఇందిరాశోభన్, జగన్ మోహన్ తదితర బిసి నాయకులు తమ ఐకమత్యాన్ని చాటుతూ అభివాదం చేసి ఆర్.కృష్ణయ్య బిసిల కోసం ప్రత్యేకంగా పార్టీని తప్పకపెట్టాలని విజ్ఞప్తి చేశారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, మల్లన్న, గుజ్జ కృష్ణ, ఎర్రసత్యం, లాల్‌కృష్ణ, గుజ్జ సత్యం, వి.వెంకటేష్, శ్రీనివాస్, జనార్ధన్, జయంత్, రాములు, ఇందిరాశోభన్ తదితరులు

# వెంకీ, అనిల్ సెట్స్‌లో బాలకృష్ణ సందడి



**విక్టరీ వెంకటేష్,** బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌ల సెన్సేషనల్ కాంబినేషన్‌లో క్రేజీ ఎంటర్‌టైనర్ వెంకీ అనిల్03 పొల్లాచ్చిలో లెన్తీ, క్రూసియల్ షెడ్యూల్‌ను పూర్తయిన తర్వాత ప్రస్తుతం హైదబాద్‌లోని ఆర్‌ఎఫ్‌సిలో న్యూ షూటింగ్ షెడ్యూల్‌తో జరుగుతోంది. వెంకటేష్‌తో పాటు ప్రముఖులు నటీనటులు షూటింగ్‌లో పాల్గొంటున్నారు.

తాజాగా ఈ సెట్స్‌లోకి ప్రత్యేక అతిథి వచ్చారు. ఆర్‌ఎఫ్‌సిలో లేటెస్ట్ షెడ్యూల్‌లో నటసింహం నందమూరి బాలకృష్ణ, వెంకీ అనిల్ 3 సెట్స్‌లో సందడి చేశారు. ఈ ఆన్ లొకేషన్ స్టిల్స్‌లో బాలకృష్ణ, వెంకటేష్, అనిల్ రావిపూడిమధ్య సోదరభావం చూడటం డిలైట్‌ఫుల్‌గావుంది. బాలయ్యరాకతో టీం చాలా థ్రిల్ అయ్యింది. బాలకృష్ణ, వెంకటేష్ మంచి స్నేహితులు, అనిల్ రావిపూడి ఎన్‌బికె ఆల్ -టైమ్ హిట్ భగవంత్ కేసరిని రూపొందించారు. ఈ మూవీ సైమాలో ఉత్తమ చిత్రం అవార్డును గెలుచుకుంది. ఈ చిత్రంలో వెంకటేష్ భార్యగా ఐశ్వర్య రాజేష్ నటిస్తుండగా, మీనాక్షి చౌదరిఎక్స్ లవర్‌గా కనిపించనుంది. ఈ ట్రైయాం గిల్ క్రైమ్ డ్రామాని దిల్‌రాజు సమర్పణలో శిరిష్ నిర్మిస్తున్నారు. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమా కోసం పని చేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, సమీర్‌రెడ్డి సినిమాటోగ్రాఫర్. ఎస్‌ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ తమ్మిరాజు ఎడిటర్. ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ కో -రైటర్స్. వి. వెంకట్ యాక్షన్ డైరెక్టర్. వెంకీ అనిల్ 03ని 2025 సంక్రాంతి సందర్భంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

నటీనటులు : వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్యరాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేష్, విటిగణేష్, మురళీధర్, పమ్మిసాయి, సాయిశ్రీనివాస్, ఆనంద్‌రాజ్, చైతన్య జొన్నల గడ్డ, మహేష్ బాలరాజు, ప్రదీప్ కాబ్రా, చిట్టి.

సాంకేతిక సిబ్బంది : రచన, దర్శ కత్వం : అనిల్ రావిపూడి, సమర్పణ : దిల్‌రాజు, బ్యానర్ : శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత : శిరీష్, సంగీతం : భీమ్స్ సిసిరో లియో డీవోపీ : సమీర్‌రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్ : ఎవస్‌ప్రకాష్, ఎడిటర్ : తమ్మిరాజు, కో-రైటర్స్ : ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్ : వి. వెంకట్.

# రామ్‌గోపాల్ వర్మ 'శారీ' చిత్రం నుండి లిరికల్ సాంగ్ విడుదల



**విలక్షణ దర్శకుడు** రామ్ గోపాల్‌వర్మ డెన్ నుండి 'శారీ' అనే చిత్రం రాబోతోంది. పాన్ ఇండియా మూవీ తెలుగు, హిందీ, తమిళ, మళయాళ భాషల్లో ఈ చిత్రాన్ని నవంబర్‌లో విడుదల చేయనున్నారు. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో 'శారీ' ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్ బ్యానర్ ప్రముఖ వ్యాపరవేత్త రవి వర్మ ఈ చిత్రాన్ని నిర్మించారు. సత్యయాదు, ఆరాధ్యదేవి హీరో హీరోయిన్లుగా పలు నిజ జీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా 'శారీ' మూవీ రూపొందుతోంది.

రామ్‌గోపాల్ వర్మ ఎప్పటికప్పుడు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ జనాన్ని రంజింప చేస్తూ ఉంటారు. ఇక విషయానికొస్తే.. ఆర్జీవీ డెన్ నుంచి ఆర్వీ ప్రొడక్షన్ బ్యానర్‌లో రాబోతున్న 'శారీ' సినిమాతో రామ్ గోపాల్ వర్మ ఈసారి ఎఐలేటెస్ట్ టెక్నాలజీని మ్యూజిక్ డిపార్ట్మెంట్‌లో ప్రయోగించారు. అదెలా అంటే సంగీత ప్రపంచంలోనూ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) సప్త స్వరాలతో విన్యాసాలు చేస్తూ మ్యూజిక్ డైరెక్టర్స్ కాదు, పాటల రచయితలకు సింగర్స్‌కు సమానంగా సవాల్ చేస్తుంది. రామ్‌గోపాల్ వర్మ తాజా చిత్రం 'శారీ'తో భారతీయ చలనచిత్ర చరిత్రలో ఫస్ట్‌టైమ ఏఐతో రూపొందించే సంగీతంతో మ్యూజిక్ డిపార్ట్మెంట్స్‌కి కంటిమీద కునుకు లేకుండా చేయనున్నారు. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ప్రక్రియలతో శారీ చిత్రంలో 'ఐ వాంట్ లవ్' అనే గీతాన్ని వీడియో సాంగ్ విడుదల చేసిన సినిమా చరిత్రలో మరో అధ్యాయాన్ని రాసారు.

ఈ చిత్రంలో మొత్తం ఏఐ సంగీతంతో సాగుతున్నాం. 'శారీ'నే వందేళ్ల భారతీయ చలన చిత్ర చరిత్రలో ఏఐ మ్యూజిక్‌తో వస్తున్న పూర్తిస్థాయి, మొదటి చలన చిత్రమని గర్వంగా చెప్పొచ్చు. ఇకపై మనుషులు సర్వరపరిచే సంగీతాన్ని త్వరలోనే ఏఐ సర్వనాశనం చేయబోతుంది. ఇక భవిష్యత్‌లో మ్యూజిక్‌కి సంబంధించిన టెక్నిషన్స్ అంటూ మ్యూజిక్ డైరెక్టర్స్, పాటలు రాసేవాళ్ళు, పాటలు పాడేవాళ్లు అందరు చరిత్రలో మిగిలిపోతారు. రూపాయి ఖర్చు లేకుండా ఏఐ యాప్స్ ద్వారా సంగీతాన్ని సమకూర్చడంతో పాటు రూపొందించడం, వాటిని కావల్సిన తీరులో మలచుకోవడం ద్వారా మనకు ఇష్టమైన ట్యూన్‌లో, ఇష్టమైన వాయిస్‌లో క్షణాల్లో కావాల్సిన విధంగా పాటల్ని ఏఐ ఇస్తుంది. అంతే కాదు, ఈ యాప్ ద్వారా సంగీతంలో మనదైన ప్రత్యేక గుర్తింపునిస్తుంది అన్నారు.




# 'రాబిన్‌హుడ్'
## ఆస్ట్రేలియా షెడ్యూల్ ప్రారంభం



**హీరో నితిన్** అప్ కమింగ్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'రాబిన్‌హుడ్' షూటింగ్ షెడ్యూల్ ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రారంభమైంది. వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. లీడ్ పెయిర్‌తో డ్యూయెట్ సాంగ్ షూట్‌ని టీమ్ ప్రారంభించింది.

కృష్ణకాంత్ లిరిక్స్‌తో జివి ప్రకాష్ ఆకట్టుకునే పాటను కంపోజ్ చేశారు. నితిన్, శ్రీలీల డాజ్లింగ్ కెమిస్ట్రీ హైలెట్‌గా వుండబోతోంది. మెల్‌బోర్న్‌లో అద్భుతమైన ప్రదేశాలలో షూట్ చేస్తున్న ఈ పాటకు శేఖర్‌మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. సాంగ్‌తో పాటు బ్రహ్మాజీ, వెన్నెలకిషోర్‌తో సహా ప్రధాన నటీనటులతో కూడిన ముఖ్యమైన టాకీ పార్ట్‌ని చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంలో నట కిరిటీ రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అత్యున్నత స్థాయి నిర్మాణ, సాంకేతిక విలువలతో నిర్మాతలు నవీన్‌యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సినిమాటోగ్రఫీ సాయిశ్రీరామ్, ఎడిటింగ్ కోటి, ఆర్ట్‌డైరెక్టర్ రామ్‌కుమార్. రాబిన్‌హుడ్ క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 20న విడుదల కానుంది. నటీనటులు : నితిన్, శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెలకిషోర్, బ్రహ్మాజీ తదితరులు.

సాంకేతిక సిబ్బంది : రచన, దర్శకత్వం : వెంకీ కుడుముల, బ్యానర్ : మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు : నవీన్ యెర్నేని, వై రవిశంకర్, సిఇఒ : చెర్రీ, సంగీతం : జివి ప్రకాష్‌కుమార్, ఎడిటర్ : కోటి, ఆర్ట్ డైరెక్టర్ : రామ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : హరి తుమ్మల, ఫైట్స్ : రామ్-లక్ష్మణ్, రవివర్మ, విక్రమ్‌మోర్, పీఆర్వో : వంశీ-శేఖర్, మార్కెటింగ్ : ఫస్ట్ షో.

# 'సలార్-2' నుంచి క్రేజీ అప్‌డేట్



**పాన్ ఇండియా స్టార్** ప్రభాస్, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన 'సలార్' బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో సలార్-2 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఐతే, తాజాగా ఈ సినిమాకి సంబంధించిన మరో క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. ఈ సినిమాలోని ఓ స్పెషల్ యాక్షన్ సీక్వెన్స్ కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో ఓ భారీ సెట్ వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సీక్వెన్స్‌లో ప్రభాస్ మిగిలిన ప్రధాన పాత్రలపై భారీ యాక్షన్ సీన్స్‌ను షూట్ చేస్తారట. ఈ సీన్స్‌లోని యాక్షన్ విజువల్స్ చాలా వైల్డ్‌గా ఉంటాయట. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో ప్రభాస్ గెటప్ అండ్ సెటప్ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుందని తెలుస్తోంది.

అన్నట్టు ఈ సీక్వెల్‌లో నటిస్తున్న శృతిహాసన్, జగపతిబాబు, బాబీ సింహా, పృథ్వీరాజ్ సుకుమారన్, శ్రియారెడ్డి కూడా ఈ యాక్షన్ ఎపిసోడ్స్‌తో తిరిగి సెట్స్‌పైకి రానున్నారు. కాగా, ఈ పార్ట్ 2 సినిమాకు 'శార్వంగ పర్వం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. కాగా ఆ మధ్య 'సలార్2' సినిమా నిర్మాత విజయ కిరగం దూర్ కూడా మాట్లాడుతూ, ఈ సినిమా పార్ట్-2 ని త్వరగా పూర్తి చేసి, 2025లో రిలీజ్ చేస్తామన్నారు. కానీ పార్ట్ -2 సినిమా గేమ్ ఆఫ్‌థ్రోన్స్‌లా ఉండనుందని ఆయన తెలిపారు. మొత్తానికి సలార్-2తో ప్రభాస్ ఇంకెన్ని రికార్డు క్రియేట్ చేస్తాడో చూడాలి.

# మిలన్ ఫ్యాషన్ వీక్ 2024లో రష్మిక



**పుష్పలో** శ్రీవల్లిని, గీతగోవిందంలో గీతను అంత తేలిగ్గా మర్చిపోగలరా? అలాగే ఇప్పుడు మిలన్ ఫ్యాషన్ వీక్ 2024లో రష్మిక మందన లుక్స్‌ను మరిచ్చిపోవడం కూడా కుదరదు. ఇదుగో అందుకు ఎగ్జాంపుల్ ఈ కొత్త ట్రెండీ లుక్. కావాలంటే మీరే చూడండి. రష్మికను ఇలా కొత్తగా ట్రెండీగా చూడడం ఇదే మొదటిసారి కాకపోవచ్చు. కానీ ఈ సారి తనలో రెబలిజం హద్దు మీరింది. పాశ్చాత్యధోరణి పరాకాష్టలో కనిపిస్తోంది. అయితే దీనికి కారణం లేకపోలేదు. అది డిజైన్ చేసింది పాశ్చాత్య డిజైనర్ కాబట్టి.. అందుకు సంబంధించి మూలాలు ఈ డిజైనర్ డ్రెస్‌లో ఉన్నాయి. రష్మిక మందన్న మిలన్‌లో ప్రజలకు మత్తెక్కిస్తోంది. అక్కడ ఫ్యాషన్ ఈవెంట్లలో ఈ భామ చాలా సరదాగా గడుపుతోంది. శనివారం మిలన్ ఫ్యాషన్ వీక్ ఆఫ్టర్ పార్టీకి రష్మిక హాజరయ్యారు. ఈ సందర్భంగా రష్మిక ధరించిన స్పెషల్ డ్రెస్ ఈవెంట్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇంతకీ దీనిని డిజైన్ చేసింది ఎవరు? అంటే రష్మికతో పాటు ఫోటోల్లో కనిపించిన ఇటాలియన్ ఫ్యాషన్ డిజైనర్ డోనాటెల్లా వెర్సాస్. వెర్సాస్ ప్రస్తుత చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ అయిన డోనాటెల్లా. రష్మిక సహా ప్రపంచం నలుమూలల నుంచి ప్రముఖులు ఈ ఆఫ్టర్ పార్టీలో ఎల్గొనగా.. స్పాట్‌లో రష్మిక అద్భుతమైన ఐవరీ బ్లేజర్ డ్రెస్, గ్లామ్ మేకప్‌లో కనిపించింది డోనాటెల్లా తన ప్రక్కనే ఉండి నవ్వుతూ ఫోజులిచ్చింది.

# 'వేట్టైయాన్ - ది హంటర్'
## సినిమా పెద్ద హిట్ అవుతుంది : రజనీకాంత్

**సూపర్ స్టార్** రజనీకాంత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'వెట్టైయాన్ - ది హంటర్' దసరా సందర్భంగా అక్టోబర్ 10న రిలీజ్ అవుతుంది. కె.ఇ జ్ఞానవేల్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సంస్థ బ్యానర్‌పై సుభాస్కర్ ఈ సినిమాను నిర్మించారు. శుక్రవారం ఈ సినిమా ఆడియో వేడుక చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో..



సూపర్ స్టార్ రజనీకాంత్ మాట్లాడుతూ, 'వెట్టైయాన్ - ది హంటర్' సినిమా లైకా ప్రొడక్షన్స్ సంస్థకి, మంజు వారియర్, రానా దగ్గుబాటి సహా ఇతర నటీనటులకు, సినిమాకు వర్క్ చేసిన టెక్నీషియన్స్, డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ అందరికీ ధన్యవాదాలు. సాధారణంగా సినిమా హిట్ తర్వాత ఫ్లాప్ ఇస్తే హీరో, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌లో ఓ టెన్షన్ ఉంటుంది. నెక్ట్స్ ఎలాగైనా హిట్ మూవీ ఇవ్వాలని అనుకుంటారు. హిట్ తర్వాత హిట్‌మూవీ ఇవ్వాలనే టెన్షన్ అందరికీ ఉంటుంది. సాధారణంగా హిట్ కావాలంటే ఓ మ్యాజిక్ జరగాలి. అలా కుదరాలి. జైలర్ మూవీ తర్వాత నేను కథలు విని, కొన్నాళ్లకు కథలు పెద్దగా వినడం మానేశాను ఆ సమయంలో సౌందర్య, డైరెక్టర్ జ్ఞానవేల్‌ను కలిసింది. అప్పటికే నేను జైభీమ్ సినిమా చూసి ఉన్నాను. సాధారణంగా నేను మంచి సినిమా చూసినప్పుడు ఆ డైరక్టర్‌కి ఫోన్ చేసి మాట్లాడటం అలవాటు. కానీ ఎందుకో మాట్లాడలేదు. ఆ సమయంలో సౌందర్య నా దగ్గరకు వచ్చి జ్ఞానవేల్ దగ్గర మంచి లైన్ ఉందని, వినమని నాతో చెప్పింది. జ్ఞానవేల్‌తో ఫోన్లో మాట్లాడి కలిశాను. మీరు సందేశాత్మక సినిమాలు తీస్తుంటారు. కానీ నాతో కమర్షియల్ సినిమా తీయాలి. మీ స్టైల్ వేరు, నా స్టైల్ వేరు అని చెప్పాను. తర్వాత తను చెప్పిన కథన విన్న నాకు నచ్చింది. దాన్ని డెవలప్ చేయమని చెప్పాను. జ్ఞానవేల్ చాలా మంచి వ్యక్తి ఈ సినిమా హిట్ కావాలని కోరుకుంటానని అన్నారు.

అమితా బచ్చన్ మాట్లాడుతూ, రజనీకాంత్ చాలా సంవత్సరాలుగా మంచి పరిచయం ఉంది. రజనీకాంత్ పాత్ర గురించి, నా పాత్ర గురించి తెలిసిన తర్వాత నేను జ్ఞానవేల్ నేరేషన్ నచ్చి సినిమా చేయడానికి ఒప్పుకున్నాను. రజనీకాంత్‌తో యాక్ట్ చేయడం గొప్పగా, గర్వంగా భావిస్తున్నాను. తను మంచి గిఫ్ట్, హ్యూమన్‌బీయింగ్. సింపిల్‌గా కనిపిస్తారు. అక్టోబర్ 10న వెట్టైయాన్ రిలీజ్ అవుతుంది. సినిమా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.

డైరెక్టర్ కె.ఇ. జ్ఞానవేల్ మాట్లాడుతూ, జై భీమ్ మూవీ హిట్ తర్వాత నాకు ఇలాంటి గొప్ప అవకాశం వస్తుందనుకోలేదు. జై భీమ్ హిట్ తర్వాత మంచి సినిమాలు అప్రిషియేట్ చేసే రజనీకాంత్ నుంచి నాకు ఫోన్ వస్తుందనుకున్నాను. కానీ వారం దాటినా రాలేదు. రెండో వారంలో సౌందర్య రజనీ కాంత్ నాకు ఫోన్ చేసిన అభినందించారు. అదే సమయంలో నాన్నగారికి మీ దగ్గర నుంచి మంచి లైన్ ఉంటే చెప్పమని అన్నారు. నేను నమ్మలేదు. నాదగ్గర రెండు లైన్స్ ఉన్నాయి. అందులో ఒకటి ఇన్‌టెన్స్ ఉన్న లైన్, మరొకటి కామెడీ టచ్‌తో సాగే కాన్సెప్ట్. ముందుగా సౌందర్యకి ఇన్‌టెన్స్ ఉన్న లైన్‌తో ఉన్న వెట్టైయాన్ వినిపించాను. ఆమెకు ఈ లైన్ నచ్చింది. తర్వాత రజనీకాంత్‌తో మాట్లాడాను. ఆయన సన్నివేశాలు రాసే సమయంలో ఆయన మాత్రమే చేయగలడు అనే మాస్ సన్నివేశాలు కుదిరాయి. కథ రాసుకునే సమయంలోన అమితాబ్, ఫహాద్‌ఫాజిల్. రానా ఇలా ఊహించుకుని రాసుకున్నాను. సుభాస్కరన్‌గారు కథవినగానే నీకెలా కావాలో సినిమాను అలా చేయండి అన్నారు. ఆయన చెప్పినట్లుగానే తమిళ్ కుమరన్‌గారు నాకు సపోర్ట్‌ను అందించారు. అభిమానులు సినిమాను ఊహించుకున్నదానికంటే ఎక్కువగానే వేట్టైయాన్ సినిమా ఉంటుందన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ మాట్లాడుతూ,. వెట్టైయాన్ సినిమా చేసిన రజనీగారికి, లైకాప్రొడక్షన్‌కి ముందుగా ధన్యవాదాలు. జ్ఞానవేల్‌తో సినిమా అనగా నాకు సెట్ అవుతాడా అని ఆలోచించాను. కానీ తనను కలిసిన తర్వాత నాకు కొత్తగా అనిపించింది. నేను రజనీకాంత్ ఫాన్‌ని. ప్రతీసారి ఆయనతో వర్క్ చేసేటప్పుడు గూజ్‌బమ్స్ వస్తాయి. నాకు సపోర్ట్ చేసిన టీమ్‌కు, మేకర్స్‌కు ధన్యవాదాలని అన్నారు. మంజు వారియర్ మాట్లాడుతూ, తమిళంలో నేను అసురన్, తునివు అనే సినిమాలు మాత్రమే చేశాను. ఇప్పుడు వెట్టైయాన్ నా మూడో సినిమా. ఆఫ్‌స్క్రీన్ ఆయనెంతో ఇన్‌స్పిరేషన్. సపోర్ట్ చేసిన ఎంటర్ టీమ్‌కు థాంక్స్ అన్నారు. లైకా ప్రొడక్షన్ హెడ్ మాట్లాడుతూ. లైకా ప్రొడక్షన్ జర్నీ 10 ఏళ్ల పూర్తి చేసుకుంది. ఈ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సుభాస్కరన్‌కి అభినందనలు అని అన్నారు.

# 'శ్వాగ్' నుంచి సాంగ్ రిలీజ్



**కింగ్** ఆఫ్ కంటెంట్ శ్రీ విష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్ టైనర్ 'శ్వాగ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీవిష్ణును డిఫరెంట్ క్యారెక్టర్స్‌లో ప్రజెంట్ చేసిన టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. వివేక్‌సాగర్ కంపోజ్ చేసిన ఫస్ట్ సింగిల్ సింగరో సింగ, సెకండ్ సింగిల్ - గువ్వగూటి సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ శ్వాగ్ థర్డ్ సింగిల్ 'ఇంగ్లాండు రాణి'ని రిలీజ్ చేశారు. వివేక్‌సాగర్ క్యాచిగా స్కోర్ చేసిన సాంగ్‌లో అనుభూతిగా రీతు వర్మ క్యారెక్టర్‌ని చాలా ఇంట్రస్టింగా ప్రజెంట్ చేశారు. స్వరూప గోలి లిరిక్స్ ఆకట్టుకున్నాయి. కైలాష్ ఖేర్ తన ఎనర్జిటిక్ వోకల్స్‌తో కట్టిపడేశారు. ఈ సాంగ్ ఇన్‌స్టంట్ హిట్ అయ్యింది. ఈ చిత్రంలో మీరా జాస్మిన్, సునీల్, దక్షనాగార్కర్, శరణ్య ప్రదీప్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. వేదరామన్ శంకరన్ సినిమాటో గ్రాఫర్ కాగా, జీఎం శేఖర్ ఆర్ట్‌డైరెక్టర్ నందుమాస్టర్ స్టంట్స్ నిర్వహిస్తున్నారు. శ్వాగ్ అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. నటీనటులు : శ్రీ విష్ణు, రీతూవర్మ, మీరా జాస్మిన్, దక్షనాగర్కర్, శరణ్యప్రదీప్, సునీల్, రవిబాబు, గెటప్ శ్రీను, గోపరాజు రమణ.

సాంకేతిక సిబ్బంది : నిర్మాత : టి.జి. విశ్వప్రసాద్, రచన, అండ్ దర్శకత్వం : హసిత్ గోలి, సహ నిర్మాత : వివేక్ కూచిబొట్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్ : కృతిప్రసాద్, సినిమాటోగ్రాఫర్ : వేదరామన్ శంకరన్, సంగీతం : వివేక్‌సాగర్, కొరియోగ్రఫీ : శిరీష్‌కుమార్, స్టంట్స్ : నందుమాస్టర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : అనురాగవీర, లిరిక్స్ : భువనచంద్ర, రామజోగయ్య శాస్త్రి, జొన్న విత్తుల, నిఖిలేష్ సుంకోజీ, స్వరూప్ గోలి, కో -డైరెక్టర్ : వెంకీసురేందర్ (సూర్య), విఎఫ్ఎక్స్ : డిఐ దక్కన్ డ్రీమ్స్.

# అక్కడ నేటికీ స్వయంవరం



**మ్యాట్రిమోనీల్లో వధూవరులను వెతుక్కునే ఈ కాలంలోనూ అలనాటి స్వయంవర సంప్రదాయం గుజరాత్‌లో నేటికీ వాడుకలో ఉంది.** దీని కోసం ఏటా ఒకసారి అందంగా అలంకరించుకున్న అమ్మాయిలంతా ఓ మైదానానికి చేరుకుంటారు. అప్పటికే ఆకర్షణీయంగా తయారుచేసిన గొడుగులతో యువకులంతా వారికోసం ఎదురుచూస్తుంటారు. ఆట, పాటలతో తమ నైపుణ్యాలను ప్రదర్శించి యువతులను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తారు. వీరిలో తమకు నచ్చిన వ్యక్తులను యువతులు ఎంచుకొని భాగస్వామిని చేసుకుంటారు.

చేప ప్రతిబింబాన్ని నీటిలో చూస్తూ బాణాన్ని ఎక్కు పెట్టి స్వయంవరంలో అర్జునుడు ద్రౌపదిని దక్కించుకున్నాడని పురాణాలు చెబుతాయి. మహాభారత ఘట్టంలోని ఈ సంప్రదాయాన్ని సురేంద్రనగర్ జిల్లాలోని తార్నేతర్ గ్రామంలో ఉన్న ప్రసిద్ధ త్రినేత్రేశ్వర్ మహాదేవ్ ఆలయ మైదానంలో ఏటా నిర్వహిస్తారు. దీంతోపాటు ద్రౌపది పుట్టిల్లుగా భావించే ఈ గ్రామంలో దాదాపు రెండున్నర శతాబ్దాల క్రితం నుంచి ఈ 'స్వయంవరం' ప్రారంభమైంది. 'తార్నేతర్ మేళా'గా పిలిచే ఈ వేడుక ఏటా భాద్రపదమాసంలో మూడు రోజులపాటు జరుగుతుంది. ఈ స్వయంవరంలో పాల్గొనాలనుకునే యువతులంతా అద్దాలు అద్దిన రంగురంగుల దారాలతో ఎంబ్రాయిడరీతో నిండిన ఎరుపువర్ణం గాగ్రా లేదా స్కర్టు ధరించి వస్తారు. అలాగే భాగస్వామి కోసం వచ్చే యువకులు రంగురంగుల ధోతీ, దానిపై ఎంబ్రాయిడరీ చేసిన కోటు, తలపై టోపీ, పూసలతో ఆకర్షణీయంగా అలంకరించిన గొడుగులతో హాజరవుతారు.



అంతేకాదు, నృత్యం, గానం, క్రీడలు వంటివాటితో తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తారు. వీటన్నింటినీ పరిశీలించి మరీ తాము మెచ్చిన వ్యక్తిని వరుడిగా అమ్మాయిలు ఎంచుకోవడం విశేషమే కదూ. ఈ రోజు నుంచి 9వ తేదీ వరకూ జరగనున్న ఈ జాతరను చూడటానికి ప్రత్యేకంగా దేశవిదేశాల నుంచి పర్యటకులు తరలి రావడం విశేషం.

# నెమళ్ల ఫొటోతో అంతర్జాతీయ అవార్డు



**నచ్చిన ప్రదేశాల్ని కెమెరాలో బంధించడం మనలో చాలామందికి అలవాటు! అయితే కొంతమంది దీన్నో అభిరుచిలా ఎంచుకుంటారు. తొమ్మిదేళ్ల శ్రేయోవి మెహతా ఇదేకోవకు చెందుతుంది. వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీని తన హాబీగా ఎంచుకున్న ఆమె. వన్యప్రాణులు ఎక్కడ కనపించినా తనకెమెరాతో క్లిక్‌మనిపిస్తుంటుంది. అలా ఆమె తీసిన ఓ అందమైన ఫొటో ఆమెకు తాజాగా 'వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు తెచ్చిపెట్టింది. ఇటీవలే నిర్వహించిన 'వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీ కంటెస్ట్'లో రన్నరప్‌గా నిలిచి ఈ అవార్డు సొంతం చేసుకున్న శ్రేయావి..** ఈ ఘనత సాధించిన అతి పిన్న భారతీయురాలిగా చరిత్రకెక్కింది.

హరియాణాలోని ఫరీదాబాద్‌కు చెందిన తిమ్మిదేళ్ల శ్రేయోవి.. అక్కడి శివ్‌నాడార్ స్కూల్లో ఐదో తరగతి చదువుతోంది. ఆమెకు ఫొటోగ్రఫీ అంటే చాలా ఇష్టం. మూగజీవాలు, వన్యప్రాణులన్నా మక్కువ చూపుతుంది. తన తల్లిదండ్రుల స్ఫూర్తి, ప్రోత్సాహంతో రెండేళ్ల వయసులోనే వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీపై మక్కువ పెంచుకుందామె. ఆమె తండ్రి శివాంగ్ మెహతా-ప్రముఖ ఫొటోగ్రఫీ ఆర్టిస్ట్. తల్లి కహానీ మెహతా- నేచర్ వాండెరర్స్ అనే వైల్డ్‌లైఫ్ డిస్టినేషన్ మేనేజ్‌మెంట్ సంస్థ సహవ్యవస్థాపకురాలు.

**నెమళ్ల అందాన్ని క్లిక్‌మనిపించి!** ఇలా చిన్న వయసు నుంచే ఫొటోగ్రఫీని తన అభిరుచిగా మార్చుకున్న శ్రేయోవి. ఇందులో క్రమంగా తన నైపుణ్యాల్ని మెరుగుపరచుకుంది. తరచూ తన తల్లిదండ్రులతో కలిసి జూపార్కులు, వన్యప్రాణి సంరోణ కేంద్రాల్ని సందర్శిస్తుంది. అక్కడి వన్య ప్రాణుల్ని, ప్రకృతి అందాల్ని కెమెరాలో బంధిస్తుంటుంది. ఇక ఈ ఫొటోల్ని ఇన్‌స్టాలోనూ పోస్ట్ చేస్తుంటుంది యంగ్ ఫొటోగ్రాఫర్. అలా మొన్నామధ్య తన తల్లిదండ్రులతో కలిసి రాజస్థాన్ భరత్‌పూర్‌లో పార్క్‌ను సందర్శించడానికి వెళ్లింది శ్రేయోవి. ఓ రోజు ఉదయం పూట పార్క్‌లో జాగింగ్ చేస్తున్న ఆమెకు రెండు ఆడనెమళ్లు కనిపించాయి. తెలతెలవారుతున్న ఆ సమయంలో గుబురుగా ఉన్న చెట్ల మధ్యన ఒకదానికొకటి వ్యతిరేక దిశలో నిల్చున్న ఈ నెమళ్ల ద్వయాన్ని చూడగానే ఆమెకు ముచ్చటేసింది. వెంటనే ఈ సీన్‌ని తన కెమెరాలో బంధించిదామె. ఈ అందమైన ఫొటోను ఇన్ ది స్పాట్‌లైట్ పేరుతో ఈ ఏడాది నిర్వహించిన వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీ కంటెస్ట్‌కి పంపించింది శ్రేయోవి. 117 దేశాల నుంచి సుమారు 60 వేల మంది ఈ పోటీలో పాల్గొనగా.. '10 ఇయర్స్ అండ్ అండర్' కేటగిరీలో వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్-2024 రన్నరప్‌గా అవార్డు గెలుచుకుందామె. లండన్‌లోని న్యాచురల్ హిస్టరీ మ్యూజియం ఏటా నిర్వహించే ఈ పోటీని వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీలో ఆస్కార్‌గా పరిగణిస్తారు. ఇందులో రన్నరప్‌గా నిలిచిన శ్రేయోవి.. ఈ ఘనత సాధించిన అతి పిన్న భారతీయురాలిగా కీర్తి గడించింది. అక్టోబరు 8న న్యాచురల్ హిస్టరీ మ్యూజియంలో ఏర్పాటుచేసే అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా ఈ అవార్డుతో పాటు మెడల్ వచ్చింది.

**'పులి'కీ ఆ గుర్తింపు తెస్తా!....** అయితే వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందంటోంది శ్రేయోవి. తన ఫొటోగ్రఫీ మెలకువలతో మన జాతీయ పక్షికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకు రావడం గర్వంగా ఫీలవుతున్నా నంటోం దామె. నేను ఈ అవార్డుకు ఎంపికయ్యానన్న విషయం ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. నా ఫొటోగ్రఫీ మెలకువలతో అంతర్జాతీయ వేదికపై మన జాతీయ పక్షికి గుర్తింపు తీసుకురావడం సంతోషంగా, గర్వంగా ఉంది. ఈ స్ఫూర్తిని ఇలాగే కొనసాగిస్తూ.. త్వరలోనే మన జాతీయ జంతువు 'పులి'కీ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొస్తా. మా అమ్మానాన్నలకు ముందుగా థ్యాంక్స్ చెప్పాలి. ఎందుకంటే వాళ్ల ప్రోత్సాహమే నన్ను ముందుకు నడిపిస్తోంది. తల్లిదండ్రులందరూ ఇలా తమ కూతుళ్లను ప్రోత్సహిస్తే వాళ్లు తమ కలల్ని నెరవేర్చుకోగలుగుతారు. అదే వాళ్లు తమ పిల్లలకిచ్చే అత్యుత్తమమైన బహుమతి. నా ఫొటోగ్రఫీ జర్నీ ఇప్పుడే మొదలైంది. ఇంకా ఇందులో నేను నేర్చుకోవాల్సింది. సాధించాల్సింది ఎంతో ఉంది. అంటోన్న శ్రేయోవి చదువులోనూ టాపరే!



# మసాలాదినుసుల్లో 70 శాతం మన దగ్గరే..

మనదేశాన్ని సుగంధద్రవ్యాలకు రాజధాని అంటారు. లవంగాలు, జాపత్రి, యాలకులు, జాజికాయ, షాజీరా.. ఇలా ఎన్నిటికో మనదేశం ప్రసిద్ధం. ప్రపంచ వ్యాప్తంగా ఖర్చయ్యే మసాలాదినుసుల్లో 70 శాతం మన దగ్గరే ఉత్పత్తి అవుతున్నాయి. ముఖ్యంగా మసాలా దినుసులకు రారాజైన మిరియాలు మన దేశంలో కర్నాటక, కేరళ తదితర ప్రాంతాల్లో విస్తారంగా పండుతున్నాయి.



# వారు ఇంట్లో ఒంటరిగా ఉంటున్నారా?

**కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులిద్దరూ పిల్లలను వదిలి బయటకు వెళ్లాల్సి వస్తుంటుంది. ఇలాంటప్పుడు పిల్లలు కొన్ని సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. ఈక్రమంలో ముందుగానే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు.**

అందులో పోస్ట్ చేయద్దు.. కొంతమంది తాము చేసే ప్రతి పనిని ఇతరులకు తెలియజేయాలనే ఆత్రుతతో సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతుంటారు. ఒక్కోసారి ఇవే ప్రమాదకరంగా మారుతుంటాయి. ఇదే విషయాన్ని మీ పిల్లలకు తెలియజేయండి. మీరు మీ పిల్లలను ఇంట్లో వదిలి వెళ్లినప్పుడు వారు ఒంటరిగా ఉన్నారని తెలియజేసే విధంగా ఎలాంటి పోస్టులు పెట్టద్దని చెప్పండి. ఇలాంటిపోస్టులు పెట్టడం వల్ల కలిగే ప్రమాదాన్ని ఉదాహరణ రూపంలో వివరించండి.

వారొస్తే డోర్ తీయద్దు.. సాధారణంగా పిల్లలను అపరిచితులకు దూరంగా ఉంచుతుంటాం. అలాగే వారు ఏది ఇచ్చినా తీసుకోవద్దని చెబుతుంటాం. ఇదే పద్ధతిని మీరు ఇంట్లో లేని సమయంలోనూ పాటించమని చెప్పాలి. అలాంటి వారెవరైనా వస్తే డోర్ తీయద్దని చెప్పాలి. దీనికోసం మీ ఇంటి చుట్టూ సెక్యూరిటీ కెమెరాలను పెట్టండి. ఇలా చేయడం వల్ల ఎవరు డోర్ బెల్ కొట్టారో ఆరు సులభంగా తెలుసు కోవచ్చు. అలాగే మీరు ఎక్కడున్నా సరే మధ్యమధ్యలో ఈ కెమెరాల మధ్య వాళ్లు ఎలా ఉన్నారో చెక్ చేయడం మర్చిపోవద్దు.

అత్యవసర నంబర్లు చెప్పండి... అత్యవసర పరిస్థితుల్లో ఎవరికి ఫోన్ చేయాలో ముందుగానే చెప్పండి. వాటిని ఎమర్జెన్సీ నంబర్లుగా వారి ఫోన్లో సేవ్ చేయండి. మీ సన్నిహితులు, ఇంటి పక్కన ఉన్నవారి నంబర్లను కూడా వారికి చెప్పండి. ఎమర్జెన్సీ లైట్లకు ఎప్పుడూ ఛార్జింగ్ ఉండేలా చూసు కోవాలి. దానిని ఎలా ఉపయోగించాలో పిల్లలకు చెప్పండి. ఎప్పుడైనా కరెంట్ లేనప్పుడు ఇది బాగా ఉపయోగపడుతుంది.



కొంచెం పెద్దవారైతే ఇంటర్నెట్‌ని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అలాంటి వారికి ఇంటర్నెట్ వాడకానికి సంబంధించిన జాగ్రత్తలను వివరించండి. ఫోన్‌లో లొకేషన్‌ని ఆఫ్ చేయడం, సోషల్ మీడియాలో వ్యక్తిగత విషయాలను పంచుకోకుండా ఉండడం. వంటివి ఇందులో భాగమే. పిల్లలు ఆడుకుంటూ దెబ్బలు తగిలించుకోవడం సహజంగా జరుగు తుంటుంది. ఒకవేళ ఈరు లేనప్పుడు ఇలా జరిగితే వారే సొంతంగా ఫస్ట్ ఎయిడ్ చేసుకునే శిక్షణ ఇవ్వండి. ఇది చాలా సందర్భాల్లో ఉపయోగపడుతుంది. ఇంట్లో ఉండే ముందులను

# లాలి పాడితేనే..

పిల్లలు గలగలా మాట్లాడేస్తుంటే వచ్చే ఆనందమే వేరు కదూ! మరి పిల్లల్లో భాషా నైపుణ్యాలు మెరుగుపడాలంటే ఏం చేయాలో తెలుసా! సాధారణంగా పసివాళ్లకు మాటలు నేర్పించే క్రమంలో అమ్మ, నాన్న , తాత.. అంటూ పదాలు చెబుతుంటాం కానీ నిజానికి ఏడు నెలలు వచ్చే వరకూ పసి పిల్లలు ఆ పదాలను అర్థం చేసుకోలేరట. పదకొండు నెలల వరకూ అస్పష్టంగానే అర్థమవుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. అందుకే మొదటి నెలల్లోనే పాటలు, పద్యాల రూపంలో మనం వాళ్లకు చెప్తే. త్వరగా గ్రహిస్తారట. మరి ఇంకేం మీ పిల్లలకూ లాలి పాటలు పాడేయండి. భాషను త్వరగా నేర్చుకుని గలగలా మాట్లాడేస్తారు.

# జంతువుల, పక్షుల నీళ్ల డబ్బాలు







చాలా మందికి మొక్కల పెంపకమంటే ఓ పనికాదు, విశ్రాంతి. అందుకే ఉదయం, సాయంత్రం సరదాగా తోటలో సమయం గడుపుతుంటారు. పచ్చని మొక్కల మధ్య, చల్లని గాలి హాయిగా అనిపిస్తుంది. మరి అలాంటప్పుడు తోటపనికి ఉపయోగించే వస్తువులు కూడా అందంగా, ఆకర్షణీయంగా ఉంటే.. ఇంకా బావుంటుంది. కదా ! ఆ ఆలోచనలోంచి వచ్చినవే ఈ వాటరింగ్ క్యాన్‌లు. రకరరకాల పక్షులు, జంతువుల రూపాల్లో మార్కెట్లోకి వచ్చేశాయి. ఏనుగు, చేప బాతు.. లాంటి ఆకృతుల్లో చూడ్డానికి ముద్దుగానూ, అందంగానూ ఉంటూ గార్డెన్‌కు కొత్త అందాన్నిస్తాయివి. ఇలాంటి క్యాన్‌లతోనట మొక్కలకు నీళ్లు పోయాలంటే పిల్లలూ ఆసక్తి చూపిస్తారు. వీటిల్లో నీటిని నింపడమూ, వాడడమూ తేలికే. గార్డెనింగ్, హోమ్ ప్లాంటింగ్‌కు ఇవి బాగుంటాయి. మెటల్, ప్లాస్టిక్ రకాల్లో దొరికే ఈ క్యాన్లు ఎక్కువకాలం మన్నుతాయి కూడా. వీటిని గార్డెనింగ్ ఇష్టపడే మీ స్నేహితులకూ, బంధువులకూ బహుమతిగా ఇవ్వొచ్చు. నచ్చాయా మరి!







# యముడి తీర్మానం

ఒక రాజ్యంలో **మహారాజు** బీదసాదలకు నిత్యం అన్నదానం చేయించేవాడు. ఓ రోజు భోజన వితరణ చేయిస్తుండగా, ఓ గద్ద పామును నోట కరచుకొని పోతోంది. పాము గద్ద పట్టు నుంచి తప్పించు కోవటానికి విశ్వప్రయత్నం చేస్తోంది. ఆ ప్రయాసలో దాని కోరల నుంచి జారిన విషం భోజన పదార్థాల్లో పడింది. అదెవరూ గమనించలేదు. కొంతసేపటికి ఆ ఆహారం తిన్న పేదలు చనిపోగా రాజు దిగ్భ్రాంతి చెందాడు. ఈ పాపానికి కారణం ఎవరన్నది యమలోకంలోచర్చనీయాంశ మైంది. గద్ద ఆహార సేకరణలో పామును పట్టుకుంది,. సర్పం ప్రాణభయంతో విషం చిమ్మింది. ఈ పొరపాటు రాజుకు తెలియదు. ఆ పాపం ఎవరి ఖాతాలో వేయాలని చిత్రగుప్తుడు అడిగితే- ముందు భూలోకానికి పదమన్నాడు. దారిలో కొందరిని కదిలించాడు. మహారాజు అన్నదానం పేరుతో విషం పెట్టి చంపుతున్నాడు అని కొందరు, జనాభాను తగ్గించేందుకు విష ప్రయోగం చేయిస్తున్నాడు అని మరికొందరు మాట్లాడుకుంటున్నారు. నిజం తెలుసుకోకుండా తమ కాలాన్ని వృథా చేసుకుంటూ గాలి వార్తలు, వదంతులను వ్యాపింప చేస్తున్న వీళ్లందరి ఖాతాలో వేయిండి.ఆ పాపమంతా అంటూ చిత్రగుప్తుడికి ఆజ్ఞ జారీ చేశాడు యమధర్మరాజు. ప్రచారంలో ఉన్న ఈ కథలో వాస్తవం ఎంతో కానీ.. అసత్యాలను ప్రచారం చేయడం మాత్రం మహా పాపమని అర్థం చేసుకోవాలి.



ఆధ్యాత్మికం

# ఇంట్లోనే సహజ నిగారింపు

**ఆన్‌లైన్‌లో ఎక్కువగా వెదికిన వాటిల్లో అందానికి ఇంటి చికిత్సలూ ఒకటి. ఎన్ని రకాల క్రీములున్నా.. సహజమైనవి చేసే మేలే ఎక్కువ మరి. మీరూ ఆ ప్రయోజనం పొందాలి అనుకుంటున్నారా? అయితే వీటిని ప్రయత్నించేయండి.**

**బేకింగ్ సోడా-యాపిల్ సిడార్ వెనిగర్..** చర్మంపై పేరుకుపోయిన మృతకణాలను తొలగించడంలో వంట సోడా బాగా పని చేసుత ంది. చెంచా వంటసోడాలో రెండు చెంచాల యాపిల్ సిడార్ వెనిగర్ చేర్చి, పేస్టులా చేసుకోవాలి. ముకాన్ని కడిగి, తడి లేకుండా తుడిచాక ఈ మిశ్రమాన్ని పట్టించాలి. పది నిమిషాల తర్వాత గాఢత తక్కువ ఉండే ఫేస్‌వాష్‌తో కడిగేస్తే సరి. మెరిసే చర్మం మీ సొంతం.



**నిమ్మ..** చర్మాన్ని మెరిపించడంలో నిమ్మదీ ప్రత్యేక పాత్రే. దీనిలోని విటమిన్ సి సహజ పని చేస్తుంది. ఒక నిమ్మచెక్కను సన్నటి చక్కెరలో ముంచి ముఖంపై మృదువుగా మర్దనా చేస్తే చాలు. అయిదు నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే సరి. చర్మరంధ్రాలను లోతుగా శుభ్రం చేసి, చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అలర్జీలు, యాక్నే రాకుండానూ చూస్తుంది.

**అరటి-తేనె..** బాగా పండిన అరటి పండులో చిన్న ముక్క తీసుకొని గుజ్జులా చేయాలి. దానికి చెంచా తేనె, నాలుగైదు చుక్కలు నిమ్మరసం కలిపి, మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. దీన్ని శుభ్రమైన ముఖానికి పట్టించి, పావుగంటసేపు వదిలేయాలి. ఆపై గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. అరటిలో పుష్కలంగా ఉండే ఎ,బి,ఇ విటమిన్లు చర్మాన్ని మృదువుగా మార్చడమే కాదు. నల్లమచ్చలనీ తగ్గస్తాయి. తేనెలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని తేమగా ఉంచు తాయి.

**నారింజ తొక్కలతో..** చెంచా నారింజ తొక్కల పొడికి, చెంచా తేనె, చిటికెడు పసుపు కలిపి మెత్తని చూర్ణంలా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని శుభ్రమైన ముఖానికి పట్టించి ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసి, మాయిశ్చరైజర్‌ను రాస్తే సరి. దీనిలో ఉండే సి విటమిన్ ముఖంపై ముడతలు, గీతలను తగ్గించడంలో సాయపడుతుంది.

# కళ్లు మూస్తే మర్చిపోం..

**మనలో చాలామంది ఏదో ధ్యాసలో పడి కొన్ని విషయాలను మర్చిపోతుంటాం. తిరిగి ఎంత ప్రయత్నించినా గుర్తు రాదు.** అయితే 15 నిమిసాలు కల్లు మూసుకోండి. అదే గుర్తొస్తుంది. ఎల అంటారా.. లీగల్ అండన నక్రిమినాలజీ సైకాలజీ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం కొన్ని నేరాలు జరిగినప్పుడు దానికి సంబంధించిన ప్రత్యేక్ష సాక్షులు ఏదైనా విషయం మర్చిపోతే దానిని గుర్తు చేసుకోవడానికి ఒక సారి కళ్లు మూసుకుంటారట. అప్పుడు మరింత సమాచారాన్ని గుర్తు తెచ్చుకుంటారని పరిశోధనల్లో తేలింది. కాబట్టి, ఇకపై ఏదైనామర్చిపోయినప్పుడు ప్రశాంతంగా కళ్లు మూసుకొని ఆలోచించండిచాలు. ఠక్కున గుర్తొచ్చేస్తాయి.





# బంగ్లాదేశ్‌పై భారత్ విక్టరీ

## తొలి టెస్ట్‌లో 280 పరుగులతో ఘన విజయం

## 27 నుండి కాన్పూర్‌లో రెండో టెస్ట్ మ్యాచ్

**ఢిల్లీ:** సొంత గడ్డ మీద తొలి టెస్టులో బంగ్లాదేశ్‌పై భారత్ ఘన విజయం సాధించింది. చెన్నైలోని చెపాక్ వేదికగా జరిగిన తొలి టెస్టులో 280 పరుగుల తేడాతో టీమిండియా చేతిలో బంగ్లాదేశ్ చిత్తుచిత్తుగా ఓటమిని చవిచూసింది. ఆదివారం 515 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లా జట్టు 234 పరుగలకు ఆలౌట్ అయి వెనుదిరిగింది. దీంతో భారత్ 280 పరుగుల ఆధిక్యంతో విజయం కైవసం చేసుకుంది. ఇక బంగ్లాదేశ్ కెప్టెన్ షాంట్ 82 పరుగలతో హాఫ్ సెంచరీ సాధించగా, టీమిండియా స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 6 వికెట్లు పడగొట్టాడు రవీంద్ర జడేజా 3 వికెట్లు, బుమ్రా 1 వికెట్‌ను తమ ఖాతాలో వేసుకున్నారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలి ఇన్నింగ్స్‌ను ఆరంభించిన టీమిండియా ఆలౌ రౌండర్లు అశ్విన్, జడేజా చెలరేగి ఆడటం వల్ల 376 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత భారత్ పేసర్ల ధాటికి బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగలకే కుప్పకూలింది. తర్వాత శుభమన్ గిల్, రిషబ్ పంత్‌లు సెంచరీలతో కదం తొక్కడడంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌ను 4 వికెట్లు నష్టానికి 287 పరుగుల స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. రెండు టెస్టుల సిరీస్‌లో రోహిత్ సేన 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆరంభంలో కొంచెం వెనకంజ వేసినట్లు కనిపించిన టీమిండియా అద్భుతంగా పుంజుకుని కేవలం మూడున్నర రోజుల్లోనే టెస్టు మ్యాచ్‌ను ముగించింది. 515 పరుగులు భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ భారత్ స్పిన్నర్ల ధాటికి 234 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్ నైట్ స్కోరు 4 వికెట్ల నష్టానికి 158 పరుగులతో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన బంగ్లాదేవ్ మరో 76 పరుగులు జోడించి మిగిలిన 6 వికెట్లను కోల్పోయింది. నాలుగో రోజు ఆట ఆరంభంలో బంగ్లాదేవ్ పతనాన్ని షకీబ్ అల్ హసన్‌తో కలిసి కెప్టెన్ షాంటో కాసేపు అడ్డుకోగలిగాడు. వీరిద్దరూ 5 వికెట్‌కు 48 పరుగులు జోడించారు. అశ్విన్ రాకతో బంగ్లాదేశ్ పని అయిపోయింది. సెంచరీతో బంగ్లాను దెబ్బ తీసిన అశ్విన్ బంతితోనూ చుక్కలు చూపించాడు. ఇక బాంగ్లాదేశ్ బ్యాటర్లలో కెప్టెన్ షాంటో 82 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. జాకీర్ హసన్ 33 పరుగులు, షాద్మన్ 35 పరుగులు, షకీబ్ అల్ హసన్ 25 పరుగులు చేశారు. అటు బ్యాట్‌తోను, మరోపక్క బంతితోనూ అదరగొట్టిన అశ్విన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాగా రెండో టెస్టు ఈ నెల 27వ తేదీ నుండి కాన్పూర్ వేదికగా జరగనుంది.

## సూపర్ లీగ్‌లో జంషెడ్‌పూర్ కీలక విజయం

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్‌లీగ్ (ఐఎస్ఎల్)-2024 లోర్నీలో జెంషెడ్‌పూర్ ఎఫ్‌సీ కీలక విజయాన్ని నమోదు చేసింది. జెంషెడ్‌పూర్‌లో జరిగిఇన మ్యాచ్‌లో జెంషెడ్ పూర్ ఎఫ్‌సీ జట్టు 3-2గోల్స్ తేడాతో ముంబై సిటీ ఎఫ్‌సీని ఓడించింది. జెంషెడ్ పూర్ తరపున 36వ నిముషంలో జె ముర్రే, 44వ, 50వ నిముసాల్లో జేవీ హెర్నాండెజ్ గోల్స్‌నమోదుచేశారు. ముంబై ఆటగాళ్లలో ఎస్ కరేలిస్ 18వ నిముషంలో, వాన్‌నీఫ్ 77వ నిముషంలో గోల్స్‌సాధించారు. ఇకకోల్‌కతాలో మొహమ్మ దాస్ స్పోర్టింగ్ క్లబ్, ఎఫ్‌సీ గోవా మధ్య జరిగిన మరో మ్యాచ్ 1-1తో డ్రాగా ముగిసింది. మొహమ్మదాస్ తరపున 66వ నిముషంలో పెనాల్టీ ద్వారా ఎ గోమెజ్ గోల్ కొట్టగా, గోవా ఆటగాళ్లలో ఎ సాధికు 90+4తో ఏకైక గోల్ సాధించాడు.

## హాంగ్జా, చెంగూ టెన్నిస్ టోర్నీల్లో సెమీ ఫైనల్స్‌కు భారత్

**ఢిల్లీ:** టెన్నిస్ టోర్నీల్లో భారత్ దూసుకెళుతోంది. అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటీపీ) టోర్నీ హాంగ్జా ఓపెన్ టెన్నిస్ డబుల్స్‌లో సెమీస్‌లోకి అడుగు పెట్టింది. హోరాహోరీగా సాగిన క్వార్టర్ ఫైనల్లో నెడుంజెళియన్-ప్రశాంత్ 6-7 (4/7), 7-6 (8/6), 10-8తో రెండో సీడ్ బ్రిటన్‌కు చెందిన జులియన్ కాళ్-లాయిడ్ గ్లాస్‌పూల్ జోడీపై చెమటోడ్చి గెలిచారు. మ్యాచ్ ప్రారంభం నుండి పోటాపోటీగా జరిగిన ఈ పోరులో టై బ్రేక్‌కు దారి తీసిన తొలి సెట్‌ను భారత్ ద్వయం కోల్పోయింది. తర్వాత రెండో సెట్‌లో తమ కన్నా మెరుగైన ర్యాంకు జంటతో ధీటుగా పోరాటం చేసింది. వరుసగా ఈ సెట్ కూడా టై బ్రేక్ వరకూ వెళ్లినా భారత్ జోడీ ఈ సెట్‌లో ఎలాంటి పొరపాట్లకు తావ్వికుండా గెలిచి పోటీలో నిలిచింది. నిర్ణయక మూడో సెట్‌లోనూ ఇరు జోడీలు ఏ మాత్రం తగ్గ లేదు. నువ్వానేనా అన్నట్లు ప్రతీ పాయింట్ కోసం శ్రమించాయి. చివరకు భారత్ ద్వయం 10-8తో గెలిచి ఊపిరి పీల్చుకుంది. రెండు గంటల పాటు ఈ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. సెమీస్‌లో మూడో సీడ్ ఉరుగ్వేకు చెందిన ఎరియెల్ బెహర్-అమెరికాకు చెందిన రాబర్ట్ గెలొవే జంటతో భారత్ ద్వయం తలపడనుంది. కాగా ఎటీపీ టోర్నీ చెంగ్డూ ఓపెన్‌లో మరో భారత్ డబుల్స్‌నఆటగాడు యూకీ బాంబ్రీ సెమీ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లాడు. యూకీ బాంబ్రీ-ఫ్రాన్స్ ప్లేయర్ అల్బానో ఒలివెట్టి జోడీ చక్కని పోరాట పటిమతో తమకన్నా మెరుగైనా ర్యాంకింగ్ ప్లేయర్లను ఖంగుతినిపించింది.

పురుషుల డబుల్స్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్లో యూకీ బాంబ్రీ-ఒలివెట్టి జంట 5-7, 6-3, 12-10తో ఈక్వెడార్‌కు చెందిన గాంజూలో ఎస్కోబార్-డీగో హిదాల్గో జోడీపై చెమటోడ్చి గెలిచింది. ఆరంభ సెట్‌లో వెనకబడిన భారత్-ఫ్రాన్స్ ద్వయం రెండో సెట్‌లో అసాధారణ ఆటతీరుతో ఈక్వెడార్ జంటకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా సెట్‌ను కైవసం చేసుకుంది. కీలకమైన ఆఖరి సెట్ ఊహించని విధంగా సాగింది. ఇరు జోడీలు ధీటుగా ఆడటంతో ప్రతీ పాయింట్ కోసం పెద్ద పోరాటం తప్ప లేదు. చివరకు 12-10తో యూకీ బాంబ్రి జోడీ సెట్‌తో పాటు, మ్యాచ్ గెలిచింది. ఇక సెమీ ఫైనల్లో భారత్-ఫ్రాన్స్ జోడీ రెండో సీడ్ క్రోయేషయాకు చెందిన ఇవాండ్ డొడిగ్-బ్రెజిల్‌కు చెందిన రాఫెల్ మాటోస్ జంటను ఎదుర్కొంటుంది.

# ప్రత్యర్థులకు సెంచరీల టెర్రర్

## దడ పుట్టిస్తున్న టీమిండియా

## 74 పాయింట్లతో భారత్ మొదటి స్థానం!



**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్-2025 ఫైనల్‌కు ఎంతో దూరంలో లేదు. తాజాగా టీమిండియా ఫైనల్స్‌కు చేరుకునేందుకు సొంత గడ్డపై బాంగ్లాదేశ్‌తో పోరాడుతోంది. ఇందులో టిమిండియా బ్యాటర్లు సెంచరీలతో ప్రత్యర్థులకు దడ పుట్టిస్తోంది. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీకి సంబంధించిన పాయింట్ల పట్టికలో టీమిండియా 74 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంది. భారత్ ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌లు ఆడగా, అందులో 6 గెలిచి, 2 ఓడిపోగా, 1 మ్యాచ్ డ్రా చేసుకుంది. టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్-2025ఫైనల్‌ను ఆడాలనుకుంటే, అది నిరంతరం బాగా రాణించాల్సి ఉంటుంది. ఈక్రమంలో బ్యాట్స్‌మెన్స్ నుండి సెంచరీ ఇన్నింగ్స్‌లు కూడా ఆశిస్తున్నారు. ఇప్పటి వరకూ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లోఓ అత్యధిక సెంచరీలు చేసిన ఐదుగురు టీమిండియా బ్యాటర్ల గురించి తెలుసుకుంటే రోహిత్ శర్మ ముందున్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరపున త్యధిక సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్‌గా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ నిలిచాడు. 2019 నుండి ఇప్పటి వరకూ 33 మ్యాచ్‌లు ఆడిన రోహిత్ 56 ఇన్నింగ్స్‌ల్లో 9 సెంచరీలు సాధించాడు. అతను 48.35 సగటుతో 2563 పరుగులు చేశాడు. ఇక బంగ్లాదేశ్‌పై సెంచరీ చేసిన తర్వాత, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, మయాంక్ అగర్వాల్ కంటే శుభ్‌మన్ గిల్ ముందున్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో 5 సెంచరీలు సాధించి రెండో స్థానానికి చేరుకున్నాడు. 2020 నుండి గిల్ 26 మ్యాచ్‌లలో 48 ఇన్నింగ్స్‌లలో 37.46 సగటుతో 1611 పరుగులు చేశాడు. ఈ ఏడాది ఐదు సెంచరీల్లో మూడు సెంచరీలను శుభ్‌మన్ సాధించాడు. అలాగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరపున అత్యధిక సెంచరీలు చేసిన జాబితాలో మయాంక్ అగర్వాల్ మూడో స్థానంలో ఉన్నాడు. మయాంక్ 2019 నుండి 2022 వరకూ భారత్ తరపున 4 సెంచరీలు చేశాడు. ఈ కాలంలో అతను 19 మ్యాచ్‌లు ఆడాడు. అతను వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ రికార్డుల్లో 39.18 సగటుతో 1293 పరుగులు చేశాడు. అయితే పేలవమైన ఫామ్ కారణంగా టీమిండియాలో స్థానం కోల్పోయాడు. కాగా బంగ్లాదేశ్‌పై సెంచరీ చేయడంలో రిషబ్ పంత్ ఈ జాబితాలో నాలుగో స్థానానికి చేరుకున్నాడు. 2019 నుండి ఇప్పటి వరకూ 25 టెస్టులు ఆడిన రిషబ్ 43 ఇన్నింగ్స్‌ల్లో 1723 పరుగులు చేశాడు. అతని పేరిట 4 సెంచరీలు నమోదయ్యాయి. చాలా కాలం తర్వాత పంత్ టీమిండియా తరపున టెస్టుల్లోకి వచ్చాడు. కాగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అద్భుతంగా రాణించాడు. కోహ్లీ 37 మ్యాచ్‌లు ఆడిన 62 ఇన్నింగ్స్‌ల్లో 4 సెంచరీలతో సహా 2258 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతని వ్యక్తిగత స్కోరు 254 పరుగులుగా నిలిచింది. టీమిండియా తరపున వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో అత్యధిక సెంచరీలు సాధించిన వ్యక్తుల జాబితాలో కోహ్లీ ఐదో స్థానంలో ఉన్నాడు.



## ఫిడె చెస్ ఒలింపియాడ్‌లో భారత్‌కు స్వర్ణం

### దేశానికి తొలిసారి స్వర్ణం అందించిన గుకేశ్ టీం

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక చెస్ ఒలింపియాడ్-2024లో భారతన స్వర్ణ చరిత్ర లిఖించింది. ఒలింపిక్స్ తరహాలో జరిగే ఫిడె చెస్ ఒలింపియాడ్‌లో దేశానికి తొలిసారి స్వర్ణం అందించారు. హంగేరీలోని బుడా పెడాపెస్ట్‌లో ఆదివారం జరిగిన 45వ చెస్ ఒలింపియాడ్ ఓపెన్ విభాగంలో భారత్ బృందం పసిడి కాంతులు విరజిమ్మింది. నల్ల పావులతో ఆడిన గ్రాండ్ మాస్టర్ డి గుకేశ్ రష్యా ఆటగాడు వ్లాదిమిర్ ఫెడోసీవ్‌పై అద్భుత విజయంతో దేశానికి బంగారు పతకం సాధించి పెట్టాడు. ఈ టోర్నీలో గుకేశ్‌తో పాటు, ఎ అర్జున్, ప్రజ్ఞానంద, విదిత్ గుజరాతీ, పి హరికృష్ణ, శ్రీనాథ్ నారాయణన్ (కెప్టెన్)లతో కూడిన బృందం అద్భుతంగా రాణించింది. రెండేండ్లకు ఒకసారి జరిగే ఈ టోర్నీలో 2022లో కాంస్యంతో సరిపెట్టుకున్న భారత్‌కు ఈ సారి స్వర్ణం దక్కడం గమనార్హం. 2014లోనూ ఇండియా కంచు పతకాన్ని సాధించింది. 2014లోనూ ఇండియా కంచు పతకాన్ని దక్కించుకుంది. కాగా భారత్ గ్రాండ్ మాస్టర్లు ఏళ్ల తరబడి పోటీ పడుతున్నా అందని ద్రాక్షగానే ఉన్న బంగారు పతకం ఎట్టకేలకు దక్కే అవకాశం వచ్చింది. ఈ చెస్ ఒలింపియాడ్‌లో ఆరంభం నుండి అద్భుత ప్రదర్శన కనపరుస్తున్న భారత్ పురుషుల జట్టు 10 రౌండ్ల తర్వాత అజేయంగా అగ్రస్థానంలో నిలిచింది. గ్రాండ్ మాస్టర్ అర్జున్ కీలకమైన ఆఖరి పోరులో విజయం సాధించాడు. దీంతో అర్జున్, దొమ్మరాజు గుకేశ్, ప్రజ్ఞానంద, విదిత్ గుజరాతి, హరికృష్ణలతో కూడిన భారత్ బృందం మరో రౌండ్ మిగిలి ఉండగానే పసిడి దిశగా మరో అడుగు ముందుకు వేసింది. ఇప్పటి వరకూ ఆడిన 10 రండ్లలో 9 రౌండ్లలో విజేతగా భారత్ నిలిచింది. ఒక్క 9వ రౌండ్‌లో మాత్రం ఉజ్బెకిస్థాన్ భారత్ టీమ్‌ను డ్రాలతో నిలువరించింది. దీంతో ఈ మ్యాచ్ 2-2తో టై గా ముగిసింది. తాజాగా జరిగిన 10వ రౌండ్‌లో భారత్ ఆటగాళ్లు 2.5-1.5తో అమెరికాను ఓడించారు. గుకేశ్ ఫాబియానో కరువానాపై గెలిచి మంచి ఆరంభం ఇచ్చాడు. కానీ తర్వాత మ్యాచ్‌లో ప్రజ్ఞానంద, వెస్లి సో చేతిలో ఓడిపోవడంతో స్కోరు సమమైంది. ఈ దశలో విదిత్ గుజరాతి లెవాన్ అరోనియన్‌తో గేమ్ డ్రా చేసుకోవడంతో మరోసారి 1.5-1.5 వద్ద మళ్లీ స్కోరు టై అయింది. కీలకమైన నాలుగో మ్యాచ్‌లో బరిలోకి దిగిన అరుజన్, లినియార్ పెరెజ్‌పై గెలుపొందడంతో భారత్ ఈ టోర్నీలో 9వ విజయాన్ని సాధించింది. ఇక 10 రౌండ్ల తరార్వత 19 పాయింట్లతో భారత్ అగ్రస్థానంలో నిలవగా చైనా ప్రస్తుతం 17 పాయింట్లతో ఉంది. చివరి రౌండ్‌లో భారత్ గెలవడంతో స్వర్ణ పతకం లభించింది.

# ఈ వారం మార్కెట్ మంత్రాంగం

**ముంబై, సెప్టెంబర్ 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం ఎలా ఉంటాయనే అనుమానాలు దేశీయ ఇన్వెస్టర్లలో కొనసాగుతోంది. వాస్తవానికి దేశీయంగా ఎలాంటి పెద్ద పరిణామాలు లేక పోయినా, ఈ వారం స్టాక్ మార్కెట్ల దిశను గ్లోబల్ ట్రెండ్, విదేశీ ఇన్వెస్టర్ల కార్యకలాపాలు నిర్ణయిస్తాయి. నెలవారీ డెరివేటివ్స్ కాంట్రాక్టుల సెటిల్‌మెంట్ కారణంగా ఈ వారం మార్కెట్లో కొంత ఒడుదుడుకులు కనిపించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గతవారం యుఎస్ సెంట్రల్ బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ



రేట్లను 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన భారతీయ స్టాక్ మార్కెట్లు గత వారం రికార్డుస్థాయిలో పెరిగాయి. ఈ క్రమంలో సెన్సెక్స్, నిఫ్టీ సరికొత్త రికార్డు స్థాయిలకు చేరుకోవడంతో పాటు ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.6 లక్షల కోట్లు పెరిగింది. చారిత్రాత్మకంగా అమెరికాలో వడ్డీరేట్ల తగ్గింపు వర్ధమాన మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపిందని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ రీసెర్చ్ హెచ్ సంతోష్ మీనా అన్నారు. ప్రపంచ ఇన్వెస్టర్లలో భారత్ ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా అవతరించిందన్నారు. ఈ వారంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు దూకుడుగా కొనుగోళ్లు జరిపారన్నారు. గడచిన శుక్రవరం ఒక్కరోజునే భారతీయ స్టాక్ మార్కెట్లలో ఎఫ్ఐఐలు రూ.14వేల కోట్లకుపైగ పెట్టుబడులు పెట్టారు. ఈ వారం మార్కెట్లకు మార్గనిర్దేశం చేసే ప్రధాన ఈవెంట్స్ లేనప్పటికీ, యుఎస్ స్థూల ఆర్థికడేటా మార్కెట్‌కు ముఖ్యమైనదిగా ఉంటుంది. దేశీయ సంస్థాగత ప్రవాహాలను కూడా నిశితంగా పరిశీలించడంతో పాటు, భారతీయ స్టాక్ మార్కెట్‌కు ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు ఒక ముఖ్యమైన అంశంగా కొనసాగుతాయని మీనా అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మార్కెట్‌పై భౌగోళిక రాజకీయ ప్రమాదాల ప్రభావం కనిపించనప్పటికీ ఇది మార్కెట్‌కు పెద్ద ముప్పును కలిగిస్తుందని మీనా పేర్కొన్నారు. డెరివేటివ్స్ సెటిల్‌మెంట్ కారణంగా మార్కెట్లో అస్థిరత ఉండవచ్చని అన్నారు. మార్కెట్ నెమ్మదిగా పురోగమిస్తోందని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ సిద్ధార్థ్ ఖేమ్కా పేర్కొన్నారు. బలమైన ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు, ఆరోగ్యకరమైన దేశీయ స్థూల కారకాలు, యుఎస్ ఆర్థికవ్యవస్థలో మంద గమనం గురించి తగ్గుతున్న ఆందోళనల కారణంగా ఈ వారం సానుకూల మొమెంటమ్ కొనసాగుతుందని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. అమెరికా డాలర్‌తో రూపాయి మారకం కదలికలు, అంతర్జాతీయ చమురు బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ ధరల్లో హెచ్చుతగ్గులు కూడా మార్కెట్ దిశను ప్రభావితం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# మార్కెట్లో ఐపిఒల సందడి..

**ముంబై, సెప్టెంబర్ 22:** ఐపిఒల సందడి వచ్చే వారం కూడా కొనసాగనుంది. 11 ఐపిఒలు వచ్చే వారం సబ్‌స్క్రిప్షన్‌కు రానుండగా, 14 కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కానున్నాయి. ఈ 11కంపెనీలు మార్కెట్ నుంచి రూ.900 కోట్లను సమీకరించనున్నాయి. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన మన్బా ఫైనాన్స్ రూ.151 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో ఐపిఒకు వస్తోంది. సెప్టెంబర్ 23న ప్రారంభమై 25న ముగుస్తుంది. ఈ పబ్లిక్ ఇష్యూ ధరల శ్రేణి రూ.114-120గా కంపెనీ నిర్ణయించింది. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.45.25 కోట్లను సమీకరించింది. ఐపిఒద్వారా రూ.1.25 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కంపెనీ ఇష్యూ చేయనుంది. కెఆర్ఎన్ హీట్ ఎక్స్ఛేంజర్ అండ్ రిఫ్రిజిరేటర్ సైతం 342 కోట్లు సమీకరించేందుకు ఐపిఒకు వస్తోంది. సెప్టెంబరు 25న ప్రారంభమై సెప్టెంబర్ 27న ముగియనుంది. ధరల శ్రేణిని రూ.209-220గా కంపెనీ నిర్ణయించింది. డబ్ల్యూఒఎల్ త్రిడి ఇండియా ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ సెప్టెంబర్ 23 నుంచి ప్రారంభం కానుంది. 25న ముగియనుంది. ధరల శ్రేణి రూ.142-150గా కంపెనీ నిర్ణయించింది. త్రిడి ప్రింటింగ్ సొల్యూషన్ ప్రొవైడర్ అయిన ఈ కంపెనీ, రూ.25.6 కోట్ల నిధులను సమీకరించనుంది. రాపిడ్ వాల్వ్స్ ఐపిఒ సెప్టెంబర్ 23-25 తేదీల్లో సబ్‌స్క్రిప్షన్‌కు రానుంది. రూ.3041 కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణి రూ.210-222. టెక్ఎరా ఇంజినీరింగ్ రూ.31కోట్లు, యునిలెక్స్ కలర్స్ అండ్ కెమికల్స్ రూ.15.09 కోట్లు, థింకింగ్ హ్యాట్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సొల్యూషన్స్ రూ.15.09 కోట్లు ఐపిఒలు సెప్టెంబర్ 25న ప్రారంభం కానున్నాయి. ఇక ఎస్ఎంఇ సెగ్మెంట్‌లో సాజ్ హోటల్స్ రూ.27.63 కోట్లు ఐపిఒ సెప్టెంబర్ 27న ప్రారంభం కానుంది.



# వాణిజ్యం

## భారత్‌లో పెరుగుతున్న డిజిటల్ చెల్లింపులు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** యుపిఐ ఐడిలు లేదా ఫోన్ నంబర్‌ల వంటి ప్రత్యేక ఐడెంటిఫైయర్‌లను ఉపయోగించి వినియోగదారులు డబ్బును బదిలీ చేయగల మొబైల్-ఫస్ట్ సిస్టమ్‌గా పనిచేస్తుంది. బిల్లు చెల్లింపులు, క్యూఆర్ కోడ్ ఆధారిత లావాదేవీలు, థర్డ్-పార్టీ యాప్‌లతో అనుసంధానం చేయడంతో సహా కేవలం డబ్బు పంపడమే కాకుండా అనేక రకాల ఆర్థిక సేవలకు యుపిఐ మద్దతు ఇస్తుంది. ఐఎంపిఎస్ గ్రహీత ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్‌సి కోడ్ వంటి వివరాలను ఉపయోగించి బ్యాంకు ఖాతాల మధ్య డబ్బును బదిలీ చేయడానికి ప్రాథమికంగా రూపొందించారు. ముఖ్యంగా యుపిఐ పీర్-టు-పీర్ లావాదేవీల కోసం సులభంగా ఉంటుంది. నగదు బదిలీకు ఖాతా నంబర్లు లేదా ఐఎఫ్ఎస్‌సి కోడ్‌ల వంటి సంక్లిష్ట వివరాలను నమోదు చేయాల్సిన అవసరం లేదు. డబ్బు బదిలీకు ఐఎంపిఎస్ మరింత అధికారికం, తరచుగా వివరణాత్మక సమాచారం అవసరం. సాధారణంగా యుపిఐ ప్రతి లావాదేవీకి రోజువారీ లావాదేవీ పరిమితి రూ.లక్ష వరకు ఉంటుంది. అయితే ఐఎంపిఎస్ రోజువారీ లావాదేవీ పరిమితులు సాధారణంగా ఎక్కువగా ఉంటాయి. ఐఎంపిఎస్ ద్వారా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు బదిలీ చేయవచ్చు. యుపిఐ ఐడీలన్నీ ప్లాట్‌ఫారమ్‌లు, బ్యాంక్‌లలో పని చేస్తాయి. అంటే వినియోగదారులు గ్రహీతకు సంబంధించిన బ్యాంకు ఖాతా నంబర్ తెలుసుకోవాల్సిన అవసరం లేదు. ఐఎంపిఎస్ బదిలీలు నిర్దిష్ట బ్యాంకు ఖాతాకు మాత్రమే చేస్తారు. అందువల్ల ఐఎంపిఎస్ ద్వారా నగదు



బదిలీకు బ్యాంకు వివరాలు అవసరం. యుపిఐ లావాదేవీల్లో చాలా వరకు ఉచితంగా లేదా వ్యాపారులకు తక్కువ ఛార్జీలతో ఉంటాయి. అయితే ఐఎంపిఎస్ లావాదేవీలకు బ్యాంకు, లావాదేవీ మొత్తాన్ని బట్టి ఛార్జీలు సాధారణంగా తక్కువగా ఉండవచ్చు.

## ఎఫ్‌డి పెట్టుబడిదారులకు అలర్ట్..

**ముంబై, సెప్టెంబరు 22:** బ్యాంకులు అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలకు ప్రజల ఆదరణ ఎక్కువగా ఉంటుంది. డబ్బులు పెట్టుబడి పెట్టడానికి అత్యంత నమ్మకమైన మార్గాలుగా వాటిని భావిస్తారు. నిర్ణీత కాలానికి వడ్డీతో అసలు తీసుకునే అవకాశం, డబ్బులకు పూర్తి భద్రత ఉండడం దీనికి ప్రధాన కారణం. ఎఫ్‌డిలపై వడ్డీరేట్లు బ్యాంకుల వారీగా మారుతూ ఉంటాయి. సీనియర్ సిటిజన్లకు సాధారణ ఖాతా దారుల కంటే ఎక్కువ వడ్డీ అందిస్తాయి. అయితే ఎస్‌బిఐ, ఐడిబిఐ, ఇండియన్ బ్యాంకులకు సంబంధించిన ప్రత్యేక ఎఫ్‌డిలలో పెట్టుబడి పెట్టే గడువు సెప్టెంబర్ 30తో ముగియనుంది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐడిబిఐ, ఇండియన్ బ్యాంకు అందించే ప్రత్యేక వడ్డీరేట్లు, నిర్దిష్ట కాలపరిమితి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టడానికి సెప్టెంబర్ 30 చివరి తేదీ. ఆ తర్వాత ఈ పథకాలను ఆపివేయనున్నారు. వీటి ద్వారా 300 నుంచి 444 రోజుల కాలవ్యవధిలో యేడాదికి 7.05 నుంచి 7.35 శాతం



వరకు వడ్డీ లభిస్తుంది. సురక్షితమైన, రాబడి కోరుకునే వారికి ఇది మంచి అవకాశం. ఇవి సాధారణ వడ్డీరేట్ల కంటే ఎక్కువ ఆఫర్ చేస్తాయి. ఐడిబిఐ బ్యాంకులో ఉత్సవ్ ఎఫ్‌డి పథకం అందుబాటులో ఉంది. దీనిలో 300, 375, 444, 700 రోజుల కాలవ్యవధికి డబ్బులు ఇన్వెస్ట్ చేయవచ్చు. సీనియర్ సిటిజన్లకు యేడాదికి 7.55 నుంచి 7.85శాతం వడ్డీ లభిస్తుంది. సాధారణ, ఎన్ఆర్ఇ, ఎన్ఆర్వో కేటగిరీలో పెట్టుబడి పెట్టేవారు యేడాదికి 7.05 నుంచి 7.35 శాతం వడ్డీని పొందవచ్చు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో అమృత్ కలాష్ అనే ఎఫ్‌డి పథకం అమలవుతోంది. దీనిలో 400 రోజుల కాల వ్యవధిలో పెట్టుబడి పెట్టాలి. సీనియర్ సిటిజన్లకు 7.10 నుంచి 7.60 శాతం వరకూ వడ్డీ రేటు అందిస్తున్నారు. ఇండియన్ బ్యాంకులో ఐఎన్డ్ సుప్రీం, ఐఎన్డ్ సూపర్ అనే ప్రత్యేక ఎఫ్‌డిలు అమలవుతున్నాయి. సుప్రీం పథకంలో 300 రోజుల కాలవ్యవధి కలిగిన డిపాజిట్లకు 7.05 శాతం వడ్డీరేటును అందిస్తున్నాయి. సూపర్‌కు సంబంధించి 400 రోజుల కాలవ్యవధిపై 7.25 శాతం వడ్డీరేటు ఇస్తున్నారు.

## 'ఇవి' రంగంలోకి టాటా ఎంట్రీ..

**ముంబై, సెప్టెంబర్ 22:** ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో ఇటీవల కాలంలో కొత్త పుంతలు తొక్కుతుంది. ఈ నేపథ్యంలో అన్నికంపెనీలు తమ హవా చూపేందుకు ఇవి రంగంలో అడుగుపెడుతున్నాయి. అయితే భారత దేశ కంపెనీ అయిన టాటా గ్రూప్ కూడా ఇవి రంగంలోకి అడుగుపెట్టనుంది. టాటా గ్రూప్ కంపెనీ స్ట్రైడర్ సైకిల్ వోల్టిక్ ఎక్స్, వోల్టిక్ గో అనే రెండు కొత్త ఎలక్ట్రిక్ సైకిళ్ల మోడళ్లను విడుదల చేసింది. ఈ రెండు సైకిళ్లపై ప్రస్తుతం 16శాతం వరకు తగ్గింపును అందిస్తుంది. వాయుకాలుష్యంతోపాటు పట్టణ ట్రాఫిక్‌రద్దీ నేపథ్యంలో ఈఇ-సైకిళ్లు కచ్చితంగా ప్రజలను ఆకట్టుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. టాటా స్ట్రైడర్‌కు సంబంధించిన వోల్టిక్ ఎక్స్ ప్రారంభ ధర రూ.31, 495. ఈ రెండు సైకిళ్ల 48వి స్ప్లాష్ ప్రూఫ్ బ్యాటరీతో వస్తున్నాయి. అందువల్ల ఇ-సైకిళ్లు కేవలం మూడు గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతాయి. అలాగే ఒక్కోఛార్జ్‌కు 40కిలోమీటర్ల పరిధిని అందిస్తాయి. ముఖ్యంగా ఈ సైకిల్ వోల్టిక్ జిఐ ఫ్రేమ్ డిజైన్‌తో ఆకట్టుకుంటుంది. ఇది రైడర్‌లకు సౌకర్యాన్ని, సౌలభ్యాన్ని అందిస్తుంది. వోల్టిక్ ఎక్స్ మౌంటేన్ బైక్-శైలి డిజైన్‌తో వస్తుంది. ఇది పట్టణ ప్రయాణాలతో పాటు తేలికపాటి ఆఫ్-రోడ్ అడ్వెంచర్‌లకు అనువైనది. ఈ రెండు మోడళ్లలో డ్యూయల్ డిస్క్ బ్రేక్‌లు ఉన్నాయి. ఇ-బైక్‌ల జనాదరణ పెరగడంతో పాటు సాంప్రదాయ సైక్లింగ్ అనుభవాన్ని అందించే ఈ సైకిళ్లు పర్యావరణ అనుకూల రవాణా మార్గాన్ని అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ కొత్త ఇ-బైక్ మోడల్స్ వోల్టిక్ ఎక్స్, వోల్టిక్ గో సైకిళ్లు పట్టణ ప్రయాణ అవసరాలకు అనుగుణంగా రూపొందించామని టాటా ప్రతినిధులు చెబుతున్నారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.